


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మంగళవారం | 24 సెప్టెంబర్ 2024 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 294

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi







అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - వర్ష ఋతువు, భాద్రపద మాసం బ. సప్తమి సా.6.01, మృగశిర తె.3.41, వర్జ్యం ఉ.9.46 నుంచి 11.20 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.18 నుంచి 9.06 వరకు తిరిగి రా. 10.45 నుంచి 11.33 వరకు

## విశ్వ మానవాళి కోసం
# కలసి పనిచేస్తాం

- నియమాల ఆధారిత అంతర్జాతీయ పాలనను గౌరవిస్తాం
- ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడానికి క్వాడ్ కట్టుబడి ఉండి
- టాప్-15 టెక్ కంపెనీల సీఈవోలతో మోడీ రౌండ్ టేబుల్ భేటీ
- టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాలపై చర్చలు
- పాల్గొన్న గూగుల్ సుందర్ పిచాయ్ టు ఎన్విడియా శంతను నారాయణన్
- న్యూయార్క్‌లో ప్రవాస భారతీయుల సదస్సులో పాల్గొన్న మోడీ
- గాజా పరిస్థితులపై పాలస్తీనా అధ్యక్షుడి వద్ద మోడీ ఆందోళన
- నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, కువైట్ యువరాజు షేక్ సబాహ్‌తోనూ మోడీ ద్వైపాక్షిక చర్చలు




6లో

అమెరికాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. రెండో రోజు పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. న్యూయార్క్లో 'మోదీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు.

## లాభాల్లో
## స్టాక్ మార్కెట్‌లు



5లో

- ఆల్ టైమ్ గరిష్ఠం వద్ద ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ
- 384 పాయింట్లు లాభపడి 84,928 వద్ద ముగిసిన సెన్సెక్స్
- 26 వేలకు కాస్త దూరంలో ముగిసిన నిఫ్టీ

## రిజర్వేషన్లు
## దెబ్బతీయనివ్వం



6లో


- బీజేపీ బహుజన వ్యతిరేక పార్టీ
- కుల గణన అనే పదాన్ని చెప్పడానికి కూడా మోడీ భయపడుతున్నారు
- శ్రీనగర్‌లో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ర్యాలీ

## ఎన్నికల ప్రచారంలో
# అమిత్ షా

### దళితులను కాంగ్రెస్ అవమానించింది

- దశాబ్దాలుగా పార్టీకి సేవలు చేసిన వారికి టికెట్లివ్వకపోవడం పెద్ద ఉదాహరణ
- మోడీ మాత్రమే ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు కాపాడగలరు
- హర్యానాలో బీజేపీకి అవకాశం ఇస్తే దేశంలో నెంబర్ 1 రాష్ట్రం చేస్తాం

కాంగ్రెస్ దళితులను అవమానించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు.



6లో

## చైల్డ్ పోర్నోగ్రఫీపై సుప్రీం సంచలన తీర్పు

- పోక్సో చట్టం కింద చూడడం కూడా నేరమే
- డౌన్‌లోడ్ చేసుకోవడం, షేర్ చేయడం తీవ్ర నేరం
- మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టిన సుప్రీంకోర్టు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## మిస్ యూనివర్స్
## రియా సింఘా



6లో

- 51 మందితో పోటీపడి కిరీటం కైవసం చేసుకున్న రియా
- మెక్సికోలో జరిగే మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో భారత్ తరపున పోటీచేయనున్న రియా
- అహ్మదాబాద్‌లో జన్మించిన గుజరాత్ బ్యూటీ రియా సింఘా

## మైనారిటీ సంక్షేమ
# పథకాల రీస్ట్రక్చర్

- కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తికి సీఎం ఆదేశం
- ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం
- మైనారిటీ సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు



2లో

ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మైనారిటీ సంక్షేమం పై సీఎం చంద్రబాబు నాయడు సోమ్వారం సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లకు సంబంధించి పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాల్ని ఆదేశించారు.

## కేంద్రం చేసిన పరీక్షల్లోనూ
# బయటపడిన కల్తీ



2లో

- నాలుగు కంపెనీల శాంపిల్స్‌ను పరీక్షించిన కేంద్రం
- ఓ కంపెనీకి కేంద్ర ఆరోగ్య శాఖ నోటీసులు

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ఉపయోగించే నెయ్యిని కల్తీ చేసిన వ్యవహారంలో ఓ కంపెనీకి కేంద్ర ఆరోగ్య శాఖ నోటీసులు జారీ చేసింది. వివాదం ప్రారంభమైన తర్వాత కేంద్ర ఆరోగ్య శాఖ.. తిరుమలకు నెయ్యిని సరఫరా చేసే నాలుగు కంపెనీల శాంపిల్స్ ను తెప్పించుకుని పరీక్షలు చేసింది. అందులో మూడు కంపెనీల నెయ్యి ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నా ఓ కంపెనీ మాత్రం.. కల్తీ చేసినట్లుగా తేలింది.

## అంతా ఇంతే!




అక్కడ కూడా లడ్డూ ప్రసాదం పెడతారేమో

## రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా
# కూటమి ప్రభుత్వం

- సంక్షేమం, అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వ నూరు రోజుల పాలన
- నూజివీడులో రూ.43.50 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి
- నూజివీడులోని పలు గ్రామాలలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి

రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయాన్ని అందించారని ఈ విజయాన్ని కూటమి ప్రభుత్వం విజయంగా భావించకుండా బాధ్యతగా భావించి రాష్ట్ర అభివృ ఎద్ధికి కృాఎషి చేస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృా ఎహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు.




2లో

## సీఎంగా బాధ్యతలు
## చేపట్టిన ఆతిశీ



- పక్కనే అరవింద్ కేజ్రీవాల్ ఖాళీ కుర్చీ
- తన గురువు కేజ్రీవాల్‌పై గౌరవాభిమానాలను ప్రదర్శించిన ఆతిశీ
- నాకు ప్రస్తుతం పురాణాల్లో భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది

వివరాలు-6లో

## తిరుమల ఆస్తుల పరిరక్షణ
# బాధ్యత కూటమిదే

- భక్తులు స్వామిపై విశ్వాసంతో ఆస్తులు ఇచ్చారు... వాటిని నిరర్థక ఆస్తులని టీటీడీ గత పాలక మండలి అమ్మే ప్రయత్నం చేసింది
- గత ప్రభుత్వం టీటీడీ ఆస్తులను... భగవంతుడి ఆభరణాలకు రక్షణ కల్పించిందా లేదా అనే కోణంలో విచారణ అవసరం



3లో

## భారత్‌లో మంకీపాక్స్
# తొలి కేసు



6లో

- ప్రపంచంలో ఆరోగ్య అత్యయిక స్థితికి దారితీసిన క్లేడ్ 1బీ స్ట్రెయిన్
- 38 ఏళ్ల కేరళ యువకుడికి వ్యాధి నిర్ధారణ
- యూఏఈ నుంచి కేరళ వచ్చిన వ్యక్తికి కొనసాగుతున్న చికిత్స
- అతడి పరిస్థితి నిలకడగానే ఉంది
- కేంద్ర ప్రభుత్వ వర్గాల వెల్లడి

# 100 రోజుల్లో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టాం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో అనేక మంచి కార్యక్రమాలు చేపట్టామని దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని పేరారెడ్డిపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. తిరుమలలో వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డులో కల్తీ నెయ్యి వాడి గత పాలకులు దోపిడి చేశారని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు ఆదేశాలతో పరీక్షలు నిర్వహిస్తే నివేదికలలో జంతువుల కొవ్వు ఉందని స్పష్టం చేశాయన్నారు. జగన్ సీఎం అవడానికి సొంత బాబాయినే హత్య చేశారని తిరుమలను దోచుకోమని మరో బాబాయిని పంపించారంటూ వ్యాఖ్యలు చేశారు. జగన్ ఒక చీటర్..బ్లాక్ మెయిలర్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కోట్లాది మంది మనోభావాలను దెబ్బ తీశారని జగన్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**ఇంతకన్నా నిజం ఏం కావాలి: ఓవీ రమణ**

తిరుమల శ్రీవారి ప్రసాదం లడ్డూ తయారీలో వాడే నెయ్యిలో జరిగిన దుర్మార్గం మళ్లీ జరగ కూడదంటే పాలకమండలి సభ్యుల నియామకం నుంచి పర్చేజ్ కమిటీ వరకు ప్రతి అంశంలోనూ ప్రక్షాళన అవసరమని టీటీడీ పాలక మండలి మాజీ సభ్యుడు ఓ.వి. రమణ స్పష్టం చేశారు. 1963లో తిరుమల తిరుపతి దేవస్థానం(టీటీడీ) పాలకమండలిలో 11 మంది సభ్యులున్నారన్నారు. 1979 నాటికి పాలక మండలి సభ్యుల సంఖ్య 13కి చేరిందని చెప్పారు. ఇక 2004 నాటికి ఆ సంఖ్య కాస్తా 15 అయిందన్నారు. 2019లో ఆ సంఖ్యను 25కు పెంచారని ఈ సందర్భంగా ఓ.వి.రమణ గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రత్యేక ఆహ్వానితులు, ఎక్స్ అఫిషియో సభ్యుల నియామకం కూడా జరుగుతోందన్నారు. ఇటువంటి నియామకాలు తగవని కూటమి ప్రభుత్వానికి సూచించారు. లోకల్ అడ్వైజరీ సభ్యుడుగా ఉన్న వ్యక్తికి ఓటింగ్ హక్కు ఉండదన్నారు. కానీ అలాంటి వ్యక్తిని పర్చేజ్ కమిటీ సభ్యుడిగా నియమించారని ఆయన వివరించారు.

# మైనారిటీ సంక్షేమ పథకాల రీస్ట్రక్చర్

● కడప హజ్ హౌస్, గుంటూరు క్రిస్టియన్ భవన్ పూర్తికి సీఎం ఆదేశం ● నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు ముఖ్యమంత్రి నిర్ణయం ● ఇమామ్‌లకు, మౌజన్‌లకు రూ.10 వేలు, రూ.5 వేలు గౌరవ వేతనం ● మైనారిటీలకు లబ్ధి జరిగేలా వక్ఫ్ భూముల అభివృద్ధి ● మైనారిటీ సంక్షేమ శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ముస్లిం మైనారిటీ వర్గాలకు అందే పథకాలను రీస్ట్రక్చర్ చేయాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. మైనారిటీ సంక్షేమం పై సీఎం చంద్రబాబు నాయడు సోమ్వారం సచివాలయంలో సమీక్ష చేశారు. ప్రధాన మంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద మంజూరైన రూ.447 కోట్లకు సంబంధించి పెండింగులో ఉన్న పనులు పూర్తి చేయాల్ని ఆదేశించారు. టీడీపీలో మంజూరై కొంత మేర నిర్మాణాలు జరిగిన షాదీఖానాలు, ఇతర నిర్మాణాలు పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. ప్రారంభంకాని పనులను రద్దు చేసి వునః సమీక్ష చేయాలని సూచించారు. కడపలో హజ్ హౌస్ కోసం టీడీపీ ప్రభుత్వం రూ. 24 కోట్లు మంజూరు చేసి 80 శాతం మేర నిర్మాణం పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. ఈ నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా పూర్తి చెయ్యాలని సీఎం సూచించారు. మైనారిటీ విభాగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వానికి చెందిన పలు శిక్షణా సంస్థలు ఇక్కడ ఏర్పాటు చేసే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. గుంటూరు క్రిస్టియన్ భవన్ కు నాడు తెలుగుదేశం ప్రభుత్వం రూ.16 కోట్లు మంజూరు చేయగా 50 శాతం పనులు పూర్తయ్యాయని అధికారులు వివరించగా మిగిలిన వ్నుల్ను పూర్తి చెయ్యాలని సీఎం ఆదేశించారు. వక్ఫ్ బోర్డు భూముల సర్వే రెండేళ్లలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మైనారిటీలకు ఇచ్చే ఆర్థిక స్కార్ ష్పాలన్ను రీ స్ట్రక్చర్ చేయాలని సూచించారు. వక్ఫ్ బోర్డ్ భూముల అభివృఎద్ధి పరిచేందుకు అధికారులు చేసిన ప్రతిపాద్న్ను సీఎం అంగీకారం తెలిపారు. వక్ఫ్ బోర్డు భూములను అభివృఎద్ధి చేయాలని...అందులో ఆ వర్గానికి చెందిన వారే భాగస్వాములుగా ఉండేలా చూడాలన్నారు. వక్ఫ్ బోర్డు కు ఆదాయం తీసుకురావ్డంతో పాటు....భూముల అభివృఎద్ధి ఫలాలు ఆ వర్గానికే అందేలా చూడాలని సూచించారు. అదే విధంగా నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటుకు సీఎం అంగీకరించారు. మత కార్యక్రమాల్లో ప్రభుత్వ శాఖలు అనవసర జోక్యం చేసుకోవద్దని వారి గౌరవాలకు భంగం కలగకుండా ప్రభుత్వ శాఖలు పనిచేయాలని సీఎం సూచించారు. ఇమామ్ లకు, మౌజన్ లకు నెలకు గౌరవ వేతనం కింద రూ.10 వేలు, రూ.5 వేలు ఇస్తామన్న హామీని త్వరలో అమల్లోకి తేవాలని అధికారులకు చంద్రబాబు సూచించారు.

అర్హత ఉన్న ఇమామ్ లను ప్రభుత్వ ఖాజీలు గా నియమించాలని సీఎం తెలిపారు. మసీదుల నిర్వహణకు రూ. 5 వేలు ఆర్థిక సాయం., హజ్ యాత్రకు వెళ్లే వారికి రూ. 1 లక్ష సాయం ఇచ్చే కార్యక్రమాలకు కూడా శ్రీకారం చుట్టాలని సీఎం ఆదేశించారు. మైనారిటీలకు స్మశాన వాటికల స్థలం కేటాయింపు కోసం జిల్లా కలెక్టర్ల ద్వారా ప్రక్రియ మొదలు పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ ఎండి ఫరూక్, అధికారులు పాల్గొన్నారు.

# కేంద్రం చేసిన పరీక్షల్లోనూ బయటపడిన కల్తీ

● నాలుగు కంపెనీల శాంపిల్స్‌ను పరీక్షించిన కేంద్రం
● ఓ కంపెనీకి కేంద్ర ఆరోగ్య శాఖ నోటీసులు



న్యూఢిల్లీ : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదానికి ఉపయోగించే నెయ్యిని కల్తీ చేసిన వ్యవహారంలో ఓ కంపెనీకి కేంద్ర ఆరోగ్య శాఖ నోటీసులు జారీ చేసింది. వివాదం ప్రారంభమైన తర్వాత కేంద్ర ఆరోగ్య శాఖ.. తిరుమలకు నెయ్యిని సరఫరా చేసే నాలుగు కంపెనీల శాంపిల్స్ ను తెప్పించుకుని పరీక్షలు చేసింది. అందులో మూడు కంపెనీల నెయ్యి ప్రమాణాలకు అనుగుణంగానే ఉన్నా ఓ కంపెనీ మాత్రం.. కల్తీ చేసినట్లుగా తేలింది. ఆ కంపెనీ ఏమిటన్నది పేరు బయటపెట్టలేదు కానీ.. ఆ కంపెనీకి నోటీసులు జారీ చేసినట్లుగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. తిరుమలకు లడ్డూ తయారీకి అవసరమైన నెయ్యిలో కల్తీ జరిగినట్లుగా కేంద్రం కూడా తేల్చడంతో .. ఈ అంశంలో కీలక నిర్ణయాలు చోటు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. మొత్తం నాలుగు కంపెనీల శాంపిల్స్ పరీక్షిస్తే ఒక్క కంపెనీ మత్రమే కల్తీ చేసినట్లుగా గుర్తించారు. అయితే వివాదం బయటపడిన తర్వాత ఆ శాంపిల్స్ పంపించారు కాబట్టి.. ఇతర కంపెనీలు జాగ్రత్త పడి ఉంటాయని.. అప్పటికే తిరుమలలో ఉన్న స్టాక్ నుంచి .. శాంపిల్స్ పంపించడం వల్ల.. ఆ ఒక్క కంపెనీ దొరికిపోయిందని భావిస్తున్నారు. ఆ కంపెనీ ఏదన్నదానిపై స్పష్టత లేదు. కానీ తమిళనాడులోని ఏ ఆర్ ఫుడ్స్.. అతి తక్కువగా రూ. 320కే కేజీ ఆవు నెయ్యిని పంపిణీ చేస్తోంది. అంత తక్కువకు సరఫరా చేస్తున్నందున.. కల్తీ చేసి పంపుతున్నారని అనుమానిస్తున్నారు. టీటీడీ కూడా ఈ కంపెనీ తెచ్చిన నెయ్యిలోనే కల్తీ ఉందని టెస్టులు చేసి ప్రకటించింది. అయితే ఏఆర్ డెయిరీ మాత్రం తమ నెయ్యి స్వచ్ఛమైనదని.. ఏ టెస్టులకైనా సిద్ధమని చెబుతోంది. తాము కూడా టెస్టులు చేయించామని.. కొన్ని ల్యాబ్ రిపోర్టులు వెలుగులోకి తెచ్చింది. అయితే తమిళనాడు అధికారులు ఆ కంపెనీపై రెయిడ్స్ చేశారు. ఆ కంపెనీ నుంచి ఏ ఆలయానికీ నెయ్యి కొనవద్దని ఆదేశాలు జారీ చేశారు. ఇప్పుడు ఆ ఏఆర్ ఫుడ్స్ నెయ్యిలోనే కల్తీ బయటపడినట్లయితే.. ఆ కంపెనీని పూర్తి స్థాయిలో బ్లాక్ లిస్టులో పెట్టే అవకాశం ఉంది. ఇప్పటికే టీటీడీ ఆ కంపెనీని బ్లాక్ లిస్టులో పెట్టింది. కల్తీ నెయ్యి సరఫరా చేసినందున.. చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని ప్రకటించింది.

# 394 మంది వరద బాధిత కుటుంబాలకు ప్రభుత్వం సాయం



● తాళ్లపాలెం గ్రామంలో వరద బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి చెక్ అందించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ● ఇటీవల దేవరపల్లి మండలం చిన్నాయగూడెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన నిడదవోలు మండలం ఉనకరమిల్లి గ్రామానికి చెందిన బొక్కా ప్రసాద్ కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును బాధిత కుటుంబానికి అందించిన మంత్రి ● వ్యక్తిగతంగా బాధిత కుటుంబానికి రూ. 25 వేల ఆర్థిక సాయం అందించి పెద్ద మనసు చాటుకున్న మంత్రి దుర్గేష్ ● రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని భరోసా

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : భారీ వర్షాలు, వరదల ధాటికి సర్వస్వం కోల్పోయిన 394 మంది వరద బాధిత కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరవున ఒక్కొక్కరికి రూ.3వేల ఆర్థిక సాయాన్ని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ అందించారు. సోమవారం నిడదవోలు రూరల్ మండలం తాళ్లపాలెం గ్రామంలో వరద బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి ప్రభుత్వం తరవున చెక్ లను అందించారు. ఇటీవల దేవరపల్లి మండలం చిన్నాయగూడెంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మరణించిన ఉనకరమిల్లి గ్రామానికి చెందిన బొక్కా ప్రసాద్ కుటుంబానికి ప్రభుత్వం ప్రకటించిన 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా చెక్కును బాధిత కుటుంబానికి మంత్రి అందజేశారు. వ్యక్తిగతంగా అదే బాధిత కుటుంబానికి మంత్రి దుర్గేష్ రూ.25 వేలు సాయం అందించి పెద్ద మనసు చాటుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ ఇటీవల ఎర్రకాలువ పొంగి పంట నష్టం సంభవించినప్పుడు, కొన్ని గ్రామాల్లో మోకాల్లోతు నీళ్లు వచ్చినప్పుడు తాము స్వయంగా పర్యటించామన్నారు. ప్రజల కష్టాలు కళ్లారా చూశామన్నారు. తొలుత ఎన్యూమరేషన్ చేసినప్పుడు 174 మందిని ఎంపిక చేశామని, అనంతరం కలెక్టర్ తో కలిసి మరో 220 మందిని ఎన్యూమరేషన్ జాబితాలో చేర్చి మొత్తం 394 మందికి బాధితులు నష్టపోయారని గుర్తించామన్నారు. ఒక గ్రామంలో ఇంచుమించు చాలా మందిని ఎంపిక చేశామన్నారు. ఇటీవల జంగారెడ్డి సమీపంలో రోడ్డు ప్రమాదంలో 7 మంది మృఎతి చెందగా, ఆయా బాధిత కుటుంబాలకు సత్వరమే ఎక్స్ గ్రేషియా అందించామని గుర్తుచేశారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు మేమున్నామని ఆదుకునే, భరోసానిచ్చే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమన్నారు. పంట నష్టపోయిన రైతులకు ఇన్ ఫుట్ సబ్సిడీ అందించామన్నారు. గత ప్రభుత్వ 5 ఏళ్ల కాలంలో చేయలేని పనులు కేవలం 100 రోజుల్లోనే కూటమి ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వరద బాధిత కుటుంబాలకు వ్యక్తిగతంగా తన కష్టార్జితం, సినిమాల ద్వారా సంపాదించిన సొమ్ము రూ.6 కోట్ల ఆర్థిక సాయం చేయడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, అధికార యంత్రాంగం, ప్రజాప్రతినిధులు అహర్నిశలు శ్రమించి విజయవాడ నగరాన్ని 9 రోజుల్లోనే యథాస్థితికి తీసుకురావడం మామూలు విషయం కాదన్నారు.

తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం డి.ముప్పవరం గ్రామంలో 1 సెప్టెంబర్ నుండి 30 సెప్టెంబర్ దాకా మహిళాభివృఎద్ధి, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న పౌష్టికాహార మాసోత్సవాల్లో భాగంగా నిర్వహించిన సీమంతాల కార్యక్రమానికి హాజరైన మంత్రి కందుల దుర్గేష్ మహిళలను ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు బూర్గుల శేషారావు, మండల తహసిల్దార్ బి.నాగరాజు నాయక్, స్థానిక నాయకులు పి.వెంకటరత్నం, పాల వీరస్వామి, రమేష్, సతీష్, పి.బాబి, కే.సుబ్బారావు, కే.నాగమణికంత, పి చిరంజీవి, ఎం.ప్రసాద్, సర్పంచ్, పి శివరామకృఎష్ణ, బండి సత్యనారాయణ, సింగంశెట్టి సూర్యనారాయణ పాల్గొన్నారు.

# రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది

● సంక్షేమం, అభివృద్ధి బాటలో కూటమి ప్రభుత్వ నూరు రోజుల పాలన ● నూజివీడులో రూ.43.50 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపనలు చేసిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి ● నూజివీడులోని పలు గ్రామాలలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమాల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఎన్నడూలేని విధంగా కూటమి ప్రభుత్వానికి ప్రజలు విజయాన్ని అందించారని ఈ విజయాన్ని కూటమి ప్రభుత్వం విజయంగా భావించకుండా బాధ్యతగా భావించి రాష్ట్ర అభివృఎద్ధికి కృఎషి చేస్తుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృఎహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. సోమవారం నూజివీడు మండలం సుంకొల్లు , యనమందల, బత్తులవారి గూడెం గ్రామంలో 'ఇది మంచి ప్రభుత్వం' కార్యక్రమంలో ఇంటింటికీ వెళ్లి 100 రోజుల్లో కూటమి ప్రభుత్వం చేసిన అభివృఎద్ధి పనులను ప్రజలకు రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి వివరించారు. అక్కడ ప్రజల సమస్యలను మంత్రి పేరు పేరున అడిగి తెలుసుకున్నారు. నూజివీడు మండలంలో రూ. 43.50, లక్షలతో చేపట్టే పలు అభివృఎద్ధి కార్యక్రమాలకు మంత్రి పార్థసారథి శంఖుస్థాపన చేశారు. నూజివీడు మండలం యనమందల గ్రామంలో రూ. 15 లక్షల తో నిర్మించే సిమెంట్ రోడ్డు, సుంకొల్లు గ్రామంలో రూ.7.50 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు, బత్తులవారిగూడెంలో రూ. 21 లక్షలతో నిర్మించే సిమెంట్ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. రాష్ట్ర గృఎహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి మాట్లాడుతూ రాష్ట్ర అభివృఎద్ధికి కూటమి ప్రభుత్వం కృఎషిచేస్తున్నట్లు తెలిపారు. 100 రోజులు పూర్తిచేసుకున్న కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృఎద్ధివైపు నడిపిస్తూ ఇది మంచి ప్రభుత్వం అని ప్రజల చేత అనిపించుకుంటుందని తెలిపారు. ప్రమాణస్వీకారం చేసిన వెంటనే రాష్ట్రంలో 64 లక్షలు మంది సామాజికి పింఛన్ దారులకు 3 వేల రూపాయలు నుంచి 4 వేల రూపాయలకు పెన్షన్ పెంచడమే కాక 3 నెలల బకాయిలను కలిపి 7 వేలు రూపాయలు అందించామన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రంలో రెండున్నర లక్షల మంది వాలంటీర్లు రెండు మూడు రోజులు సామాజికి పెన్షన్లు పంపిణీ చేసేవారని, కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేవలం లక్షా ముప్పై వేల మంది సచివాలయాల సిబ్బందితో ఒకరోజులోనే పంపిణీ చేస్తున్నామన్నారు. పేదల ఆకలిని తీర్చేందుకు 5 రూపాయలకే నాణ్యమైన ఆహారం అందించేందుకు అన్నా క్యాంటిన్లను ప్రారంభించామన్నారు. నూజివీడు నియోజకవర్గ అభివృఎద్ధికి అహర్నిశలు పనిజేస్తానని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో 16,700 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ ని ప్రకటించారని, దీపావళి నుండి ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ చేస్తామని, మహిళలకు త్వరలో ఉచిత బస్సు ప్రయాణం పథకంను అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో అభివృఎద్ధి పథంలో నడపడానికి గొప్ప విజన్ నాయకుడు పరిపాలన దక్షతకలిగి దూరదృఎష్టి ఉన్న నాయకుడు మనకు ముఖ్యమంత్రి గా ఉన్నందున అభివృఎద్ధి సంక్షేమంలో రాష్ట్రం ముందుకు దూసుకెళుతుందన్నారు. రాష్ట్రాన్ని అభివృఎద్ధిలో ముందుకు తీసుకెళ్లే నాయకుడు చంద్రబాబు నాయుడు ఒక్కడే అని నమ్మి ప్రజలు రికార్డు స్థాయిలో సీట్లు అందించారన్నారు. ఈ సందర్భంగా తనను కలిసి సమస్యలను తెలిపిన ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ నూజివీడు నియోజకవర్గంలో ఎక్కడా త్రాగునీరు సమస్య లేకుండా చూస్తానని, అవసరమైన ప్రదేశాలలో బోర్లు ఏర్పాటు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నూజివీడులో గతంలో మూతపడిన పరిశ్రమలను త్వరలో వునప్రారంభించి తద్వారా మరింత మంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు మంత్రి తెలిపారు. సుంకొల్లు, యనమందల, బత్తులవారి గూడెం గ్రామాలలో పలు సమస్యలను గ్రామస్తులు మంత్రి దృఎష్టికి తీసుకొని రాగా వెంటనే సమస్యలు పరిష్కరించమని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. సుంకొల్లు గ్రామంలో త్రాగునీటి, సమస్య, డ్రైనేజీ సమస్య, సిసి రోడ్ల సమస్య మరియు సాగునీటి సమస్య విద్యుత్ స్తంభాల , ఇళ్ల స్థలాల సమస్య,ఏళ్ల తరబడి ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించిన మంత్రికి గ్రామస్తులు తమ హర్షాన్ని ఆనందాన్ని వ్యక్తం చేశారు. యనమందలలో వీధి దీపాలు, విద్యుత్ స్తంభాలు, రోడ్లు, హరిజన వాడలో ఇళ్ల స్థలాలు, మురుగునీరు, దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులుకు మంత్రి ఆదేశించారు.

## ఏఆర్ కంపెనీకి కేంద్రం షోకాజ్ నోటీసులు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల లడ్డూ ప్రసాదం కల్తీపై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ సీరియస్ అయ్యింది. నెయ్యి తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించని తమిళనాడుకు చెందిన ఏఆర్ కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసింది. లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో కేంద్ర ఆరోగ్య శాఖ విచారణ చేపట్టింది. ఈ క్రమంలో స్వామివారి ప్రసాదం తయారీకి నెయ్యి సరఫరా చేసే నాలుగు కంపెనీలకు చెందిన నమూనాలు సేకరించింది. ఈ మేరకు వాటి నాణ్యతపై పరీక్షలు నిర్వహించింది. వాటిలో మూడు కంపెనీలు సరైన ప్రమాణాలు పాటించినట్లు గుర్తించింది. అయితే తమిళనాడుకు చెందిన ఏఆర్ కంపెనీ మాత్రం నాణ్యతా పరీక్షల్లో ఫెయిల్ అయ్యిందని కేంద్ర ఆరోగ్య శాఖ తెలిపింది. ఈ మేరకు సరైన ప్రమాణాలు పాటించకుండా కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్న ఆ కంపెనీకి (ఫుడ్ స్టాండర్డ్స్ సేఫ్టీ అథారిటీ ఆఫ్ ఇండియా) షోకాజ్ నోటీసులు జారీ చేసింది. మరోవైపు.. లడ్డూ ప్రసాదం వివాదం నేపథ్యంలో టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిని ఏపీ పోలీసులు సోమవారం అదువులోకి తీసుకున్నారు. అఖిలాండం వద్ద కరుణాకర్ రెడ్డిని అదువులోకి తీసుకొని అతని వాహనంలోనే తిరుపతికి తరలించారు. అయితే కొన్ని రోజులుగా తన మనస్సు తల్లడిల్లిపోతోందని, తాను ఏ తప్పు చేయలేదని కరుణాకర్ రెడ్డి చెప్పారు. తన హయాంలో జంతువుల కొవ్వు కలపలేదని ప్రమాణం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. ఏదైనా తప్పు చేసి ఉంటే తనతోపాటు కుటుంబం మొత్తం నాశనం అయిపోతామని చెప్పుకొచ్చారు. కుట్రపూరితంగానే కూటమి నేతలు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని కరుణాకర్ రెడ్డి చెప్పారు.

## లోక కాల్యాణార్థం, సర్వ దోషాల నివారణకు శాంతి హోమం

### టీటీడీ ఈవో జె. శ్యామలరావు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : లడ్డూ ప్రసాదాలు, ఇతర నైవేద్యాల పవిత్రత, దైవత్వాన్ని వునరుద్ధరింపజేసేందుకు సోమవారం ఉదయం తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు బావి చెంతగల యాగశాలలో వైఖానస ఆగమోక్తంగా శుద్ధి, శాంతి హోమాలను టీటీడీ నిర్వహించింది. శాంతి హోమం ముగిసిన అనంతరం ఆలయం వెలుపల టీటీడీ ఈవో జె శ్యామలరావు, అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరితో కలిసి మీడియాతో మాట్లాడుతూ, శ్రీవారి ఆలయంలో ఉదయం 6 నుండి 10 గంటల వరకు రుత్వికులు వాస్తు శుద్ధి, కుంభజాల సంప్రోక్షణ నిర్వహించారన్నారు. ఈ శాంతి హోమం ద్వారా భక్తులు లడ్డూ ప్రసాదం మరియు నైవేద్యం నాణ్యతపై తమకున్న భయాలను మరియు అపోహలను పక్కన పెట్టవచ్చు అన్నారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాల దీక్షితులు, ఆగమ సలహాదారు మోహనరంగాచార్యులు మాట్లాడుతూ, యాగశాలలో సంకల్పం, విశ్వక్సేన ఆరాధన, వుణ్యాహవచనం, వాస్తు హోమం, కుంభప్రతిష్ట, పంచగవ్య ఆరాధన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. పూర్ణాహుతి అనంతరం కుంభ ప్రోక్షణ నిర్వహించి విశేష నైవేద్యం కూడా సమర్పించినట్లు చెప్పారు. ఇక నుంచి లడ్డూ ప్రసాదాలు, నైవేద్యాలకు ఎలాంటి దోషాలు ఉండవని, భక్తులు సంతోషంగా స్వీకరించవచ్చని తెలిపారు. సాయంత్రం 6 గంటలకు శ్రీవారి భక్తులు తమ ఇంటిలో దీపారాధన చేసే సమయంలో, క్షమా మంత్రాలైన. ఓం నమో నారాయణాయ, ఓం నమో భగవతే వాసుదేవాయ, ఓం నమో వేంకటేశాయ లను పఠించి శ్రీవారి అనుగ్రహం పొందగలరన్నారు. ఈ కార్యక్రమంలో జేఈవో వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఈవో లోకనాథం, ప్రధానార్చకులు గోవిందరాజ దీక్షితులు, కృఎష్ణశేషాచల దీక్షితులు, ఆగమ సలహాదారు రామకృఎష్ణ దీక్షితులు, సీతారామ దీక్షితులు, వేదపారాయణదారులు, రుత్వికులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుజరాత్‌లో మంత్రి బీ.సీ జనార్థన్ రెడ్డి ఆధ్వర్యంలో హైలెవల్ కమిటీ పర్యటన



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : గుజరాత్ పర్యటనకు వెళ్లిన మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రితో పాటు ఆర్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే, ఏపీఆర్డీసీ ఛీఫ్ ఇంజనీర్ శ్రీనివాసరెడ్డి ఇతర ఉన్నతాధికారుల బృఎందానికి గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి, రోడ్లు, భవనాలు, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం తరవున ఘన స్వాగతం పలికారు. ఈ రోజు ఉదయం గుజరాత్ చేరుకున్న రాష్ట్ర బృఎందంతో, గుజరాత్ ఆర్ అండ్ బీ శాఖ ముఖ్య కార్యదర్శి, ఆ శాఖ ఛీఫ్ ఇంజనీర్, ఉన్నతాధికారులు సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో గుజరాత్ రాష్ట్రంలో పీపీపీ విధానంలో రోడ్ల అభివృఎద్ధి, అమలు తీరు గురించి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించామన్నారు మంత్రి . గుజరాత్ లో సుమారుగా 2 లక్షల కి.మీ కు పైగా రహదారులు ఉన్నాయి. వీటిలో పీపీపీ విధానం ద్వారా 14 రహదారులకు సంబంధించి, 1089 కి.మీ రహదారులను అభివృఎద్ధి చేశామన్నారు. దీని ద్వారా సుమారుగా నెలకు రూ. 300 కోట్ల మేర టోల్ ఫీజు ద్వారా ఆదాయం సమకూరడం జరుగుతోందన్నారు. అహ్మదాబాద్ – రాజ్ కోట్ రోడ్డు మార్గాన్ని 2003లో ప్రపంచ బ్యాంక్ నిధుల సహాయంతో అభివృఎద్ధి చేయడం జరిగిందని, ప్రపంచ బ్యాంక్ కు తిరిగి నిధులు చెల్లించు గడువు తేదీ 2020 వరకు ఉన్నప్పటికీ ముందస్తుగానే టోల్ ఫీజు ద్వారా సమకూరిన ఆదాయం ద్వారా 2016 లోనే అప్పులు తిరిగి ప్రపంచ బ్యాంకుకి చెల్లించామని వివరించారు. పీపీపీ విధానం ద్వారా గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించి గుజరాత్ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ రూ. 35 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టులు చేపడుతోందన్నారు మంత్రి. ముఖ్యంగా వాహనాల రద్దీ అధికంగా ఉన్న రహదారులకు సంబంధించి 2 లైన్ల రహదారులను 4 లైన్ల రహదారులుగా, 4 లైన్ల రహదారులను 6 లైన్ల రహదారులుగా మార్చడానికి, అభివృఎద్ధి పరచడానికి గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వం 2007 లో రహదారులు మరియు భవనాల శాఖకు కేటాయించిన బడ్జెట్ రూ. 1100 కోట్లు ఉండగా.. 2023 నాటికి రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్ లో రూ. 22 వేల కోట్లు మేర నిధులు కేటాయించడం జరిగిందని, ఇది గుజరాత్ రాష్ట్ర ప్రభుత్వ మొత్తం బడ్జెట్ లో 15 % సమానంగా ఉందని, ఈ తరహాలో రహదారులు , భవనాల శాఖకు కేటాయించే బడ్జెట్ దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఈ స్థాయిలో కేటాయింపులు లేవని తెలియజేశారు. వివిధ పథకాల గురించి చర్చించిన తర్వాత, మధ్యాహ్నం గాంధీ నగర్ సిటీ యొక్క నిర్మాణం గురించి చర్చించడం జరిగింది. అలాగే గిఫ్ట్ సిటీ నిర్మాణం, హైటెక్ ఎగ్జిబిషన్ నిర్వహణ, మరియు మహత్మ మందిర్ నిర్మాణంలో చేపట్టిన విధానం, దండి కుటీర సందర్శన విధానాలు వివరించినట్లు చెప్పారు. ఇక రేవు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలోని హైలెవల్ కమిటీ గుజరాత్ రాష్ట్ర సీఎం భూపేంద్ర భాయ్ పటేల్ ని కలవబోతున్నట్లు చెప్పారు.

## రిటైరవుతున్న ఆర్టీసి ఉద్యోగులకు గత ప్రభుత్వం రద్దు చేసిన రిమ్స్ స్కీమును పునరుద్ధరించాలి

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆర్.ఇ.యం.యస్ స్కీంని పునరుద్దరించాలని కోరుతూ సోమవారం ఆర్టీసి యం.డి గారికి, ఈడి (ఏ)కి లేఖ ఇచ్చామని ఏపిపిటిడి(ఆర్టీసి) ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆర్టీసి విలీనం కాక ముందు రిటైర్డు ఎంప్లాయీస్ మెడికల్ స్కీమ్ ( ఆర్.ఇ.యం.యస్) స్కీమును 2003 లో రిటైర్ అవుతున్న ఉద్యోగులు తమ వారి శ్రేయస్సును దృఎష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంఘాల కోరిక మేరకు ఈ స్కీమును ప్రారంభించారు. ఐతే ఈ స్కీమును ఆర్టీసి విలీనం తర్వాత 2020 జనవరి నుండి గత ప్రభుత్వము రద్దు చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుండి రిటైరైన ఉద్యోగులు, వి.ఆర్.యస్ పెట్టుకున్నవారు. మెడికల్ గా అన్ ఫిట్ అయినవారు ఈ ఏడాది జనవరి నుండి రిటైరైన వారితో కలిపి సుమారు 3000 మంది పైబడి ఈ మెడికల్ స్కీములో మెంబర్లు కాలేకపోయారు. దీనితో వారంతా వైద్య సౌకర్యము, మందులు పొందలేక ఇబ్బంది పడుతున్నారు.

# సంపాదకీయం

editpage@suryaa.com

భారతదేశ రాజ్యాంగ స్ఫూర్తిని, ప్రజాస్వామ్య విధానాన్ని ప్రశంసించని దేశం లేదు. ప్రజాస్వామ్యం మీద, పార్టీల మీద అభిమానాన్ని నరనరానా జీర్ణించుకున్న ప్రజలు, ప్రభుత్వాలు ఒకనాటి మాట. జాతీయ పార్టీలు ఫెడరల్ వ్యవస్థలోని పార్టీల పట్ల చులకన భావంతో నిధులు కేటాయించక పోవడంతో రాష్ట్రాలో అధికారంలో ఉన్న పార్టీల్లో కూడా జాతీయభావం కొరవడి తమ ఉనికి కోసం, తమ అధికార ప్రాపకం కోసం, తమ ప్రాంత అభివృద్ధికోసం, కేంద్రం మిధ్య అంటూ ప్రాంతీయ వాదాలు తలకెత్తుకొని బలపడి కొన్ని రాష్ట్రాల్లో అధికారం చేజిక్కించుకున్నాయి. డబుల్ ఇంజన్ కాకుండా సింగిల్ ఇంజన్ల సర్కార్లపై కేంద్రం చిన్నచూపుతో కత్తిరింపులు, ఆర్థిక సంఘాల ఆంక్షలు మొదల్కె నేడు జాతీయతా భావం పూర్తిగా

## ఒకే దేశం ఒకే ఎన్నిక

కనుమరుగైంది. అన్నీ రాష్ట్రాలలో తామే అధికారంలో ఉండాలనుకునేదే ప్రస్తుత బి.జె.పి. ఎజెండా. దానికి అనుకూల ప్రయత్నాలు చేసుకుంటోంది. అందులో ఒక భాగమ్కెన జమిలి ఎన్నికలు సాధ్యమేనని రామ్నాథ్ కోవింద్ కమిటి నివేదిక కూడా ఇచ్చిన తర్వాత క్యాబినెట్ కూడా ఆమోదముద్ర వేసింది. కానీ పార్లమెంట్లో చర్చ జరగాల్సి ఉంది. ఎన్నికల ప్రక్రియలో విచ్చలవిడి అవినీతి అరికట్టడానికి, ప్రభుత్వ పరంగా ఖర్చు తగ్గించడానికి ఈ ఆలోచన మంచిదేనని కొందరి అభిప్రాయం. కానీ ప్రాంతీయ పార్టీల ఏలుబడిలో ఉన్న అనేక రాష్ట్రాలు ఈ ప్రతిపాదనను అంగీకరిస్తాయా? అసలు ఏ రాష్ట్రాల్లో ఏ సంవత్సరం జరగబోయే ఎన్నికలను జమిలి ఎన్నికలకు ప్రాతిపదికగా తీసుకుంటారు, సంవత్సరం క్రితం, ఇటీవల ఎన్నికలు జరిగిన రాష్ట్రాలు, రెండు మూడు మాసాల తర్వాత ఎన్నికలు జరుగబోత్ను రాష్ట్రాల పరిస్థితి ఏమిటి? 2029 వరకు సమయమున్న కేంద్ర, రాష్ట్రాల పరిస్థితి ఏమిటో ట్రాన్స్పరెంట్గా పార్లమెంట్లో అన్ని పార్టీల మధ్య సాధ్యాసాధ్యాల చర్చ జరగకపోతే ఈ ఎన్నికల ప్రక్రియ కూడా రసాభాసగా మారుతుంది. కొద్ది రాష్ట్రాల్లోను, పార్లమెంటుకు ఎన్నికలు జరిగితేనే విడతలు విడతలుగా సుదీర్ఘ ప్రక్రియగా జరిపారు. ఒకే దేశం ఒకే సారి ఎన్నికలంటూ జమిలితో అన్ని రాష్ట్రాల్లో సుదీర్ఘంగా కొద్ది మాసాలపాటు ఎన్నికల ప్రక్రియ, మరికొద్ది మాసాల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ జరిగే దానిని రాష్ట్రాల, కేంద్ర ఎన్నికల కమీషన్లు సమర్థవంతంగా నిర్వహించగలుగుతాయా? ఒక వేళ అలా నిర్వహించలేని పక్షంలో కేంద్రం అపకీర్తి మూటకట్టుకోవాల్సి ఉంటుంది. ఫలితాలు వచ్చేవరకు పార్టీలను, ప్రజలను కంట్రోల్ చేయడానికి ఎవరు బాధ్యత తీసుకుంటారు? ఒక పక్క ఎలక్షన్లు జరుగుతున్న తీరుమీద, ఇ.వి.యం. ఎలక్ట్రానిక్ యంత్రాలమీద సర్వత్రా విమర్శలెదురువుతున్న సమయంలో కనీసం నోరు విప్పని ఎలక్షన్ కమీషన్, మరియు కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఎన్నికల ప్రక్రియను నిర్వహించే నిబద్ధతపై అనేక రాష్ట్రాల ప్రాంతీయ పార్టీలకు అనుమానాలున్నాయి. ప్రజాభిప్రాయ సేకరణలో ఇంటర్నెట్ ద్వార తమ అభిప్రాయాలను వ్యక్తం చేసేది సగం మంది మాత్రమే. మిగతావారి అభిప్రాయ సేకరణ జరుగదు కాబట్టి ఈ ప్రక్రియ గురించి మెజారిటీ ప్రజలేమనుకుంటున్నారో తెలియదు. రాజ్యాంగ పరంగా అన్ని ప్రభుత్వాలను ఒకే సారి రద్దుచేసి సుప్త చేతనావస్థలో ఉంచడం కుదిరేపని కాదు. రాజ్యాంగ సవరణతో కూడుకున్న ఈ ప్రక్రియకు మెజారిటీ పార్టీలు కలిసి వస్తాయా అనేది సందేహమ్కెతే పాలనా పరంగా అనేక సమస్య లెదురవుతాయి. స్వాతంత్ర్యం వచ్చిన కొత్తల్లో దేశంమంతా ఒకే సారి ఎలక్షన్లు జరిగేవి. కానీ అన్ని రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అసంతృప్తుల బెడదతో ఫిరాయింపులతో పూర్తికాలం మనలేక ఒడిదుడుకు లెదుర్కొని అసెంబ్లీలు రద్దయిన కారణంగా వాటి కాల పరిమితిని బట్టి ప్రస్తుతం ఎలక్షన్లు జరుగుతున్నాయి. ఎప్పుడు ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతూ పార్టీల దృష్టంతా అటువ్కెపే ఫోకస్ అవుతూ ఎన్నికల నియమావళి ప్రకారం కోడ్ ఉన్న కాలంలో ఏ పనులూ పూర్తవక పోవడం, ప్రజాసంక్షేమ కార్యక్రమాలకు ఇబ్బంది కలగడం, అధికార యంత్రాంగం మొత్తం అదే పనిలో ఉండడం జరుగుతోంది. అది ప్రభుత్వాలకు విపరీతమ్కెన వత్తిడి మరియు అర్థిక భారమవుతోంది. జమిలి ఎన్నికలనేవి ఒకరకంగా అన్ని పార్టీలకు, ప్రభుత్వాలకు కలిసి వచ్చే అంశమే అయినా ప్రతి ఓటరు ప్రాంతీయ నాయకత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం వీటిపై భిన్నాభిప్రాయం కలిగి ఉంటాడు. విడివిడిగా ఎలక్షన్ జరిగినప్పుడు వారి స్పందన వేరుగా ఉంటుంది. ఒకేసారి అంటే సందిగ్ధంలో పడతారు. ఎన్డీయే కూటమితో జతకట్టిన పార్టీలకు జమిలి ఎన్నికలు తమకు అనుకూలంగా భావించవచ్చు. ప్రాంతీయ పార్టీలు మరోరకంగా స్పందించవచ్చు. ఇది ప్రజలకు సంబంధం లేని విషయంగా కాకుండా ఈ విషయంపై ప్రజల్లో ఏం చర్చ జరుగుతోందో కూడా తెలుసుకోవాలి. దీనిపై నున్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత మాత్రం, కేంద్ర ఎన్నికల కమీషన్ మరియు కేంద్ర ప్రభుత్వం పైన ఉందనేది నిర్వివాదమ్కెన అంశం

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# హైడ్రాకు విస్తృత అధికారాలు

- ప్రజల నుండి స్పందన రావడంతో జిల్లాలో విస్తరించే అవకాశం
- మూసినది పరిధిలో కూల్చివేతలు
- అమీన్ పూర్, కూకట్ పల్లి నల్లచెరువు లో ఆశ్రమంలో కూల్చివేత
- ఇప్పటికే హైడ్రాకు కుప్పలు తెప్పలుగా ఫిర్యాదులు
- ఇప్పటికే చాలాసార్లు హైదరాబాద్ పై సీఎం రేవంత్ రెడ్డి వివరణ
- చట్టబద్ధత తీసుకువచ్చి రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసే అవకాశం

**విద్య వెంకట్ తెలంగాణ బ్యూరో**
**9391618181**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం హయాంలో తీసుకువచ్చిన హైడ్రాకు విస్తృత అధికారాలు తీసుకొచ్చే అవకాశం కనిపిస్తోంది. హైడ్రాపై ప్రజల నుండి సానుకూల స్పందన రావడంతో రేవంత్ రెడ్డి సర్కార్ హైడ్రా రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రతిపక్షాల మాటలు పట్టించుకోకుండా హైడ్రా పనితీరు బేష్ అంటూ సీఎం రేవంత్ రెడ్డి పలు సమావేశాల్లో చెప్పడం హైడ్రా మరింత దూసుకెళ్తోంది. ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో తెలంగాణ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో మంత్రివర్గం సమావేశమైంది. ఈ భేటీలో పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్రెడ్డి, ఉత్తమ్ కుమార్రెడ్డి మీడియాకు వెల్లడించారు. విమర్శకుల నోళ్ళని రేవంత్ రెడ్డి క్యాబినెట్ మూయించేసింది. ఏ విషయంలో అంటే హైడ్రాకు చట్టబద్దత కల్పించటం ద్వారా. చెరువులు, కాల్వలు, కుంటల ఆక్రమణలను తొలగించటం, ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకుని ఆయా శాఖలకు అప్పగించటంతో పాటు మళ్ళీ ఆక్రమణలు జరగకుండా జలవనరులను కాపాడటమే హైడ్రా ముఖ్య ఉద్దేశ్యం. అందుకనే ఉత్తర్వులు జారీచేయటం ద్వారా హైడ్రాను ప్రభుత్వం ఏర్పాటుచేసింది. హైడ్రాను ఉత్తర్వుల ద్వారా ఏర్పాటైతే చేసింది కాని చట్టబద్దతను చాలామంది ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే శుక్రవారం జరిగిన క్యాబినెట్ సమావేశంలో హైడ్రాకు చట్టబద్దత కల్పిస్తూ తీర్మానం జరిగింది. క్యాబినెట్ తీర్మానం అయినంత మాత్రాన హైడ్రాకు చట్టబద్దత వచ్చినట్లు కాదు. అయితే చట్టబద్దత ఇవ్వటానికి క్యాబినెట్ నిర్ణయం చాలా అవసరం. క్యాబినెట్ నిర్ణయం జరిగింది కాబట్టి తొందరలోనే జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో బిల్లు పెట్టి పాస్ చేయించి తర్వాత గవర్నర్ ఆమోదం తీసుకోవాలని రేవంత్ ప్రభుత్వం నిర్ణయించింది. ఒకవేళ సమావేశాల నిర్వహణ ఆలస్యమైతే ఆర్డినెన్స్ జారీచేయటం ద్వారా హైడ్రాకు గవర్నర్ ఆమోదం పొందాలనే ఆలోచనలో ఉంది. ఏదేమైనా తొందరలోనే హైడ్రాకు చట్టబద్దత రావటం ఖాయం అని తెలుస్తోంది. ఎందుకంటే హైడ్రాపై ప్రభుత్వం చాలా కీలకమైన బాధ్యతలను మోపబోతోంది. మూసీ నది ప్రక్షాళన, చెరువులు, కాల్వలతో పాటు కుంటలను ఆక్రమించిన మరిన్ని నిర్మాణాలను తొలగించటం లాంటి చాలా బాధ్యతలు హైడ్రాకు ఉన్నాయి. ఇవన్నీ జరగాలంటే వీలైనంత తొందరలోనే హైడ్రాకు చట్టబద్దత రావాలి. హైడ్రాకు చట్టబద్దత నిర్ణయం తీసుకోవటంతో పాటు 169 మంది సిబ్బందిని ఇవ్వాలని కూడా డిసైడ్ చేసింది. ఇప్పటికే హైడ్రాకు 359 మంది సిబ్బంది ఉన్న విషయం తెలిసిందే. ఎలాగూ హైడ్రాకు చట్టబద్దత ఇస్తు నిర్ణయం జరిగిపోయింది కాబట్టి దాని విధివిధనాలపైన కూడా తొందరలోనే ప్రభుత్వం ప్రకటన చేయబోతోంది. హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలించాం. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్పై రప్పిస్తున్నాం. 169 మంది అధికారులు, 964 మంది ఔట్సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు,.ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్లో విలీనం. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు. ఆర్అండ్బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వర్యంలో 12 మందితో కమిటీ. కమిటీ కన్వీనర్గా ఆర్అండ్బీ ప్రిన్సిపల్ సెక్రటరీ వ్యవహరిస్తారు..పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్పీఎఫ్కు కూడా వర్తింపు. మనోహరాబాద్లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం. 8 వైద్య



కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం. ఏటూరునాగారం ఫైర్ స్టేషన్కు 34 మంది సిబ్బంది మంజూరు. కోస్గిలో ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు. ఎస్ఎల్బీసీ టన్నెల్ పనులకు రూ.4,637 కోట్లు మంజూరు. రెండేళ్లలో పనులు పూర్తి చేయాలని ఏజెన్సీకి ఆదేశం. ఈ ఖరీఫ్ నుంచి ఎంఎస్పీకి అదనంగా రూ.500 చెల్లించి సన్నాలు కొనుగోలు చేయాలని నిర్ణయం. ఈ ఖరీఫ్లో 1.43లక్షల టన్నుల పంట వస్తుందని అంచనా. అక్టోబరు నుంచి కొత్తగా తెల్ల రేషన్ కార్డుల జారీ. జనవరి నుంచి అన్ని రేషన్కార్డుదారులకు సన్న బియ్యం ఇస్తాం అని మంత్రివర్గ సమావేశం తీర్మానించింది. ఇక హైడ్రాకు చట్టబద్ధత కల్పిస్తే చెరువుల్లో కుంటల్లో నాళాలను కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారు కోర్టుకు వెళ్లే ఆస్కారమే ఉండదని న్యాయ నిపుణులు చెబుతున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా విస్తరించి చెరువులు, కుంటలు, కాలువలు, నాలాలను ఆక్రమించి ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో నిర్మించిన నిర్మాణాలు కూల్చివేతలకు లోనయ్యే ఆస్కారం ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చిన హైడ్రాను స్వాగతిస్తూ గతంలో మరెన్నో లేని విధంగా ప్రజల నుండి అనూహ్య స్పందన రావడం హైడ్రా గురించి రాష్ట్రవ్యాపగా చర్చ జరుగుతుంది.

# పల్లెను తాకిన 12% రిజర్వేషన్ నినాదం

- క్రమంగా గొంతు పెంచుతున్న మాదిగలు
- మేమెంతో మాకు అంత వాటా నినాదంతో ముందుకు
- అధ్యయన కమిటీకి దిశా నిర్దేశం చేసేలా మాదిగ జేఏసీ ఉద్యమం
- మేలుకొలుపు యాత్రకు మాదిగల నీరాజనం

**ధీరన్ కొడారి**
**8008200664**

రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని మొదలైన మాదిగ జేఏసీ ఉద్యమ ప్రస్థానం సుప్రీంకోర్టు తీర్పుతో మిక్కిలి రెట్టింపుగా తీవ్ర స్వరంతో సరికొత్త ఉద్యమ స్వరూపాన్ని చూపెడుతోంది.! రిజర్వేషన్ అధ్యయన కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన తర్వాత మాదిగ జేఏసీ తన కార్యాచరణకు పదును పెట్టింది. 30 ఏళ్ల మాదిగల ఉద్యమ ప్రస్థానంలో రిజర్వేషన్ ఫలాలు పూర్తి స్థాయిలో అందక అలసిన మనసులతో లక్ష్యాన్ని చేరుకోలేక నిస్సహాయ స్థితిలోకి వెళ్లిన మాదిగలను మరలా ఉద్యమ బాట పట్టేలా మేలుకొలుపుతూ పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లను వర్గీకరించాలని అందుకు వెంటనే కులగణన చేపట్టాలని, మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, జిల్లాను యూనిట్ గా తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో జరుగుతున్న మాదిగ ఉద్యమం మాదిగల అంతరాల్లో ఉన్న ఆలోచనలకు ప్రతిరూపంగా సరికొత్త ఉద్యమ స్వభావాన్ని ఆవిష్కరిస్తూ ముందుకు పోతుంది. వర్గీకరణ పై బాధ్యతలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగిస్తూ సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో వర్గీకరణ చేపడతామని ప్రకటించడమే కాకుండా మాదిగల న్యాయమైన పోరాటానికి తమ సంఘీభావం తెలుపుతూ రిజర్వేషన్ ఫలాలు అందుకోవడంలో వెనుకబడ్డ జాతులు వాటిని అందుకునేలా తద్వారా అభివృద్ధి సాధించేలా చేయాలనే సంకల్పంతో ఉమ్మడి ఎస్సీ రిజర్వేషన్లపై ఎలా ముందుకు వెళ్లాలో తెలుసుకోవడం కోసం సలహాలు సూచనలు సిఫార్సులు తీసుకోవాలని నిర్ణయించి రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చైర్మన్ గా, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కో చైర్మన్ గా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, మరియు పార్లమెంటు సభ్యులు మల్లు రవి లను సభ్యులుగా కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణను ఎలా ముందుకు తీసుకుపోవాలి అనే విషయంపై ఈ కమిటీ పూర్తి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదిక రూపంలో సూచనలు చేయనున్నది. అయితే ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరించడం అంత తేలికేం కాదని గుర్తించాలి. ఉమ్మడి రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అప్పటి పరిస్థితులకు అనుగుణంగా ఎస్సీలను ఏబిసిడి నాలుగు గ్రూపులుగా విభజిస్తూ వర్గీకరణ చేపట్టింది. ఏ గ్రూప్ లో 12 కులాలు, బి గ్రూపులో 18 కులాలు, సి గ్రూప్ లో 25 కులాలు, డి గ్రూప్ లో 4 కులాలను చేర్చి ఎస్సీ వర్గీకరణ చేపట్టారు. ఆ.. లెక్కల ప్రకారం ఏ గ్రూప్ లో ఉన్న కులాలకు 1%, బి గ్రూప్ లో ఉన్న కులాలకు 7%, సి గ్రూప్ లో ఉన్న కులాలకు 6% డి గ్రూప్ లో ఉన్న కులాలకు 1% రిజర్వేషన్ లు కేటాయిస్తూ వర్గీకరణ అమలు చేసింది. అయితే రాజ్యాంగం లోని సాంకేతిక లొసుగులను ఆసరాగా తీసుకొని ఎస్సీలలోని బలమైన సామాజిక వర్గం అయిన మాలలు వర్గీకరణ వ్యతిరేకిస్తూ ఆర్టికల్ 341 ప్రకారం వర్గీకరణ చెల్లనేరదంటూ, సుప్రీంకోర్టుకు వెళ్లడంతో కథ మళ్లీ మొదటికి వచ్చిందని అందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు ఎస్సీల ఉమ్మడి రిజర్వేషన్లను వర్గీకరించేందుకు ప్రభుత్వం ఎంతో శ్రమించాల్సిన అవసరం ఉంది. చిత్తశుద్ధితో సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత కూడా ఉంది. వర్గీకరణ కోసం ఏర్పాటైన కమిటీకి మునుపటిలా ఏబిసిడి గ్రూపులుగా విభజించి సమస్యను పరిష్కరించాలని ప్రయత్నించి చేతులు దులుపుకుంటే మాదిగలనుండి వ్యతిరేకత వచ్చే అవకాశం స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కులగనన చేపట్టి ఎస్సీ లలో ఎవరి కులం జనాభా ఎంతో ప్రకటించాల్సి ఉంటుంది. రాష్ట్రం విడిపోయిన తర్వాత మాదిగలు మేమెంతో మాకు అంత వాటా కావాలని తమ ఉద్యమ గళాన్ని మార్చుకున్నారు. ఎవరి కులం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా దక్కాలని అదే సరైన న్యాయమని పోరుబాట పెట్టారు. దేశంలో వర్గీకరణ అమలు చేస్తున్న రాష్ట్రాలలో అవలంబిస్తున్న పద్ధతులను అధ్యయనం చేయడంతో పాటు స్థానికంగా సమన్యాయం కోసం కొట్లాడుతున్న మాదిగల డిమాండ్ ను కమిటీ పరిగణలోకి తీసుకుంటే ఎస్సీలలోని అన్ని కులాలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుంది. అలా జరగని పక్షంలో మాదిగలు ప్రభుత్వానికి కొరకరాని కొయ్యగా మారి తమ ఉద్యమాన్ని ఇంకా ఉధృతంగా కొనసాగించే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో బలమైన సామాజిక వర్గమైన మాదిగలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తే అది ప్రభుత్వానికే ఇబ్బందికర పరిస్థితులు తెచ్చిపెట్టే అవకాశం లేకపోలేదు. రాష్ట్రం విడిపోయాక ఇక్కడ కులాలు కూడా మారిపోయాయనే వాదనలో కూడా ఎంత నిజముందో ప్రభుత్వం చెబితే తప్ప తెలియని పరిస్థితి ఉంది. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన అవసరం ఉంది. గతంలో ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి 30 ఏళ్ల ముందే ఎస్సీలలో రిజర్వేషన్ ఫలాలు అన్ని కులాలకు అందడం లేదనే సత్యాన్ని గ్రహించిన అప్పటి కేంద్ర ప్రభుత్వం వర్గీకరణ పై 1965 లో జస్టిస్ లోకూర్ కమిషన్ ను వేయడం జరిగింది. అలాగే మాదిగ ఉద్యమం మొదలయ్యాక 1998లో రామచంద్రరావు కమిషన్, 2007లో ఉషా మెహరా కమిషన్ లాంటివన్నీ ఎస్సీలలో అన్ని కులాలకు రిజర్వేషన్ల ఫలాలు



అందడం లేదని మాదిగలు ఉప కులాలు అత్యంత వెనుకబడి ఉన్నారని తమ నివేదికలో వెల్లడించాయి. అయినా పాలకులు మాదిగల సుదీర్ఘ పోరాటానికి స్పందించి ఒక నిర్దిష్టమైన నిర్ణయానికి రాకపోవడం వల్లనే మూడు దశాబ్దాల తర్వాత కూడా మాదిగలు తమ అస్తిత్వం కోసం పోరాటాలు చేయాల్సిన పరిస్థితి దాపురించింది. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగలకు విద్య, ఉద్యోగ, సంక్షేమ, రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత లభించడం లేదని బాహాటంగానే విమర్శలు వినిపిస్తున్నాయి. పాలకులు చిత్తశుద్ధి ప్రదర్శిస్తేనే ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. సుప్రీంకోర్టు మాదిగల న్యాయ పోరాటాన్ని గుర్తిస్తూ, వర్గీకరణ రాజ్యాంగ మూల సూత్రాలకు వ్యతిరేకం కాదంటూ, ఆయా రాష్ట్రాలకు అందరికీ సమన్యాయం అందేలా వర్గీకరణ చేపట్టే అధికారం ఉందని మానవీయ కోణంలో తమ తీర్పును వెలువరించింది. ఇక కమిటీలతో కాలయాపన చేయకుండా రిజర్వేషన్ ఫలాల కోసం ఉద్యమించి అలసిపోయిన మాదిగల మనసులకు స్వాంతన కలిగిస్తూ, జాతి మనుగడ కోసం అమరులైన మాదిగ అమరవీరుల త్యాగాలను గుర్తిస్తూ వేగిరంగా నిర్ణయం తీసుకోవాల్సిన గురుతర బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఎస్సీలలో అన్ని కులాలకు వారి వారి జనాభా నిష్పత్తి ప్రకారం సమన్యాయం జరగాలంటూ తెలంగాణ ఉద్యమకారుడు, మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి ఉద్యమిస్తుంటే, పక్కవారి హక్కులను కొలగట్టడమే పరమావధిగా అదే న్యాయం, అదే ధర్మం అన్నట్టుగా వ్యవహరిస్తున్న మాలల తీరు ఆక్షేపనీయంగా ఉంది. ఎన్నో అవమానాల చీత్కారాల నుండి ఇంతకు ముందులా కాకుండా మాదిగలు చదువుతో పాటు సమాజంలో స్థానం కోసం, మరీ ముఖ్యంగా తమ వెనుకబాటుకు రిజర్వేషన్ ల ఫలాలు అందుకోలేక పోవడమే అనే నిజాన్ని గ్రహించి, జనాభా నిష్పత్తి ప్రకారం వర్గీకరణ కోరుకుంటున్న ఈ తరుణంలో, ప్రభుత్వం ప్రకటించిన కమిటీ అయినా రాజకీయనాటకాలకు దూరంగా, లాభ నష్టాలను పక్కన పెట్టి బాధ్యతగా వర్గీకరణ అంశాన్ని త్వరగా తేల్చడానికి ప్రయత్నిస్తేనే ఈ వర్గీకరణ కొట్లాటకు ఒక పరిష్కారం దొరుకుతుంది.

# అవినీతి, కల్తీ ఆయనకు రెండు కళ్లు!

- అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రాన్ని వ్యాపార సంస్థగా మార్చేసారు
- లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి తగ్గిందని భక్తుల గగ్గోలు పట్టని టిటిడి
- బ్రాండ్ నెయ్యిని వైసీపీ ప్రభుత్వం పక్కనపెట్టడమే ప్రధాన కారణం
- కూటమి సర్కారు కొత్త ఈఓ నియామకంతో వెలుగులోకి పలు అంశాలు
- టీటీడీ పవిత్రతను ఉద్దేశపూర్వకంగా దెబ్బ తీసిన గత ప్రభుత్వ పెద్దలు

**మన్నవ సుబ్బారావు**
**9949777727**

టీటీడీ వ్యాపార సంస్థ కాదు. అత్యంత పవిత్రమైన ఆధ్యాత్మిక కేంద్రం. అందుకు తగ్గట్లు దాని పవిత్రను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. శ్రీవారి ప్రసాదాలను అత్యంత భక్తిభావంతో స్వీకరిస్తారు. లడ్డూ ప్రసాదాన్ని తాము తీసుకుని, ఇతరులకు కూడా పంచుతారు. అలాంటి తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచి తగ్గి, కేవలం 24 గంటల్లోనే రంగుమారి వాసన వస్తుందని విమర్శలు ఉన్నాయి. గత ప్రభుత్వంలో లడ్డూ ప్రసాదంపై నీలినీడలు కమ్ముకున్నాయి. లడ్డు రుచిగా లేకపోవడానికి నెయ్యి కల్తీ కావడమేననే వాస్తవాన్ని ఇటీవల నేషనల్ డైయిరీ డెవలప్ మెంట్ బోర్డు ఇచ్చిన నివేదిక తేటతెల్లం చేసింది. ఐదు దశాబ్దాల నుంచి సరఫరా చేస్తున్న నందినీ బ్రాండ్ నెయ్యిని వైసీపీ ప్రభుత్వం పక్కనపెట్టి.. ఏఆర్ డైయిరీ ఫుడ్స్ కు కట్టబెట్టింది. కేజీ రూ.320కు సరఫరా చేసేట్లుగా ఒప్పందం కుదుర్చుకున్నారు. లడ్డూ నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో నెయ్యి శాంపిల్స్ ను సేకరించి పరీక్షల కోసం ఎన్ డీడీబీకి ఈ ఏడాది జులై 12న పంపించారు. అందులో జంతువుల కొవ్వు అవశేషాలు ఉన్నాయని తేలింది. దీంతో పాటు నాసిరకం జీడిపప్పు, బాదంపప్పు తదితర వాటిని వినియోగించడం వల్ల లడ్డూలో నాణ్యత పూర్తిగా తగ్గిపోయింది. అప్పటి ఈవో ధర్మారెడ్డి తనకు కావాల్సిన వారి కోసం నిబంధనలకు విరుద్ధంగా టెండర్లు ఖరారు చేశారు. పైగా 25 రూపాయలు ఉన్న లడ్డూ ధరను రెట్టింపు చేశారు. కేజీ ఆవు నెయ్యి రూ.700 నుంచి రూ.1000 వరకు ఉంటుంది. కానీ కేజీ రూ.320 కే సరఫరా చేయడం ఎలా సాధ్యం? రోజుకు టీటీడీకి 15 టన్నుల నెయ్యి అవసరం. ఇందుకు సుమారు రూ.200 కోట్లు ఖర్చు అవుతుంది. ఇన్ని వందల కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నప్పుడు నెయ్యి నాణ్యతను పరిశీలించాల్సిన అవసరం ఉంది. కానీ అవేమీ చేయకుండా కల్తీ నెయ్యిని, నాసిరకం పదార్థాలను లడ్డూ తయారీకి వినియోగించారు. లడ్డూ నాణ్యతపై ఫిర్యాదులు రావడంతో టీటీడీ ఈవో శ్యామలరావు పరీక్షలకు పంపారు. జులై 22న పరీక్షల ఫలితాలు రాగానే ప్రెస్ మీట్ పెట్టి కల్తీ జరిగిన విషయాన్ని నిర్ధారించారు. ఏఆర్ సరఫరా చేసిన మిగిలిన నెయ్యిని సీజ్ చేసి, ఆ సంస్థను బ్లాక్ లిస్ట్ లో పెట్టారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ జరిగిందని సాక్ష్యాధారాలతో సహా వెల్లడించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందువులు, శ్రీవారి భక్తులు ఒక్కసారిగా షాక్ కు గురయ్యారు. జగన్ రెడ్డి తీరుపై అన్ని ధార్మిక సంస్థలు, కోట్లాది మంది శ్రీవారి భక్తులు, అన్ని రాజకీయ పక్షాల నుంచి విమర్శలు వెల్లువెత్తడంతో వైసీపీ ఆత్మరక్షణలో పడింది. జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ పెట్టి చేసిన తప్పును కప్పిపుచ్చుకునేందుకు నానాతిప్పలు పడ్డారు. మార్చిలో టెండర్ ఖరారు చేసి ఏఆర్ సంస్థకు కట్టబెట్టింది వైసీపీ ప్రభుత్వం అయితే జులైలో ఉన్నది టీడీపీ ప్రభుత్వం కదా అనే వితండవాదంతో ఎదురుదాడి చేశారు. పొంతన లేని సమాధానాలు చెప్పి అడ్డంగా దొరికిపోయారు. ఏ మతాన్ని ఆచరించినా ఏ దేవుడ్ని పూజించినా హిందూ సంప్రదాయాన్ని కూడా గౌరవించాల్సిన బాధ్యత జగన్మోహన్ రెడ్డిపై ఉంది. కానీ అందుకు భిన్నంగా మొదటి నుంచి కూడా టీటీడీ పవిత్రతను ఉద్దేశపూర్వకంగా దెబ్బతీశారు. టీటీడీ బోర్డును రాజకీయ ఉపాధి కేంద్రంగా మార్చేశారు. చట్టప్రకారం టీటీడీ ఛైర్మన్ తో సహా 18 మంది సభ్యులు మాత్రమే ఉండాలి. కానీ 81 మంది సభ్యులతో బోర్డును నింపారు. దీనిపై భక్తులు హైకోర్టును ఆశ్రయించడంతో 23 మందికి కుదించారు. జగన్ రెడ్డి అక్రమ కేసుల్లో సహ నిందితుడిగా ఉన్న ఎన్.శ్రీనివాసన్, అత్యంత అవినీతిపరుడు, వేలకోట్ల రూపాయలు మెడికల్ కాలేజీల నుంచి దండుకున్న కేతన్ దేశాయ్, లిక్కర్ కేసులో నిందితుడిగా ఉన్న శరత్ చంద్రారెడ్డి, వివాదాస్పదుడైన శేఖర్ రెడ్డికి టీటీడీ బోర్డు పదవి కట్టబెట్టారు. అనేక వివాదాస్పద నిర్ణయాలతో టీటీడీ ప్రతిష్టను దిగజార్చారు. ప్రముఖులను ప్రసన్నం చేసుకోవడానికి శ్రీవారి ప్రసాదాన్ని, శేషవస్త్రాలను విచ్చలవిడిగా పంచారు. వెంకన్న దర్శనం కోసం శ్రీవారి ట్రస్ట్ ను ఏర్పాటుచేసి దర్శనానికి ప్రత్యేకంగా రూ.10వేలతో టికెట్ పెట్టారు. ఎంతమంది టికెట్లు కొనుగోలు చేశారు, ఎంత డబ్బు వసూలు అయిందో ఇంతవరకు లెక్కలు లేవు. కోట్లాది మంది భక్తులకు ఆరాధ్య దైవం అయిన తిరుమల శ్రీవారిని భక్తులకు దూరం చేసేలా టీటీడీ బోర్డు నిర్ణయాలు ఉండేవి. పదేపదే అద్దెలు, ఆర్జిత సేవల ధరలు పెంచారు. తిరుమల కొండను ఆదాయవనరుగా మార్చుకున్నారు. పింక్ డైమండ్ అంటూ దుష్ప్రచారం చేశారు. తిరుమలలో అన్యమతస్థులను నియమించారు. బస్సు టిక్కెట్లపై అన్యమత ప్రచారం చేశారు. టీటీడీ వెబ్ సైట్ లో అశ్లీల లింక్ లు, కొండపై అన్యమత గుర్తులతో తిరుమల పవిత్రతను దెబ్బతీశారు. అప్పటి మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రోజా, అప్పటి శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి లాంటివాళ్లు నిబంధనలకు విరుద్ధంగా వందలాది మంది అనుచరులతో వీఐపీ దర్శనాలు యథేచ్ఛగా చేపించారు. దీంతో సామాన్య భక్తులు గంటలతరబడి క్యూలైన్లలో నిల్చొని తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. దీనికితోడు వైసీపీ ప్రజాప్రతినిధులు ఏకంగా దర్శనం టిక్కెట్లను అక్రమంగా అమ్ముకున్నారు. స్వామివారికి పట్టువస్త్రాలను సమర్పించేటప్పుడు సతీసమేతంగా వెళ్లడం ఆచారం. అది జరగకపోగా ఏకంగా కోట్ల రూపాయలతో టీటీడీ సెట్టింగ్ నే తాడేపల్లి ప్యాలెస్ లో వేసుకున్నారు. అన్యమతస్థులు శ్రీవారి దర్శనానికి వెళ్లేటప్పుడు డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధనను ఉల్లంఘించారు. ఆనాటి రాష్ట్రపతి అబ్దుల్ కలాం సైతం డిక్లరేషన్ ఇచ్చారు. జగన్ పాదరక్షలతో తిరుమల మాఢవీధుల్లో తిరిగారు. బాబాయి వైవీ సుబ్బారెడ్డి సతీమణి చేతిలో ఎప్పుడూ బైబిల్ ఉంటుంది. శ్రీవారి మండపంలో కూర్చొని జగన్మోహన్ రెడ్డి పేరుతో గోవింద నామాలు వల్లెవేశారు. రెండోసారి టీటీడీ ఛైర్మన్ గా నియమితులైన భూమన కరుణాకర్ రెడ్డి క్రిష్టియన్ అని, ఆయన ఇంట్లో జరిగిన వివాహ వేడుకలు క్రిష్టియన్ పద్ధతిలో జరిగినట్లుగా ప్రచారం కూడా ఉంది. ఈవో ధర్మారెడ్డి ప్రముఖులను ప్రసన్నం చేసుకుంటూ రాజకీయ పైరవీలు చేసేవారు. జగన్ రెడ్డికి హిందూ మతవిశ్వాసాల పట్ల మొదటి నుంచీ చిన్నచూపు ఉందనడానికి అనేకమైన ఉదాహరణలు ఉన్నాయి. అధికారం చేపట్టిన నాటి నుంచి పథకం ప్రకారం హిందూ దేవాలయాలపై దాడులు జరిగాయి. ఐదేళ్లలో 300 దేవాలయాలపై దాడులు, విగ్రహ విధ్వంసం ఘటనలు జరిగాయి. ఏ ఒక్క ఘటనలోనూ నిందితులపై చర్యలు తీసుకోలేదు. తూర్పుగోదావరి జిల్లా అంతర్వేదిలో ప్రఖ్యాత శ్రీలక్ష్మీ నరసింహస్వామివారి దేవాలయానికి చెందిన రథాన్ని అర్థరాత్రి దుండగులు కాల్చివేశారు. విజయవాడ కనకదుర్గమ్మ వెండి ఉత్సవ రథానికి ఉన్న వెండి సింహాలు మాయమయ్యాయి. నెల్లూరు జిల్లాలో బిట్రగుంట ప్రస్తన్న వెంటకేశ్వర స్వామి రథం దగ్ధమైంది. తూ.గో జిల్లా పిఠాపురంలో ఆరు దేవాలయాల్లో 23 విగ్రహాలు ధ్వంసం



చేశారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల మండలం రామతీర్థంలోని బోడికొండపై 400 ఏళ్లనాటి శ్రీరాముడి విగ్రహాన్ని ధ్వంసం చేసి తల భాగాన్ని వేరుచేశారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో విఘ్నేశ్వర ఆలయంలోని సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహాన్ని ధ్వంసం చేశారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో గత ఐదేళ్లలో టీటీడీలో జరిగిన అవినీతి, అక్రమాలు, అరాచకాలు, తదితర అంశాలపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలి. తిరుమలలో జరిగిన అపచారాలపై, ముఖ్యంగా కల్తీ నెయ్యి అంశంపై సమగ్ర దర్యాప్తు చేయాలి. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగినట్లు సుస్పష్టమైన ఆధారాలు లభించాయి. దీంతో పాటు తిరుమలలో చోటుచేసుకున్న అవినీతి, అన్యమత ప్రచారంపై జగన్ రెడ్డి, ధర్మారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, ఏఆర్ డెయిరీ ఫుడ్ సంస్థ, సరఫరా చేసిన ఇతర సంస్థలపై విచారణ జరిపి కఠినంగా శిక్షించాలి. టీటీడీ పవిత్రతతో పాటు ప్రపంచవ్యాప్తంగా హిందువుల మనోభావాలను కాపాడాలి.

## నిరుపయోగంగా టీటీడీ 'ఈ - దర్శన్' కేంద్రాలు

దేశవ్యాప్తంగా సుమారు 100 కు పైగా ముఖ్య ప్రాంతాల్లో టీటీడీ ఆధ్వర్యం లో నిర్వహించబడిన 'ఈ – దర్శన్ ' కేంద్రాల ద్వారా ఆఫ్ లైన్ విధానం లో దర్శనం, సేవ టికెట్ లు మరియు వసతి గదులు భక్తులు సులభంగా పొందేవారు, గత 5 సంవత్సరాలుగా వీటిని పూర్తిగా మూసివేయటం వలన భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తిరుమల శ్రీవారి దర్శనానికి సంబంధించి ప్రత్యేక ప్రవేశ దర్శనం , ఆర్జిత సేవ టికెట్ లు , మరియు వసతి గదుల బుకింగ్ లను మూడు నెలల ముందుగానే ఆన్లైన్లో కేటాయించడంతో సామాన్య భక్తులు శ్రీవారి దర్శనానికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. టీటీడీ అధికారిక వెబ్సైటు మరియు యాప్ ద్వారా స్వయంగా టికెట్ లు బుక్ చేసుకోలేని భక్తులు బయట ఇంటర్నెట్ కేంద్రాలను సంప్రదించి అధిక మొత్తం లో డబ్బులు చెల్లించి దర్శన టికెట్ లు కోసం తీవ్ర సమస్యలు ఎదుర్కుంటున్నారు. వీటితో పాటు వికలాంగులు,వృద్ధుల దర్శనం టిక్కెట్లను కూడా పూర్తిగా ఆన్లైన్లోనే జారీ చేయడం వలన కొండపై నేరుగా దర్శనం పొందాలనుకునే భక్తులు మరో మార్గం లేక గంటల తరబడి ఉచిత దర్శన క్యూలైన్లలో నిరీక్షించాల్సి వస్తోంది. తిరుమల శ్రీవారి దర్శనార్థమై వచ్చే లక్షలాది సామాన్య భక్తుల సౌకర్యార్థం దేశవ్యాప్తంగా మూతపడి నిరుపయోగంగా ఉన్న 'ఈ – దర్శన్' కేంద్రాలను వెంటనే పునః ప్రారంభించి దర్శనం మరియు వసతి గదులు సులభంగా పొందేలా ఏర్పాటు చేయాలి.

**అప్పన్న గౌనప., 9440733620**

## లాభాల రికార్డుల పరుగు దిశగా సూచీలు




**సెన్సెక్స్ 339, నిఫ్టీ 141 పాయింట్ల చొప్పున లాభం**

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి లాభాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, విదేశీ మదుపర్ల కొనుగోళ్లతో సూచీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. గరిష్ఠాల వద్ద సూచీలకు కాస్త అమ్మకాల ఒత్తిడి ఎదురైనప్పటికీ.. రికార్డు గరిష్ఠాల వద్ద ముగియడం గమనార్హం. సెన్సెక్స్ 85 వేలు, నిఫ్టీ 26 వేల మార్కుకు కాస్త దూరంలో నిలిచాయి. సెన్సెక్స్ ఉదయం 84,651.15 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 84,544.31) లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 84,980.53 వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 339.19 పాయింట్ల లాభంతో 84,883.50 వద్ద ముగిసింది. నిఫ్టీ 148 పాయింట్ల లాభంతో 25,939 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.55గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్బీఐ, భారతీ ఎయిర్టెల్, కోటక్ బ్యాంక్, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు లాభాల్లో ముగిశాయి. ఐసీఐసీఐ బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీస్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ దర 74.62 డాలర్లు, బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతున్నాయి.

### ఇఫా ఉత్సవం అవార్డ్స్‌లో
## దక్షిణాది సినిమా సూపర్ స్టార్స్




2024న మైసోర్తో సహ-ఆధారితమైన మెటోరా డెవలపర్లు సహ-సమర్పణ నెక్సా IIFA ఉత్సవాన్ని తప్పక హాజరు కావడానికి దక్షిణ భారత చలనచిత్ర రంగంలోని అతిపెద్ద సూపర్స్టార్స్, అబుదాబిలోని యాస్ ఐలాండ్ని చేరుకోవటానికి సిద్ధంగా ఉన్నారు! మైసూర్ 2024 ద్వారా నెక్స సహ-ఆధారితంగా అందించబడిన అద్భుతమైన స్టార్-స్టడెడ్ శోభా రియాల్టీ IIFA వీకెండ్ నాలుగు శక్తివంతమైన దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమలు-తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడ యొక్క శక్తి మరియు వైవిధ్యాన్ని జరుపుకోవడానికి సిద్ధంగా ఉంది.చిరంజీవి, రామ్ చరణ్, రానా దగ్గుబాటి, తేజ సజ్జా, విక్రమ్, ఐశ్వర్యరాయ్ బచ్చన్, SJ సూర్య, సమంత, జీవా, మృణాల్ ఠాకూర్, నాని, మణిరత్నం, AR రెహమాన్, బాలకృష్ణ, జయం రవి, కీర్తి సురేష్, ఇంద్రజిత్ సుకుమారన్, అనశ్వర రాజన్, మమిత బైజు, శ్రద్ధా శ్రీనాథ్, బ్రహ్మానందం, షైన్ టామ్ చాకో వంటి అతిరథ మహారథులు వస్తున్నారు. సహనం మరియు సహజీవనం మంత్రిగా గౌరవనీయులైన షేక్ నహ్యాన్ బిన్ ముబారక్ అల్ నహ్యాన్ గౌరవప్రదమైన ప్రోత్సాహంతో, IIFA అవార్డులు అబుదాబిలోని యాస్ ద్వీపంలో 2024 సెప్టెంబర్ 27 నుండి 29వ తేదీ వరకు ఐకానిక్ ఎతిహాద్ అరేనాలో చారిత్రాత్మకమైన మూడవ ప్రదర్శన జరగనుంది. ఈ సంవత్సరం పండుగ, డిపార్ట్మెంట్ ఆఫ్ కల్చర్ మరియు టూరిజం - అబుదాబి మరియు మిరల్ల భాగస్వామ్యంతో, ఐదు దిగ్గజ పరిశ్రమల నుండి సినిమాటిక్ చిహ్నాలను ఒకచోట చేర్చి, ఇప్పటి వరకు భారతీయ సినిమా యొక్క గొప్ప వేడుకగా ఇది నిలుస్తుంది.

## ప్రత్యేక ధరల్లో క్యూజె మోటర్ & మోటో మోరిని




హైదరాబాద్, సెప్టెంబర్ 23, 2024: భారతదేశపు ప్రముఖ సూపర్ బైక్స్ బ్రాండ్స్ ఒకటైన ఆదీశ్వర్ ఆటో రైడ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ రాబోయే పండగ సీజన్ సందర్భంగా ప్రఖ్యాత క్యూజె మోటర్, మోటో మోరిని మోడల్స్పై ప్రత్యేక ఆఫర్స్ అందిస్తోంది. ప్రీమియం మోటర్ సైక్లింగ్ మరింత అందుబాటులోకి తెచ్చేందుకు, వేడుకలను స్టైల్గానే కాదు డబ్బు ఆదా చేసుకునేలా ఉత్సాహవంతుల కోసం ఈ ఆకర్షణీయ డీల్స్ను ఆరీ ప్రకటించింది.ఆకర్షణీయ ధరల్లో అందుబాటులో ఉన్న క్యూజే మోటర్ క్లాసిక్ ఎస్ఆర్సి సిరీస్ రెట్రో-ఇన్స్పైర్డ్ మోటర్సైకిల్స్ మీ పండగ వేడుకలకు సరైన జోడిగా నిలుస్తాయి. వింటేజ్ ఆకర్షణ, ఆధునిక పనితీరు కలగలిసిన క్యూజె మోటర్ రేంజ్ ఇప్పుడు కాదనలేని ధరల్లో లభిస్తున్నాయి: ఎస్ఆర్సి 250: అసలు ధర ?1.79 లక్షలులి, ఇప్పుడు లభిస్తున్న ధర రూ1.49 లక్షలు రూ30,000 లాభం! ఎస్ఆర్సి 500: ఇప్పుడు లభిస్తున్న ధర రూ 1.99 లక్షలు, రూ 40,000 వరకు కస్టమర్లు ఆదా చేసుకోవచ్చు.

## యమహా ఆన్సర్ బ్యాక్ ఫీచర్ స్ట్రీట్ ర్యాలీ



చెన్నై 4: ఇండియా యమహా మోటార్ దాని 'ది కాల్ ఆఫ్ ది బ్లూ' బ్రాండ్ ప్రచారానికి అనుగుణంగా, రే జెడ్ఆర్ స్ట్రీట్ ర్యాలీని ప్రారంభించింది, ఇందులో 'ఆన్సర్ బ్యాక్' ఫంక్షన్ మరియు లెడ్ డేటైమ్ రన్నింగ్ లైట్ ఉన్నాయి. రే జెడ్ఆర్ స్ట్రీట్ ర్యాలీ దాని ఆర్మర్డ్ ఎనర్జీ మరియు మోటార్సైకిల్ లాంటి డిజైన్తో స్పోర్టి ఇంటర్నేషనల్ డిజైన్ మరియు ఇన్నోవేషన్ స్ఫూర్తిని కలిగి ఉంది. ప్రీమియం స్కూటర్ మోడల్ యమహా యొక్క పోర్ట్ఫోలియోకి ఒక శక్తివంతమైన జోడింపు, ఇది ఇప్పుడు సరికొత్త సైబర్ గ్రీన్ కలర్తో పాటు ఇప్పటికే ఉన్న కలర్ ఆప్షన్లతో అందుబాటులో ఉంది (బ్లూ స్క్వేర్ షోరూమ్లలో మాత్రమే) ధరలో అందుబాటులో ఉంటుంది. రూ. 98,130 (ఎక్స్-షోరూమ్, ఢిల్లీ). లాంచ్ గురించి వ్యాఖ్యానిస్తూ, యమహా మోటార్ ఇండియా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ . ఈషిన్ చిహానా మాట్లాడుతూ, "రేజెడ్ఆర్ స్ట్రీట్ ర్యాలీ యొక్క అప్గ్రేడ్ వెర్షన్ను విడుదల చేయడం పట్ల యమహా సంతోషిస్తున్నది, ఇది మోటారుసైకిల్ లాంటి కఠినమైన మరియు-అవసరమైన యువ సాహసికుల కోసం పరిపూర్ణమైన స్కూటర్. స్కూటర్ యొక్క యుటిలిటీతో స్పోర్టి డిజైన్. ద్విచక్ర వాహనం గ్లోబల్ ప్రొడక్షన్ స్టాండర్డ్స్తో అత్యుత్తమ నాణ్యతను కలిగి ఉంటుంది, ఇది మృదువైన మరియు ఉత్సాహభరితమైన ప్రయాణాన్ని అందిస్తుంది. రే జెడ్ఆర్ స్ట్రీట్ ర్యాలీలోని తాజా మెరుగుదలలు యమహా ఆవిష్కరణ మరియు శ్రేష్ఠత పట్ల అంకితభావాన్ని ప్రదర్శిస్తాయి మరియు అదే సమయంలో, మా లక్ష్య ప్రేక్షకులకు రైడింగ్ అనుభవం పరంగా మార్కెట్ ప్రమాణాన్ని పునర్నిర్వచించాయ న్నారు.

### టాటా మోటార్స్‌తో అధికారిక
## ఆటో మొబైల్ భాగస్వామిగా జంషెడ్పూర్ ఎఫ్‌సి




జంషెడ్పూర్ : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, ఇండియన్ సూపర్ లీగ్ తదుపరి మూడు ఎడిషన్లకు అధికారిక ఆటోమొబైల్ భాగస్వామిగా భారతదేశపు ప్రీమియర్ ఫుట్బాల్ క్లబ్లలో ఒకటైన జంషెడ్పూర్ ఎఫ్సి తో అనుబంధాన్ని ప్రకటించింది. ఈ రాబోయే సీజన్లలో, జంషెడ్పూర్ FC టాటా మోటార్స్ ఇంట్రా రేంజ్ పిక్-అప్లను ప్రోత్సహిస్తుంది, అధిక లోడ్ మోసే సామర్థ్యం మరియు మెరుగైన డ్రైవింగ్ కోసం వెతుకుతున్న కస్టమర్ల అవసరాలకు సరిగ్గా సరిపోయేలా రూపొందించబడింది. ఈ ప్రకటనపై , టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, శుభ్రాంశు సింగ్ మాట్లాడుతూ, "ఫుట్బాల్ కేవలం ఒక క్రీడ కంటే ఎక్కువ, ఇది ప్రజలను ఒకచోటకు చేర్చుతుంది. జంషెడ్పూర్ టాటా గ్రూప్ యొక్క ప్రతిష్టాత్మకమైన హోమ్ గ్రౌండ్ కాబట్టి, మేము సంతోషంగా ఉన్నాము. జంషెడ్పూర్ ఎఫ్సితో అనుబంధం - టాటా మోటార్స్ మరియు జంషెడ్పూర్ ఎఫ్సిల మధ్య ఈ భాగస్వామ్యం సహజంగా సరిపోతుంది, ఎందుకంటే రెండు సంస్థలు 'హర్ దిన్ జీతాయే' లేదా 'విన్ ఎవ్రీడే' స్ఫూర్తిని సూచిస్తాయి జంషెడ్పూర్ ఎఫ్సి మైదానంలో విజయం కోసం ప్రయత్నిస్తుంది, మా కస్టమర్లు వారి వ్యాపారాలలో రోజువారీ విజయాలు సాధించడంలో సహాయపడటానికి, నిరంతరాయంగా కార్యకలాపాలు మరియు అధిక లాభాలు పొందేందుకు మా టాటా ఇంట్రా రూపొందించబడింది ఎక్సలెన్స్ సాధనను జరుపుకునే విజయవంతమైన సహకారం కోసం ఎదురుచూస్తున్నాను." అన్నారు.


జంషెడ్పూర్ : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహన తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, ఇండియన్ సూపర్ లీగ్ తదుపరి మూడు ఎడిషన్లకు అధికారిక ఆటోమొబైల్ భాగస్వామిగా భారతదేశపు ప్రీమియర్ ఫుట్బాల్ క్లబ్లలో ఒకటైన జంషెడ్పూర్ ఎఫ్సి తో అనుబంధాన్ని ప్రకటించింది. ఈ రాబోయే సీజన్లలో, జంషెడ్పూర్ FC టాటా మోటార్స్ ఇంట్రా రేంజ్ పిక్-అప్లను ప్రోత్సహిస్తుంది, అధిక లోడ్ మోసే సామర్థ్యం మరియు మెరుగైన డ్రైవింగ్ కోసం వెతుకుతున్న కస్టమర్ల అవసరాలకు సరిగ్గా సరిపోయేలా రూపొందించబడింది. ఈ ప్రకటనపై , టాటా మోటార్స్ కమర్షియల్ వెహికల్స్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్, శుభ్రాంశు సింగ్ మాట్లాడుతూ, "ఫుట్బాల్ కేవలం ఒక క్రీడ కంటే ఎక్కువ, ఇది ప్రజలను ఒకచోటకు చేర్చుతుంది. జంషెడ్పూర్ టాటా గ్రూప్ యొక్క ప్రతిష్టాత్మకమైన హోమ్ గ్రౌండ్ కాబట్టి, మేము సంతోషంగా ఉన్నాము. జంషెడ్పూర్ ఎఫ్సితో అనుబంధం - టాటా మోటార్స్ మరియు జంషెడ్పూర్ ఎఫ్సిల మధ్య ఈ భాగస్వామ్యం సహజంగా సరిపోతుంది, ఎందుకంటే రెండు సంస్థలు 'హర్ దిన్ జీతాయే' లేదా 'విన్ ఎవ్రీడే' స్ఫూర్తిని సూచిస్తాయి జంషెడ్పూర్ ఎఫ్సి మైదానంలో విజయం కోసం ప్రయత్నిస్తుంది, మా కస్టమర్లు వారి వ్యాపారాలలో రోజువారీ విజయాలు సాధించడంలో సహాయపడటానికి, నిరంతరాయంగా కార్యకలాపాలు మరియు అధిక లాభాలు పొందేందుకు మా టాటా ఇంట్రా రూపొందించబడింది ఎక్సలెన్స్ సాధనను జరుపుకునే విజయవంతమైన సహకారం కోసం ఎదురుచూస్తున్నాను." అన్నారు.


## ఎయుఎస్ఎఫ్‌బితో నివాబుపా భాగస్వామ్యం

ముంబై : ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ , భారతదేశంలోని అతిపెద్ద స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్,ఎయు ఎస్ఎఫ్బి కస్టమర్లకు ఆరోగ్య బీమా ఉత్పత్తులను అందించడంలో భాగంగా నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ("నివా బుపా")తో భాగస్వామ్యాన్ని ప్రకటించింది. ఫిన్కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ (ఇప్పుడు ఎయు ఎస్ఎఫ్బితో విలీనం చేయబడింది)తో నివా బుపా యొక్క ప్రస్తుత సంబంధాన్ని పెంపొందిస్తూ, ఈ భాగస్వామ్యం రిఫ్రెష్ చేయబడిన వ్యాపార ప్రతిపాదనను ప్రవేశపెడుతుంది, ఇది బ్యాంక్ కస్టమర్ ఆఫర్లను మరింత మెరుగుపరుస్తుంది. ఈ భాగస్వామ్యం ద్వారా, ఎయు ఎస్ఎఫ్బి ఇప్పటికే ఉన్న కస్టమర్లు, మునుపటిఫిన్కేర్ ఎస్ఎఫ్బి బ్రాంచ్లతో సహా, ఇప్పుడు 2,414 టచ్పాయింట్లలో ఆరోగ్యం, వ్యక్తిగత ప్రమాదాలు మరియు క్లిష్టమైన అనారోగ్య ప్రణాళికలను కలిగి ఉన్న నివా బుపా యొక్క విస్తృతమైన రిటైల్ మరియు సమూహ ఆరోగ్య బీమా ఉత్పత్తులు అందుబాటులో ఉంటాయి. భారతదేశం. సాంకేతికత మరియు సేవా మాధ్యమాల ద్వారా సరసమైన మరియు పారదర్శక విలువ ప్రతిపాదనను రూపొందించడానికి ఎయు ఎస్ఎఫ్బిని ప్రారంభించడాన్ని ఈ భాగస్వామ్యం లక్ష్యంగా పెట్టుకుంది. 22 రాష్ట్రాలు మరియు 4 కేంద్రపాలిత ప్రాంతాలలో నివా బుపా యొక్క 210 భౌతిక శాఖల నెట్వర్క్, భారతదేశం అంతటా ఎయు ఎస్ఎఫ్బి పంపిణీ పరిధితో పాటు, వ్యక్తిగతీకరించిన మరియు కస్టమర్-ఫస్ట్ ఆరోగ్య బీమా పరిష్కారాలను అందించడానికి ఈ రెండు సంస్థలు సహకరిస్తాయి. నివా బుపా హెల్త్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎండి-సిఈఓ కృష్ణన్ రామచంద్రన్, మాట్లాడుతూ, "2047 నాటికి అందరికీ బీమా' అనే విజన్ని సాకారం చేయడానికి, మేము పంపిణీపై దృష్టి పెట్టడం మరియు, దేశంలోని ప్రతి వ్యక్తికి చేరువయ్యేలా చూసుకోవాలి. ఏయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్తో మా భాగస్వామ్యం మా పంపిణీ పరిధిని విస్తరించడంతో పాటు వారి కస్టమర్ బేస్కు సమగ్ర ఆరోగ్య బీమా పరిష్కారాలను అందించడంలో మాకు సహాయపడుతుందన్నారు.

## ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ రిపోర్ట్ 2024




దేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఇన్ఫ్లుయెన్సర్ ప్లాట్ఫారమ్లలో ఒకటైన ఇన్ఫ్లుయెన్సర్.ఇన్ ద్వారా ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ఇండస్ట్రీకి సంబంధించిన ఖచ్చితమైన నివేదిక ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ రిపోర్ట్ 202 విడుదల చేయబడింది. ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ ఇండస్ట్రీ నివేదికను ప్రతి సంవత్సరం విడుదల చేస్తుంది మరియు ఇది నివేదిక యొక్క నాల్గవ ఎడిషన్ ఇది ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ రిపోర్ట్ ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ మరియు దాని ట్రెండ్లపై అంతర్దృష్టులను అందించే పరిశ్రమపై సమగ్ర రూపాన్ని అందిస్తుంది. 2024కి సంబంధించిన నివేదిక 100కు పైగా బ్రాండ్ల సర్వేపై రూపొందించబడింది మరియు 500 కంటే ఎక్కువ మంది క్రియేటర్లు %ఽ% ఇన్ఫ్లుయెన్సర్ల నుండి వచ్చిన ప్రతిస్పందనలు ఇన్ఫ్లుయెన్సర్ మార్కెటింగ్ను విజయవంతం చేసి, ఇన్ఫ్లుయెన్సర్ పరిశ్రమల భవిష్యత్తుపై అంతర్దృష్టులను అందిస్తుంది. సోషల్ బీట్ మరియు ఇన్ఫ్లుయెన్సర్.ఇన్ సహ వ్యవస్థాపకుడు సునీల్ చావ్లా మాట్లాడుతూ, "ప్లాట్ఫారమ్ అల్గారిథమ్లకు పెట్టుబడి కొలమానం తిరిగి రావడం నుండి సవాళ్లు కొనసాగుతున్నాయి, వృద్ధి అవకాశాలు విస్తృతంగా ఉన్నాయి. మైక్రో-ఇన్ఫ్లుయెన్సర్ల పెరుగుదల వంటి ధోరణులను స్వీకరించడం ద్వారా, ఇన్స్టాగ్రామ్ ఆధిపత్య ప్లాట్ఫారమ్లను ప్రభావితం చేయడం ద్వారా , య్యూట్యూబ్మరియు లింక్డ్ఇన్ మరియు ఇన్ఫ్లుయెన్సర్ అనలిటిక్ టూల్స్ను సమర్థవంతంగా ఉపయోగించడం, బ్రాండ్లు మరియు క్రియేటర్లు ఎప్పటికప్పుడు అభివృద్ధి చెందుతున్న ఈ మార్కెటింగ్ ల్యాండ్స్కేప్లో వృద్ధి చెందడం కొనసాగించవచ్చు, మేము భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని, కీలకమైనది అనుకూలమైనది, వినూత్నమైనది మరియు పెరుగుతున్న విలువలకు అనుగుణంగా ఉంటుందన్నారు.

## ఎస్బిఐ 'ఏక్ పెడ్ మా కే నామ్' ప్రారంభోత్సవం



హైదరాబాద్ : దేశంలోని అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ప్రభావవంతమైన కార్యక్రమాల శ్రేణి ద్వారా సమాజ సంక్షేమం మరియు పర్యావరణ సుస్థిరత పట్ల తన నిబద్ధతను బలోపేతం చేస్తూనే ఉంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా చైర్మన్ సిఎస్. సెట్టీ, హైదరాబాద్ను సందర్శించి, అట్టడుగు వర్గాలకు బ్యాంక్ యొక్క సహాయాన్ని పునరుద్ఘాటిస్తూ గణనీయమైన విరాళాల ద్వారా దృష్టిలోపం ఉన్న వ్యక్తుల కోసం ఎన్జిఓ దేవ్నార్ ఫౌండేషన్కు మద్దతునిచ్చారు. ఇంకా, 'మదర్ నేచర్' రక్షణ పట్ల బ్యాంక్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తూ, ఎస్బిఐ చెట్ల పెంపకం డ్రైవ్ - 'ఏక్ పెడ్ మా కే నామ్'ను ప్రారంభించింది. అంతేకాకుండా, వెనుకబడిన ప్రజల అభ్యున్నతి కోసం బ్యాంక్ గ్రిట్ను ప్రదర్శిస్తూ, ఎస్బిఐ లేడీస్ క్లబ్ సాయి సేవా సంఘ్కు అవసరమైన వస్తువులను విరాళంగా ఇచ్చింది. ఎస్బిఐ లేడీస్ క్లబ్ "ఏక్ పెడ్ మా కే నామ్" డ్రైవ్ కింద చెట్ల పెంపకం కార్యక్రమాన్ని చేపట్టింది. , ఎస్బిఐ ఎస్బిఐ ఆల్ ఇండియా ఎస్బిఐ లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు శ్రీమతి శ్రీదేవి సూర్య ముఖ్య అతిథిగా పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టి, సాయి సేవా సంఘానికి వాటర్ డిస్పెన్సర్, కుట్టు మిషన్లు, స్టేషనరీ వస్తువులు, పండ్లు, స్నాక్స్, కిరాణా మరియు ఇతర నిత్యావసర వస్తువులను అందజేశారు. , ఎస్బిఐ చైర్మన్ సిఎస్ సెట్టి శ్రీ చేసిన గొప్ప సేవను గుర్తించారు. దేవ్నార్ ఫౌండేషన్కు చెందిన ఎ. సాయిబాబా గౌడ్ మరియు ఎస్బిఐ తమకు మద్దతుగా అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలిపారు. సరైన స్వచ్ఛంద సంస్థను గుర్తించడం మరియు మద్దతు అందించడం సమాజ పురోగతికి దోహదపడినందుకు మాకు అపారమైన సంతృప్తిని ఇస్తుందని ఆయన అన్నారు. ఫైర్ ప్రొటెక్షన్ సిస్టమ్ దృష్టి లోపం ఉన్న వ్యక్తుల భద్రతను మెరుగుపరుస్తుందని, ఇది అగ్ని ప్రమాదాలను సమర్థవంతంగా నిర్వహిస్తుందని మరియు పైకప్పు సోలార్ సిస్టమ్ కార్బన్ పాదముద్రను తగ్గించడంలో సహాయపడుతుందని, పర్యావరణ స్థిరత్వానికి దోహదపడుతుందని ఆయన అన్నారు.

## ఎంఎస్ఎంఈల వృద్ధికి యస్ బ్యాంక్ దన్ను




భారత్లో ఆరో అతి పెద్ద ప్రైవేట్ రంగ బ్యాంక్ మరియు ఎంఎస్ఎంఈ బ్యాంకింగ్లో అగ్రగాముల్లో ఒకటైన యస్ బ్యాంక్, దక్షిణ భారతదేశంలోని సూక్ష్మ, చిన్న, మరియు మధ్యతరహా సంస్థల (ఎంఎస్ఎంఈ) వృద్ధి, నవీకరణకు తోడ్పాటు అందించడంలో కీలక పాత్ర పోషిస్తోంది. 5 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యాన్ని సాధించే దిశగా పురోగమిస్తున్న భారత్కు ఆర్థికంగా ఊతమివ్వడంలో ఈ ప్రాంత ఎంఎస్ఎంఈలు, ముఖ్యంగా తమిళనాడు, కర్ణాటక, కేరళ వంటి రాష్ట్రాలకు చెందినవి ముందు వరుసలో ఉంటున్నాయి. దేశ జీడీపీకి గణనీయంగా ఊతమందిస్తున్నాయి. దక్షిణాది ఎంఎస్ఎంఈల నవీకరణకు దన్నుగా నిలవడంలో నిబద్ధత గల యస్ బ్యాంక్ విస్తృతమైన డిజిటల్ బ్యాంకింగ్ సొల్యూషన్స్ను అందిస్తోంది. ఎంఎస్ఎంఈలకు అవసరమైన వర్కింగ్ క్యాపిటల్ రుణాలు, ట్రేడ్ ఫైనాన్స్ సొల్యూషన్స్, రిస్క్ మేనేజ్మెంట్ సాధనాలను యస్ ఎంఎస్ఎంఈ ఆన్లైన్ ప్లాట్ఫాం సులభతరంగా అందిస్తోంది. గ్లోబల్ ట్రేడ్ లావాదేవీలు నిర్వహిస్తున్న ఎంఎస్ఎంఈలకు ఈ ప్లాట్ఫాం కీలకంగా ఉంటోంది. ఎక్స్పోర్ట్ ఫైనాన్సింగ్కు నిరాటంకమైన యాక్సెస్ పొందేందుకు, కరెన్సీ రిస్కులను అధిగమించేందుకు, అంతర్జాతీయ లావాదేవీలను నిర్వహించుకునేందుకు సహాయకరంగా ఉంటోంది. ఐటీ, తయారీ వంటి రంగాల్లో దక్షిణ భారత పరిశ్రమల నేతృత్వ సామర్థ్యాలను గుర్తించి, అవి అంతర్జాతీయంగా పోటీపడేలా తోడ్పడేందుకు యస్ బ్యాంక్, వాటికి అనుకూలమైన ఆర్థిక సాధనాలు అందిస్తోంది. కీలకమైన అంతర్జాతీయ టెక్ హబ్లుగా పేరొందిన బెంగళూరు మరియు చెన్నైలోని ఎంఎస్ఎంఈలు, యస్ బ్యాంక్ అందించే వర్కింగ్ క్యాపిటల్ సొల్యూషన్స్, వెండార్ ఫైనాన్సింగ్, మరియు టెక్నాలజీ వినియోగ రుణాలు మొదలైన వాటి నుంచి ప్రయోజనం పొందుతున్నాయి. నిర్దిష్ట రంగాలకు సంబంధించి కార్యకలాపాలను విస్తరించడం, సప్లై చెయిన్ సంక్లిష్టతలు వంటి సవాళ్లపై దృష్టి పెడుతూనే అధునాతన ఆవిష్కరణలు చేయడంలో ఎంఎస్ఎంఈలకు ఈ సాధనాలు సహాయకరంగా ఉంటున్నాయి.

### హిందుస్థాన్ జింక్ & ఇండియాస్ ఫస్ట్ ఆల్ ఉమెన్ మైన్ రెస్క్యూ టీమ్‌కు
## ఇంటర్నేషనల్ మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్‌లో 2వ స్థానం



భారతదేశం మరియు హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ కోసం ఒక చారిత్రాత్మక విజయంలో, ప్రపంచంలోని రెండవ అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ జింక్ ఉత్పత్తిదారు, కంపెనీ యొక్క మొదటి ఆల్-విమెన్ మైన్ రెస్క్యూ టీమ్ మహిళల టాస్ఫోర్స్ విభాగంలో రెండవ స్థానాన్ని సంపాదించిందని ప్రకటించింది. 13దఇంటర్నేషనల్ మైన్స్ రెస్క్యూ కాంపిటీషన్. ఇంటర్నేషనల్ మైన్స్ రెస్క్యూ బాడీ మార్గదర్శకత్వంలో కొలంబియా నేషనల్ మైనింగ్ ఏజెన్సీ నిర్వహించింది, ఈ సంవత్సరం పోటీలో ఎనిమిది దేశాల నుండి 20 జట్లు పాల్గొన్నాయి. ముఖ్యంగా, ఈ ప్రతిష్టాత్మక వేదికపై మొత్తం మహిళల జట్టు భారతదేశానికి ప్రాతినిధ్యం వహించడం ఇదే మొదటిసారి. హిందుస్థాన్ జింక్ లిమిటెడ్ సీఈఓ అరుణ్ మిశ్రా ఈ ఘనతపై హర్షం వ్యక్తం చేస్తూ, "మైనింగ్లో మన మహిళలు నిజంగా అపూర్వమైన విజయాన్ని సాధించారు. గ్లోబల్ మైనింగ్ రంగంలో మన దేశాన్ని ఉన్నత స్థాయికి చేర్చి, భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి అంతర్జాతీయ గుర్తింపును సంపాదించిన మొట్టమొదటి మహిళా జట్టు ఇదే. లింగ-తటస్థ వాతావరణంలో వివిధ దేశాల నుండి 20 కి పైగా జట్లతో పోటీపడుతున్న ఈ అద్భుతమైన మహిళలు ప్రపంచ వేదికపై భారతదేశం గర్వపడేలా చేశారు. స్త్రీలు పురుషులతో సమానంగా సమర్థులని, వారి దృఢసంకల్పం, దృఢసంకల్పం మరియు శక్తితో మెరుస్తూ ఉంటారని అన్నారు.

### 17వ గ్లోబల్ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ లో
## విజేతగా పేరూరి లక్ష్మీ సహస్ర




బెంగళూరు : ప్రతిష్ఠాత్మకమైన 17వ టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్ గ్లోబల్లో ఉత్తమ ఫైనలిస్టులలో ఒకరిగా ఎంపికైనందుకు, ఆంధ్రప్రదేశ్లోని విశాఖపట్నంకు చెందిన యువ కళాకారిణి శ్రీమతి పేరూరి లక్ష్మీ సహస్రను టయోటా కిర్లోస్కర్ మోటార్ ఇటీవల సత్కరించింది. పోటీ. "టయోటా'స్ మెమరీ కార్" పేరుతో ఆమె రూపొందించిన ఊహాత్మక సృష్టి, 90 దేశాలు మరియు ప్రాంతాలలో 712,845 ఎంట్రీల యొక్క విశేషమైన పూల్ నుండి టాప్ 26 ప్రపంచ ఫైనలిస్ట్లలో ఆమె స్థానాన్ని సంపాదించుకుంది. 12-15 ఏళ్ల విభాగంలో ఆమె సాధించిన అత్యుత్తమ విజయానికి గుర్తింపుగా, ఆమెకు 3,000 అమెరికన్ డాలర్లు బహుమతి లభించింది. 15 ఏళ్లు మరియు అంతకంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలకు ఈ పోటీని మూడు విభాగాలుగా విభజించారు: 7, 8%-%11 మరియు 12%-%15 ఏళ్లలోపు. ఈ సంవత్సరం, ప్రపంచవ్యాప్తంగా 26 మంది విజేతలు ఎంపికయ్యారు, వీరిలో గ్రాండ్ ప్రైజ్ గ్రహీతలు మరియు ఉత్తమ ఫైనలిస్టులు శ్రీమతి పేరూరి లక్ష్మీ సహస్ర వంటి వారు ఆమె వినూత్న దృష్టికి ప్రత్యేకంగా నిలిచారు. పేరూరి లక్ష్మీ సహస్ర మాట్లాడుతూ , "నేను టయోటా డ్రీమ్ కార్ ఆర్ట్ కాంటెస్ట్లో గ్లోబల్ ఫైనలిస్ట్లో ఒకరిగా గుర్తించబడినందుకు చాలా గౌరవంగా మరియు సంతోషిస్తున్నాను. ఈ పోటీలో పాల్గొనడం నిజంగా బహుమతినిచ్చే అనుభవంగా ఉంది, ఇది నా ఊహకు కొత్త లోతును చేరుకోవడానికి వీలు కల్పిస్తుంది మరియు భవిష్యత్తులోని కార్లు ప్రపంచాన్ని ఎలా మార్చగలవో ఊహించాను. నా కలల కారు, టయోటా యొక్క మెమరీ కార్, సాంకేతికత అనేది చలనశీలతకు సాధనంగా మాత్రమే కాకుండా జ్ఞాపకాలను భద్రపరచడంలో మరియు వ్యక్తులను అర్థవంతమైన మార్గాల్లో కనెక్ట్ చేయడంలో సహాయపడే ఆలోచనతో ప్రేరణ పొందింది. మా సృజనాత్మకతను వ్యక్తీకరిం చడానికి నాలాంటి యువకులకు ఇంత అద్భుతమైన వేదికను అందించినందుకు టయోటాకు నేను చాలా కృతజ్ఞతలు తెలుపు తున్నాను మరియు ఇది ఇతర పిల్లలను వారి ఆలోచనలను విశ్వసించేలా మరియు వారి కలలను అనుసరించేలా ప్రోత్సహిస్తుందని నేను ఆశిస్తున్నాను అని అన్నారు.

## హెచ్‌సిఎల్ ఫౌండేషన్ చొరవతో కోస్తా క్లీన్‌అప్ డే




నోయిడా - అంతర్జాతీయ కోస్తా పరిశుభ్రతా దినోత్సవం 2023 సందర్భంగా హెచ్సిఎల్ టెక్ కార్పొరేట్ సామాజిక బాధ్యత ఎజెండాను అందించే హెచ్సిఎల్ ఫౌండేషన్ పెద్ద ఎత్తున, కమ్యూనిటీచే ప్రోత్సాహించబడిన కోస్తాను పరిశుభ్రం చేసే కాంపైన్ ను చేపట్టింది. ఈ చొరవ ఆరు రాష్ట్రాలలో %-%ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, కేరళ, పశ్చిమ బెంగాల్ మరియు కర్ణాటకలలో చేపట్టబడింది. భారతదేశపు కోస్తా మరియు సముద్ర వాతావరణాలను కాపాడి మరియు సంరక్షించే సహకారంలో పాల్గొనడానికి వేలాదిమంది వలంటీర్లను సమీకరించింది, వారు వివిధ ప్రదేశాలలో 18,485 కిలోల వ్యర్థాలను సేకరించారు. అంతర్జాతీయ కోస్తా ప్రాంతం పరిశుభ్రతా దినోత్సవాన్ని అంతర్జాతీయంగా సెప్టెంబర్ మూడవ శనివారం అనుసరిస్తునారు. కాలుష్యం మరియు అవశేషాల నుండి సముద్ర ఆవరణ వ్యవస్థలను కాపాడటానికి ఇది సమాజాలను ఒక చోట చేరుస్తోంది. "మన కోస్తా తీరాలను సంరక్షించడం అనేది కేవలం బాధ్యత కాదు, అది భాగస్వామ్య నిబద్ధత. ఒక రోజుకు మించి కొనసాగే ఈ కమ్యూనిటీచే ప్రోత్సహించబడిన డ్రైవ్ ద్వారా, హెచ్సిఎల్ ఫౌండేషన్ సముద్ర మరియు కోస్తా సంరక్షణ కోసం శాశ్వతమైన ఉద్యమాన్ని కల్పించాలని లక్ష్యంతో ఉంది. పౌరుల్లో చైతన్యం వ్యాప్తి చేయడం, మన పర్యావరణాన్ని రక్షించడానికి తోడ్పడటానికి వారిని ప్రోత్సహించడం మరియు భావి తరాల వారి కోసం మన సహజమైన వనరులను సంరక్షించడమే మా ఉద్దేశ్యం," అని డాక్టర్. నిధి పంధీర్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ సిఎస్ఆర్ హెచ్సిఎల్ ఫౌండేషన్ అన్నారు.

### ఏసిసి ఇండియాకు
## "ట్విన్ టవర్స్ డిఎక్స్‌పి" నిర్మాణ బాధ్యతలు



న్యూఢిల్లీ : ఉత్తర భారతదేశంలోని రియల్టీ ప్రాజెక్టపై దృష్టి సారించిన గురుగ్రామ్కు చెందిన రియల్ ఎస్టేట్ డెవలపర్, సిగ్నేచర్ గ్లోబల్, తమ అన్ని టవర్లు, బేస్మెంట్లు మరియు ద్వారకా ఎక్స్ప్రెస్వే వెంట సెక్టార్ 84, గురుగ్రామ్, హర్యానాలో దాని రెసిడెన్షియల్ గ్రూప్ హౌసింగ్ ప్రాజెక్ట్ కోసం భవనాలు కోసం సివిల్, స్ట్రక్చర్ మరియు పార్ట్ ఎంఈపి పనుల కోసం ఏసిసి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ను నియమించింది. సెప్టెంబర్ 12, 2024 నాటి ఎల్ఓఐ మొత్తం కాంట్రాక్ట్ విలువ రూ. 320 కోట్లుగా నిర్ణయించింది. పని ప్రారంభించిన తేదీ నుండి 27 నెలలు లో పూర్తి కావలసి ఉంటుంది మరియు పనిని పూర్తిగా అప్పగించటానికి 3 నెలల వరకు అదనపు సమయం ఉంటుంది. సిగ్నేచర్ గ్లోబల్ వైస్ చైర్మన్ లలిత్ అగర్వాల్ మాట్లాడుతూ "మేము పూర్తి చేయబోతున్న అత్యుత్తమ ప్రాజెక్టలో ఇది ఒకటి మరియు మా పోర్ట్ఫోలియోలో మకుటాయమానంగా ఉంటుంది. ఇది నాలుగున్నర ఎకరాల విస్తీర్ణంలో ఉండటం తో పాటుగా ఈ ప్రాంతంలోనే అత్యంత ఎత్తైనది . అరేబియన్ కన్స్ట్రక్షన్ కంపెనీ, వారి భారతీయ అనుబంధ సంస్థ ఏసిసి ఇండియా తమ నిరూపితమైన నైపుణ్యాన్ని ప్రాజెక్ట్ లో ప్రదర్శిస్తుంది" అని అన్నారు.

## యాక్సిస్ ఫైనాన్స్ సీఈఓగా సాయి గిరిధర్



ముంబై : భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలలో ఒకటైన యాక్సిస్ ఫైనాన్స్ లిమిటెడ్ , రెగ్యులేటరీ అనుమతులకు లోబడి సాయి గిరిధర్ను మేనేజింగ్ డైరెక్టర్ %ఽ% సిఈఓ గా నియమించింది. యాక్సిస్ ఫైనాన్స్ ఎండి సిఈఓగా పనిచేసిన బిపిన్ సరాఫ్, 2003లో యాక్సిస్ బ్యాంక్తో తన కెరీర్ను ప్రారంభించి, 2013లో యాక్సిస్ ఫైనాన్స్ టీమ్కు నాయకత్వం వహించే బాధ్యతను అప్పగించారు. యాక్సిస్ ఫైనాన్స్ టీమ్ను విజయవంతంగా నడిపించిన తర్వాత, అతను తిరిగి యాక్సిస్ బ్యాంక్కు వెళ్లనున్నారు. భారత్ బ్యాంకింగ్కు నాయకత్వం వహిస్తుంది. రెగ్యులేటర్ ఆమోదం తర్వాత, బిపిన్ సరాఫ్ యొక్క బదిలీ బ్యాంక్కు అమలు చేయబడుతుంది.సాయి గిరిధర్ బ్యాంకింగ్ డొమైన్లో 28 సంవత్సరాల అనుభవాన్ని కలిగి ఉన్నారు మరియు వివిధ ప్రముఖ ప్రైవేట్ రంగ బ్యాంకులలో నాయకత్వ పాత్రలను నిర్వహించారు. అతని మునుపటి అన్ని పాత్రలలో, అతను వ్యాపారాలు, ఉత్పత్తులు మరియు ఫంక్షన్ల కోసం వ్యూహాన్ని రూపొందించడంలో మరియు అమలు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. అతను ఎండ్-టు-ఎండ్ %ఋడా% నిర్వహణలో గణనీయమైన అనుభవాన్ని కలిగి ఉన్నాడు మరియు వినియోగదారు రుణ వ్యాపారాలలో ఉత్పత్తి వర్గాలకు వృద్ధిని అందించాడు. వినియోగదారు రిస్క్ మేనేజ్మెంట్, డెట్ మేనేజ్మెంట్ వంటి విధులను రూపొందించడంలో అతను కీలక పాత్ర పోషించాడు మరియు అధిక స్థాయి వ్యాపార సామర్థ్యాలు మరియు కస్టమర్ సెంట్రిసిటీని నిర్ధారించడానికి ఆవిష్కరణ, డిజిటలైజేషన్ మరియు సాంకేతికత వైపు చొరవ చూపాడు.

### కాల్ హెల్త్‌తో ట్రై-పార్టీ టై-అప్ను
## ప్రకటించిన హెచ్‌డిఎఫ్‌సి లైఫ్

HDFC Life
Sar utha ke jiyo!

ముంబై : భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన హెచ్డిఎఫ్సి లైఫ్, ప్రముఖ భారతీయ రోగనిర్ధారణ సంస్థ మెట్రోపోలిస్ హెల్త్కేర్ లిమిటెడ్ మరియు ఇంటిగ్రేటెడ్ హెల్త్కేర్ ప్లాట్ఫారమ్ కాల్హెల్త్తో వరుసగా బెస్పోక్ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ సహకారం హెచ్డిఎఫ్సి లైఫ్ పాలసీల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశాలను దేశవ్యాప్తంగా మెట్రోపోలిస్ ల్యాబ్లలో వైద్య పరీక్షలు చేయించుకోవడానికి వీలు కల్పిస్తుంది, ఇది అతుకులు మరియు సౌకర్యవంతమైన అనుభవాన్ని అందిస్తుంది. ఈ ఒప్పందం ప్రకారం, వ్యక్తులు తమ ఇంటికి సమీపంలో ఉన్న మెట్రోపాలిస్ ల్యాబ్ను సందర్శించడానికి ఎంచుకోవచ్చు లేదా హోమ్ విజిట్ ఎంపిక కోసం వెళ్లవచ్చు, ఇది వినియోగదారులందరికీ సౌలభ్యం మరియు సౌలభ్యాన్ని అందిస్తుంది. ఈ ప్రక్రియ కోసం అపాయింట్మెంట్ బుకింగ్ మరియు సర్వీసింగ్ కాల్హెల్త్ యొక్క వినియోగదారు-స్నేహపూర్వక డిజిటల్ ప్లాట్ఫారమ్ ద్వారా సులభతరం చేయబడుతుంది, ఇది పాలసీ దరఖాస్తుదారులకు అవాంతరాలు లేని అనుభవాన్ని అందిస్తుంది. హెచ్డిఎఫ్సి లైఫ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సమీర్ యోగీశ్వర్ మాట్లాడుతూ, "మేము మెట్రోపోలిస్ హెల్త్కేర్ లిమిటెడ్ మరియు కాల్హెల్త్తో భాగస్వామ్యమై అవాంతరాలు లేని ప్రీ-పాలసీ జారీ చెక్-అప్లను అందించడానికి సంతోషిస్తున్నాము. మా పాలసీదారుల కోసం పాలసీ కొనుగోలు, ఆన్-బోర్డింగ్ మరియు సర్వీసింగ్ ప్రక్రియలను సరళీకృతం చేయడం మా నిరంతర ప్రయత్నం. ఈ బెస్పోక్ అమరిక గృహ సందర్శనల సౌలభ్యాన్ని మరియు సులభమైన ల్యాబ్ యాక్సెస్ను అందించడం ద్వారా కస్టమర్ ఆన్-బోర్డింగ్ అనుభవాన్ని మెరుగుపరచడమే కాకుండా మోసపూరిత పద్ధతుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది, సురక్షితమైన మరియు నమ్మదగిన ప్రక్రియను నిర్ధారిస్తుందన్నారు.

## మిస్ యూనివర్స్ ఇండియా విజేత రియా






జైపూర్: మిస్ యూనివర్స్ ఇండియా 2024 విజేతగా గుజరాత్ బ్యూటీ రియా సింఘా ఎంపికైంది. ఈ ఏడాది మెక్సికోలో జరిగే ప్రతిష్టాత్మక మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో భారత్ తరఫున రియా సింఘా పోటీ పడనుంది. రాజస్థాన్లోని జైపూర్ వేదికగా జరిగిన మిస్ యూనివర్స్ ఇండియా 2024 పోటీల్లో 51 మంది సుందరీమణులు పోటీపడ్డారు. చివరకు గుజరాత్ భామ రియా సింఘా మిస్ యూనివర్స్ ఇండియా 2024 కిరీటాన్ని సాధించింది. ఈ పోటీలకు 2015లో మిస్ యూనివర్స్ ఇండియా ఊర్వశీ రౌతేలా న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. విజేతకు తాజ్ మహల్ కిరీటాన్ని అలంకరించారు. ఈ సంవత్సరం భారతదేశం తప్పకుండా మిస్ యూనివర్స్ కిరీటాన్ని గెలుచుకుంటుందని రౌతేలా ఆశాభావం వ్యక్తం చేశారు. ఫలితం ప్రకటించిన తర్వాత రియా భావోద్వేగానికి లోనైంది. 'ఈ రోజు నేను మిస్ యూనివర్స్ ఇండియా 2024 టైటిల్ను గెలుచుకున్నాను, నేను చాలా కృతజ్ఞురాలిని. ఈ స్థాయికి చేరుకోవడానికి నేను చాలా కష్టపడ్డానని పేర్కొంది. మునుపటి విజేతల నుంచి ఎంతో స్ఫూర్తి పొందానని చెప్పుకొచ్చింది. పోటీల్లో 1వ రన్నరప్గా ప్రాంజల్ ప్రియ, 2వ రన్నరప్ గా ఛవీ వెర్గ్ నిలిచారు. సుస్మితా రాయ్ 3వ రన్నరప్గా, రూప్ఫుజానో విసో 4వ స్థానంలో నిలిచింది. సోషల్ మీడియాలో యాక్టివ్గా ఉండే రియాకు ఇన్ స్టాలో 43వేల మందికిపైగా ఫాలోవర్స్ ఉన్నారు. ఈ స్టోర్ ఫ్యాక్టరీ డైరెక్టర్, వ్యవస్థాపకుడైన బ్రిజేష్ సింఘా, రిటా దంపతుల కూతురే రియా. 2020లో దివాస్ మిస్ టీన్ గుజరాత్ టైటిల్ని నెగ్గింది. మిస్ టీన్ యూనివర్స్ 2023లో రియా భారత్ తరఫున ప్రాతినిధ్యం వహించింది. 26 మందితో పోటీపడి టాప్-6లో నిలిచింది. 2023 ఏప్రిల్లో రన్నరప్గా నిలిచింది.

### విశ్వ మానవాళి కోసం

# కలసి పనిచేస్తాం

● విశ్వ మానవాళి కోసం కలసి పనిచేస్తాం ● నియమాల ఆధారిత అంతర్జాతీయ పాలనను గౌరవిస్తాం ● ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడానికి క్వాడ్ కట్టుబడి ఉంది ● టాప్-15 టెక్ కంపెనీల సీఈవోలతో మోడీ భేటీ ● టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాలపై చర్చలు ● గాజా పరిస్థితులపై పాలస్తీనా అధ్యక్షుడి వద్ద మోడీ ఆందోళన ● త్వరగా శాంతిని పునరుద్ధరించాలని కోరిన మోడీ ● నేపాల్ ప్రధాని కేపీ ఓలీ, కువైట్ యువరాజుతోనూ మోడీ ద్వైపాక్షిక చర్చలు




విల్మింగ్టన్: అమెరికాలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పర్యటన బిజీబిజీగా కొనసాగుతోంది. రెండో రోజు పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. న్యూయార్క్లో 'మోదీ అండ్ యూఎస్ ప్రోగ్రెస్ టుగెదర్' కార్యక్రమంలో ప్రధాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడీ మాట్లాడుతూ క్వాడ్ కూటమి ఎవరికీ వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు. నియమాల ఆధారిత అంతర్జాతీయ పాలనకు, ఇతర దేశాల సార్వభౌమత్వాన్ని గౌరవించడానికి మాత్రం ఇది కట్టుబడి ఉంటుందని చెప్పారు. అమెరికాలోని విల్మింగ్టన్లో క్వాడ్ శిఖరాగ్ర సదస్సులో ఆయన ప్రసంగిస్తూ పరోక్షంగా చైనాను ఉద్దేశించి ఈ వ్యాఖ్య చేశారు. "ప్రపంచాన్ని ఉద్రిక్తతలు, సంఘర్షణలు చుట్టుముట్టిన పరిస్థితిలో భాగస్వామ్య ప్రజాస్వామ్య విలువల ఆధారంగా క్వాడ్తో కలిసి పనిచేయడం మొత్తం మానవాళికి చాలా ముఖ్యం. అన్ని అంశాలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలి. ఆరోగ్య భద్రత, అధునాతన సాంకేతికతలు, వాతావరణ మార్పులు, సామర్థ్య పెంపు వంటి రంగాల్లో సమ్మిళిత చొరవలకు మేం అనేక సానుకూల చర్యలు చేపట్టాం" అని మోడీ వివరించారు.

**సహకారం.. తదుపరి అడుగులపై చర్చలు:** కూటమిలో భాగస్వాముల మధ్య సహకారం, భవిష్యత్తులో వేయాల్సిన అడుగులపై సదస్సులో నేతలు సమగ్రంగా చర్చించారు. సముద్రయాన భద్రత, లాజిస్టిక్స్ వ్యవస్థ, మానవతా సాయాన్ని బలోపేతం చేయడం, విపత్తుల సమయంలో పునరావాస చర్యల్లో సహకరించుకోవడంపైనా చర్చించుకున్నారు. ఉత్తర కొరియా పోకడపైనా ప్రస్తావనకు వచ్చింది. త్వరలో పదవీకాలాలు ముగియబోతున్న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిద ఈ కూటమికి అందించిన సేవల్ని నేతలు శ్లాఘించారు. 2025లో క్వాడ్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనుండటం సంతోషకరంగా ఉందని మోదీ చెప్పారు. ఆయన విడివిడిగా జపాన్ ప్రధాని ఫుమియో కిషిద, ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్లతో సమావేశమయ్యారు. మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్లు, రక్షణ, హరిత ఇంధనం సహా మరిన్ని రంగాల్లో పరస్పర సహకారం గురించి చర్చించారు. భారత్-జపాన్ల సంబంధాలు ప్రపంచ శ్రేయస్సుకు తోడ్పడతాయని అన్నారు. ఇండో-పసిఫిక్ ప్రాంత శాంతి, స్థిరత్వం, శ్రేయస్సు కోసం ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర్ణయించారు. న్యూయార్క్ లోని ఓ హోటల్ లో మాసాచుసెట్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ స్కూల్ ఆఫ్ ఇంజినీరింగ్ ఆధ్వర్యంలో టాప్ 15 టెక్ కంపెనీల సీఈఓలతో మోడీ భేటీ అయ్యారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ సీఈవో శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్సెన్ హాంగ్ సహా 15 కంపెనీల సీఈవోలు ఈ రౌండ్టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. భేటీ ఫొటోను మోడీ సోషల్ మీడియాలో 'ఎక్స్' లో పోస్టు చేశారు. ఈ సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ గురించి ప్రత్యేకంగా చర్చించారు. సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ తదితర అంశాల గురించి చర్చించామని తెలిపారు. సాంకేతికత, ఆవిష్కరణలు సహా పలు అంశాలపై చర్చలు జరిపామన్నారు. ఈ రంగాల్లో భారత్ సాధించిన ప్రగతి గురించి మాట్లాడమన్నారు. భారత్ పట్ల అపారమైన ఆశావాదాన్ని చూసినందుకు సంతోషిస్తున్నానని మోడీ అన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, బయోటెక్నాలజీ, సెమీకండక్టర్ టెక్నాలజీలతో సహా అత్యాధునిక రంగాలపై రౌండ్ టేబుల్ దృష్టి సారించినట్లు విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. మూడు రోజుల అమెరికా పర్యటనకు వెళ్లిన మోడీ పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్తో ప్రధాని మోడీ సమావేశమయ్యారు. ఈసందర్భంగా గాజాలో జరుగుతున్న పరిస్థితులపై తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. శాంతి, సుస్థిరతను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు భారత్ ఎల్లప్పుడూ మద్దతు అందిస్తుందని తెలిపారు. అంతకుముందు నేపాల్ ప్రధాని కేపీ శర్మ ఓలీ, కువైట్ యువరాజు షేక్ సబాహ్ ఖలేద్ అల్ అహ్మద్ అల్ ముబారక్ అల్ సబాతోనూ మోదీ ద్వైపాక్షిక చర్చలు జరిపారు.



### ఇది డిజిటల్ ఇండియా విజన్: సుందర్ పిచాయ్

మోడీ భేటీ అనంతరం గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ మాట్లాడుతూ.."భారత్ను మార్చడంపై ప్రధాని మోదీ దృష్టి సారించారు. ఇది డిజిటల్ ఇండియా విజన్. భారత్లోనే తయారీ, డిజైనింగ్ ఉండాలని ఆయన మమ్మల్ని అడిగారు. ఇప్పుడు మా పిక్సెల్ ఫోన్లను భారత్లో తయారుచేయడం గర్వంగా ఉంది. ఏఐతో భారత ప్రజలకు లభించే ప్రయోజనాల గురించి మోదీ ఆలోచిస్తున్నారు. ఈ సరికొత్త సాంకేతికతను విద్య, వైద్యం, వ్యవసాయం వంటి రంగాల్లో ఉపయోగించేలా ఆలోచించేలా ఆయన మాకు సవాలు విసిరారు. భారత్లో ఏఐ మరింత విస్తరించేలా మేం ముందుకువెళ్తున్నాం. మోదీ స్పష్టమైన విజన్తో ఆలోచనలు చేస్తున్నారు" అని పిచాయ్ అన్నారు. గూగుల్ సీఈవో సుందర్ పిచాయ్, అడోబ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంతను నారాయణ్, ఎన్విడియా సీఈవో జెన్సెన్ హాంగ్ సహా 15 కంపెనీల సీఈవోలు ఈ పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోను ప్రధాని మోదీ తన 'ఎక్స్' ఖాతాలో పంచుకున్నారు. సీఈవోలతో ఫలప్రదమైన చర్చలు జరిగాయని, టెక్నాలజీ, ఇన్నోవేషన్ అంశాల గురించి చర్చించామని తెలిపారు. 'మేడ్ బై ఇండియా' గురించి ప్రత్యేకంగా ప్రస్తావించినట్లు వెల్లడించారు.

**మోడీ నిత్య విద్యార్థి: ఎన్విడియా సీఈవో:** ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ అద్భుతమైన నిత్య విద్యార్థి..ఆయనను కలిసిన ప్రతిసారీ, సాంకేతికత గురించి మరింత తెలుసుకోవాలనుకుంటారని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఒక కొత్త పరిశ్రమ అని..తాను భారతదేశంతో లోతైన మార్గంలో భాగస్వామిగా ఉండటానికి ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. మేము భారతదేశంలోని అనేక కంపెనీలు, స్టార్టప్లు, ఐఐటీలతో భాగస్వామ్యం కోసం ఎదురుస్తున్నామని తెలిపారు. ఏఐ నిజంగా కంప్యూటింగ్ను ప్రజాస్వామ్యం చేస్తుంది..అవకాశాలను అందిస్తుంది.. ఇది భారతదేశ శకం.. అద్భుతమైన అవకాశాలను అందిస్తుందని తెలిపారు. అంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలంటూ ప్రపంచ టెక్ సంస్థలకు సూచించారు. భారతదేశం మూడవ అతిపెద్ద స్టార్టప్ ఆర్థిక వ్యవస్థకు నిలయం.. కాబట్టి ఈ కొత్త తరం స్టార్టప్లు అన్నీ ఏఐపై ఆధారపడి ఉంటాయి.. అలా చేయడానికి.. ఏఐ మౌలిక సదుపాయాలను కలిగి ఉండాలి.. భారత్ లో ఇవన్నీ ఉన్నాయి..అంటూ ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ పేర్కొన్నారు. "ప్రధానితో చాలా సమావేశాలను ఆస్వాదించాను. టెక్నాలజీ, అవకాశాలు, భారతీయ సమాజం పరిశ్రమపై ప్రభావం గురించి తెలుసుకోవాలనుకుంటారు. ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్.

## భారత్లో మంకీపాక్స్ 'క్లేడ్ 1' తొలి కేసు




ఢిల్లీ: ప్రాణాంతక మంకీపాక్స్ కు సంబంధించి భారత్లో మరో కేసు నమోదైంది. 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బీ' స్ట్రెయిన్గా దీన్ని గుర్తించారు. కేరళకు చెందిన యువకుడిలో గతవారం ఈ వ్యాధి నిర్ధరణ అయినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. కేరళలోని మలప్పురానికి చెందిన 38 ఏళ్ల వ్యక్తి యూఏఈ నుంచి ఇటీవల వచ్చాడు. అతడిలో ఎంపాక్స్ లక్షణాలు కనిపించడంతో వైద్య పరీక్షలు నిర్వహించగా క్లేడ్ 1గా నిర్ధరణ అయ్యింది. ప్రపంచ 'ఆరోగ్య అత్యయిక స్థితి'కి దారితీసిన 'క్లేడ్ 1బీ' స్ట్రెయిన్గా దీన్ని గుర్తించారు. అయితే, ప్రస్తుతం అతడి ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఇటీవల కేరళలోని మలప్పురంలో రెండవ కేసు వెలుగులోకి వచ్చింది. ఆ వ్యక్తి కూడా యుఎఇ నుంచి భారతదేశానికి తిరిగి వచ్చాడు. ప్రాథమిక లక్షణాలు కనిపించిన తర్వాత రోగిని పరీక్షించగా.. మంకీ ఫాక్స్ వ్యాధి సోకినట్లు నివేదికలో వెల్లడైంది. విదేశీ ప్రయాణం చేసే వ్యక్తులు ఎవరైనా సరే ఈ వైరస్ లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆరోగ్య శాఖకు తెలియజేయాలని కేరళ ఆరోగ్య మంత్రి చెప్పారు.

## శ్రీలంక అధ్యక్షుడిగా దిసనాయకే ప్రమాణ స్వీకారం

### అభినందనలు తెలిపిన ప్రధాని మోడీ



కొలంబో: శ్రీలంక నూతన అధ్యక్షుడిగా అనురా కుమార్ దిసనాయకే ప్రమాణస్వీకారం చేశారు. రాష్ట్రపతి సచివాలయంలో ప్రధాన న్యాయమూర్తి జయంత జయసూర్య ఆయనతో ప్రమాణం చేయించారు. కాగా శ్రీలంకకు అనురాకుమార్ దిసనాయకే తొమ్మిదో అధ్యక్షుడు. గత ఎన్నికల్లో కేవలం మూడు శాతం ఓట్లు మాత్రమే సాధించిన ఆయన.. ఈ ఎన్నికల్లో మార్పు, అవినీతి వ్యతిరేక సమాజ నిర్మాణం వంటి నినాదాలతో విస్తృతంగా ప్రచారం చేసి అపూర్వ జనాదరణ పొందారు. ఎన్నికల ప్రసంగాల్లో గత పాలకుల అవినీతి, వైఫల్యాలను ఎత్తిచూపుతూనే.. జవాబుదారీతనం ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. శ్రీలంక ఆర్థిక సంక్షోభం, రాజపక్సే రాజీనామా వంటి పరిణామాలతో ఏర్పడిన నాయకత్వ శూన్యత, ప్రజల్లో నిరుత్సాహం కమ్ముకొని ఉన్న పరిస్థితుల్లో వ్యవస్థలో మార్పు రావాలని కోరుకుంటున్న యువతను.. అవినీతి వ్యతిరేక వైఖరితో ఆకట్టుకున్నారు. ఆవిధంగా అవినీతిపై పోరాటమే ప్రచార అస్త్రంగా చేసుకొని 42.31 శాతం ఓట్లు సాధించి, సమీప ప్రత్యర్థి సాజిత్ ప్రేమదాస సమగి జన బలవేగయ (ఎస్జెబి)పై సంచలన విజయం సాధించారు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల పోలింగ్ శనివారం జరగ్గా.. ఆదివారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. మొదట తొలి ప్రాధాన్య ఓట్లను లెక్కించినప్పటికీ... అందులో విజయానికి అవసరమైన 50 శాతానికి పైగా ఓట్లు ఏ అభ్యర్థికీ రాలేదు. దీంతో గెలుపును నిర్ధరించేందుకు రెండో రౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఇందులో కుమార దిసనాయకే విజయం సాధించారు. మొత్తం 1.7 కోట్ల మంది నమోదిత ఓటర్లలో 75 శాతానికి పైగా ప్రజలు ఓటు వేశారు. ఈసారి అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది.

**1987లో రాజకీయాల్లోకి:** దిసనాయకే 1987లో మార్క్సిస్టు ప్రభావిత జనతా విముక్తి పెరమున (జేవీపీ)లో చేరి, తన రాజకీయాల్లో అరంగేట్రం చేశారు. 1998 నాటికి పొలిట్బ్యూరోలో చోటు దక్కించుకున్నారు. 2000లో ఎంపీగా బాధ్యతలు చేపట్టారు. 2004లో శ్రీలంక ఫ్రీడమ్ పార్టీతో కలిసి జేవీపీ ప్రభుత్వ ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో మంత్రిగా సేవలందించారు.

## కాంగ్రెస్ దళితులను అవమానించింది

● దశాబ్దాలుగా పార్టీకి సేవలు చేసిన వారికి టికెట్లివ్వకపోవడం పెద్ద ఉదాహరణ ● మోడీ మాత్రమే ఎస్సీ, బీసీ రిజర్వేషన్లు కాపాడగలరు ● హర్యానాలో బీజేపీకి అవకాశం ఇస్తే దేశంలో నెంబర్ 1 చేస్తాం ●ఎన్నికల ప్రచారంలో హోంమంత్రి అమిత్ షా



చండీగఢ్ : కాంగ్రెస్ దళితులను అవమానించిందని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా సంచలన వ్యాఖ్యలు చేశారు. రిజర్వేషన్లపై ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టారు. సోమవారం హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచార సభలో ప్రసంగించిన అమిత్ షా.. కాంగ్రెస్ పూర్తిగా దళిత వ్యతిరేక పార్టీ అని విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా పార్టీకి సేవలందిస్తున్న దళిత నేతలైన కుమారి సెల్జా, అశోక్ తన్వార్ లకు అసెంబ్లీ టికెట్ల నిరాకరణ కాంగ్రెస్ పార్టీకి గల దళిత వ్యతిరేకతకు అతి పెద్ద ఉదాహరణగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ చేసిన రిజర్వేషన్ల వ్యాఖ్యలను సభలో ప్రస్తావిస్తూ.. ప్రధాని నరేంద్ర మోడీ మాత్రమే భారత్ లోని ఎస్సీలు, ఓబీసీల రిజర్వేషన్లను కాపాడగలరని విశ్వాసం వ్యక్తం చేశారు. హర్యానా రాష్ట్రంలో బీజేపీకి ఒక్కసారి అవకాశం ఇస్తే...హర్యానాను నంబర్ వన్ రాష్ట్రంగా నిలబెడతామని అమిత్ షా హామీ ఇచ్చారు. రిజర్వేషన్లను రక్షించగల నేత ఎవరైనా ఉన్నారంటే అది ప్రధాని నరేంద్ర మోదీ మాత్రమేనని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నంత వరకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్కు భారతరత్న ఇవ్వలేదని అన్నారు. తాము ఆయనను గౌరవించేందుకు పంచతీర్థాన్ని స్థాపించామని, సంవిధాన్ దివస్ ప్రకటించామని తెలిపారు. "రాహుల్ బాబా.. మీరేం మాట్లాడుతున్నారు? సిక్కు సమాజాన్ని అగౌరవపరిచిన చరిత్ర మీకు ఉంది. మీ ప్రభుత్వ హయాంలో జరిగిన ఢిల్లీ అల్లర్లలో వేలాది మంది సిక్కులు రోడ్లపై హత్యకు గురయ్యారు. పిల్లలు, మహిళలను కూడా విడిచిపెట్టలేదు. మీరు ఏదైనా చేయాలనుకుంటే తలపాగా ధరించి గురుద్వారాకు వెళ్లి సిక్కు సోదరులకు క్షమాపణ చెప్పండి. అగ్నివీర్ గురించి రాహుల్ బాబా యువకులను తప్పుదారి పట్టిస్తున్నారు" అని అమిత్ షా ఆరోపించారు. హర్యానాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని ఢిల్లీ మధ్యవర్తులు ఎదురుచూస్తున్నారని ఎద్దేవా చేశారు. అందుకే రాష్ట్రాన్ని మధ్యవర్తుల చేతుల్లో పెట్టాలనుకుంటున్నారా అని ప్రజలను ప్రశ్నించారు

## రిజర్వేషన్లు దెబ్బతీయనివ్వం

● కులగణన అనే పదాన్ని చెప్పడానికి కూడా మోడీ భయపడుతున్నారు ● మోడీ "మన్ కీ బాత్" వినేందుకు ప్రజలు సిద్ధంగా లేరు ● బహుజనలకు న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు:రాహుల్



శ్రీనగర్: బీజేపీ బహుజన వ్యతిరేకి అని కాంగ్రెస్ ఎంపీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. "బహుజన వ్యతిరేక బీజేపీ ఎన్ని అబద్ధాలు వ్యాప్తి చేసినా.. రిజర్వేషన్లను దెబ్బతీయనివ్వము" అని రాహుల్ అన్నారు. 'కుల గణన' అనే పదాన్ని చెప్పడానికి కూడా ప్రధాని నరేంద్ర మోడీ భయపడుతున్నారని రాహుల్ పేర్కొన్నారు. 'బహుజనులు' తమ హక్కులను పొందడం ఇష్టం లేదని సోషల్ మీడియా ఎక్స్ లో హిందీలో పోస్టు చేశారు. రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని ఎత్తివేసి సమగ్ర కులగణన జరపాలని డిమాండ్ చేశారు. దేశంలోని బహుజన వర్గాలకు హక్కులు, వాటా, న్యాయం జరిగే వరకు ఆగేదిలేదన్నారు.

**కులగణన రాజకీయ సమస్య కాదు:** కుల గణన రాజకీయ సమస్య కాదని.. బహుజనులకు న్యాయం చేయడమే తన జీవిత లక్ష్యం అని రాహుల్ గాంధీ నొక్కి చెప్పారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో రాహుల్ గాంధీ చేసిన ప్రసంగాల వీడియోని సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఆ వీడియోలో రిజర్వేషన్లపై 50 శాతం పరిమితిని తొలగించాలని కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమి కూడా కోరుకుంటుందని చెప్పారు. జమ్మూకశ్మీర్ను కేంద్ర పాలిత ప్రాంతంగా మార్చడం ద్వారా ఇక్కడి ప్రజల ప్రజాస్వామ్య హక్కులను బీజేపీ హరించిందని అన్నారు. లోక్సభ ఎన్నికలకు ముందు నరేంద్ర మోడీకి '56 అంగుళాల ఛాతీ' ఉందని చెప్పడాన్ని మీరు తప్పక చూసి ఉంటారని రాహుల్ గాంధీ అన్నారు. ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందని.. గత ఎన్నికల ఫలితాల ఆధారంగా ఆయన వ్యాఖ్యానించారు. ఇండియా బ్లాక్, కాంగ్రెస్ పార్టీలు నరేంద్ర మోడీ సైకాలజీని మార్చేశాయన్నారు. ప్రధాని మోడీ సుదీర్ఘ ప్రసంగాలు చేస్తారని, ఆయన తన భావాల గురించి మాట్లాడుతారని, కానీ నిరుద్యోగం గురించి మాట్లాడరని రాహుల్ గాంధీ అన్నారు. ముందు దేశంలో నిరుద్యోగాన్ని తొలగించండి.. ద్రవ్యోల్బణాన్ని తగ్గించండి.. యువతకు దార్శనికత ఇవ్వండి.. జమ్మూ కాశ్మీర్కు రాష్ట్ర హోదా ఇవ్వండి.. ఈ విషయాలపై మోడీ స్పందించాలన్నారు. మోడీ 24 గంటలూ తన మనసులోని మాట(మన్ కీ బాత్) ను చెబుతూనే ఉంటారని.. కానీ ప్రస్తుతం ఎవరూ ఆయన మాట వినడానికి ఇష్టపడటం లేదన్నారు. చదువుకున్న వారికి ఉద్యోగాలు రాకపోవడంతో దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరిగిపోయిందన్నారు. ఇది నరేంద్ర మోడీ ఇచ్చిన బహుమతని విమర్శించారు.

## చైల్డ్ పోర్నోగ్రఫీ చూడడం నేరమే

● సుప్రీం సంచలన తీర్పు ● పోక్సో చట్టం కింద డౌన్లోడ్ చేసుకోవడం, షేర్ చేయడం తీవ్ర నేరం ● మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును పక్కన పెట్టిన సుప్రీంకోర్టు ● ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని సుప్రీం ఆదేశం



ఢిల్లీ: చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం నేరం కాదని మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్పై సుప్రీంకోర్టు సోమవారం తీర్పు వెలువరించింది. చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం, ఆ వీడియోలను డౌన్లోడ్ చేసుకోవడం పోక్సో చట్టం కింద నేరమేనని వెల్లడించింది. ఈమేరకు మద్రాసు హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత న్యాయస్థానం పక్కనబెట్టింది. ఇలాంటి తీర్పునిచ్చి హైకోర్టు ఘోరమైన తప్పిదం చేసిందని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కేంద్రానికి పలు సూచనలు చేసింది. పోక్సో చట్టంలో 'చైల్డ్ పోర్నోగ్రఫీ' అనే పదాన్ని 'చైల్డ్ సెక్సువల్ ఎక్స్ప్లాయిటేటివ్ అండ్ అబ్యూసివ్ మెటీరియల్' అనే పదంతో మారుస్తూ పోక్సో చట్టానికి సవరణలు చేయాలని పార్లమెంట్కు తెలిపింది. ఆ సవరణలు అమల్లోకి వచ్చేవరకు దీనిపై ఆర్డినెన్స్ జారీ చేసుకోవచ్చని తెలిపింది. ఇకపై కోర్టులు 'చైల్డ్ పోర్నోగ్రఫీ' పదాన్ని ఉపయోగించవద్దని ఆదేశించింది. చైల్డ్ పోర్నోగ్రఫీని డౌన్లోడ్ చేసుకున్నాడని ఆరోపణలు ఎదుర్కొంటున్న యువకుడిపై క్రిమినల్ చర్యలను నిలిపివేస్తూ జనవరి 11న మద్రాసు హైకోర్టు ఆదేశాలిచ్చింది. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం.. చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదంటూ ఆ సందర్భంగా వ్యాఖ్యానించింది. ఆరోపణలు ఎదుర్కొంటున్న 28 ఏళ్ల యువకుడు వీడియోలు చూడటం తప్ప ఏమీ చేయలేదని, వాటిని ఇతరులకూ పంపలేదని పేర్కొంది. పోర్నోగ్రఫీకి అలవాటుపడిన యువతను శిక్షించడం కన్నా వారిని సరైన మార్గం వైపు నడిపించడంపై దృష్టి పెట్టాలని అభిప్రాయపడింది. ఈ తీర్పుపై పలు ఎన్జీవోలు, చిన్నారుల సంక్షేమ సంఘాలు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాయి. వీటిపై విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం.. హైకోర్టు తీర్పును తోసిపుచ్చింది. సదరు యువకుడిపై క్రిమినల్ చర్యలను పునరుద్ధరించింది.

## పేలిన చైనా డీప్ బ్లూ రాకెట్

### ప్రయోగం సమయంలో ప్రమాదం



బీజింగ్: చైనాలో నెబ్యులా-1 అనే రాకెట్ బ్లాస్ట్ అయింది. ప్రయోగం సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ రాకెట్ చైనాకు చెందిన డీప్ బ్లూ ఏరోస్పేస్ కంపెనీకి చెందినది. ఈ రాకెట్ టేకాఫ్, ల్యాండింగ్ సమయంలో ప్రమాదం జరిగింది. అయితే మిషన్ కోసం నిర్దేశించిన 11 లక్ష్యాలలో 10 సాధించినట్లు కంపెనీ తెలిపింది. డీప్ బ్లూ కంపెనీ పునర్వినియోగ రాకెట్ టెక్నాలజీపై పని చేస్తోంది. అధిక ఎత్తులో జరిగిన ఈ ప్రయోగం సంస్థ ప్రయత్నంలో భాగమే. నెబ్యులా-1 రాకెట్.. ఎగిరే సామర్థ్యాలను ప్రదర్శించి.. లక్ష్యాన్ని విజయవంతంగా చేరుకుంది. కాగా.. ల్యాండింగ్ సమయంలో రాకెట్ ఇబ్బందులు ఎదుర్కొంది. ఈ నష్టం జరిగినప్పటికీ.. తమ మిషన్ లక్ష్యాలు చాలా వరకు నెరవేరాయని కంపెనీ చెబుతోంది. విశ్వసనీయమైన స్పేస్ ఫ్లైట్ టెక్నాలజీని అభివృద్ధి చేయడంలో కంపెనీ పురోగతిని ఇది చూపుతుంది.

డీప్ బ్లూ ఏరోస్పేస్ ప్రయోగానికి ఉపయోగించిన రాకెట్ డ్రోన్ ఫుటేజీని విడుదల చేసింది. ఈ రాకెట్ దాని ల్యాండింగ్ దృశ్యాన్ని సంగ్రహిస్తుంది. వీడియోను చూస్తే రాకెట్ తన లక్ష్యాన్ని చేరుకున్నట్లు తెలుస్తుంది. ఆ తర్వాత కూడా బాగానే ఉంది.. కానీ చివరకు సురక్షితంగా ల్యాండ్ చేయడంలో విఫలమైంది. కాగా.. రాకెట్ ఎలా పేలిందో తెలుసుకోవడానికి కంపెనీ డేటాను విశ్లేషించడంలో బిజీగా ఉంది. ఈ రాకెట్ ప్రయోగం డీప్ బ్లూ ఏరోస్పేస్ కోసం ఒక ముఖ్యమైన భాగం. చైనాలో వాణిజ్య అంతరిక్ష ప్రయాణాన్ని ప్రోత్సహించడం దీని లక్ష్యం. కంపెనీ తన నెబ్యులా సిరీస్ రాకెట్ల కోసం డబ్బు, మద్దతును సేకరిస్తోంది. ఈ రాకెట్లు పునర్వినియోగ ప్రయోజనాల కోసం తయారు చేశారు. కొత్త ప్రయోగాల ఆధారంగా భవిష్యత్ మిషన్ల కోసం సాంకేతికతను మెరుగుపరచగలదని కంపెనీ భావిస్తోంది.

## లెబనాన్లో ఇజ్రాయెల్ వైమానిక దాడులు

### 182 మంది మృతి, 700మందికి గాయాలు



లెబనాన్: హెజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా దక్షిణ లెబనాన్పై ఇజ్రాయెల్ దాడులు ముమ్మరం చేసింది. సోమవారం ఒక్కరోజే 300లకుపైగా లక్ష్యాలపై విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో 182 మంది మృతి చెందినట్లు లెబనాన్ ఆరోగ్యశాఖ వెల్లడించింది. మరో 700 మందికి గాయాలైనట్లు పేర్కొంది. చనిపోయిన వారిలో చిన్నారులు, మహిళలు, పారామెడికల్ సిబ్బంది కూడా ఉన్నారని తెలిపింది.

**విధ్వంస ప్రణాళికతోనే..:** సోమవారం ఉదయం నుంచే ఇజ్రాయెల్ సేనలు భీకర దాడులు ముమ్మరం చేశాయని లెబనాన్ ప్రభుత్వం వెల్లడించింది. తమ గ్రామాలు, పట్టణాలను నామరూపాల్లేకుండా చేయాలనే ప్రణాళికలో భాగంగానే ఈ దాడులకు వ్యూహరచన చేసినట్లు కనిపిస్తోందని ఆరోపించింది. దాడుల్ని అడ్డుకునేలా చర్యలు తీసుకోవాలని ఐరాసతోపాటు శక్తిమంతమైన దేశాలను కోరింది.

**మరింత విస్తరిస్తాం:** హెజ్బొల్లా స్థావరాలే లక్ష్యంగా దాడులు చేస్తామని ఇజ్రాయెల్ ముందుగానే వెల్లడించింది. దక్షిణ ప్రాంతంలో హెజ్బొల్లా ఆయుధాలు నిల్వ చేసిన నివాసాలు, ఇతర ప్రదేశాలను తక్షణమే వీడాలని స్థానికులను హెచ్చరించింది. అనంతరం బెకా లోయ ప్రాంతాల్లో భారీగా దాడులు చేపట్టింది. మరోవైపు.. ఇజ్రాయెల్ సైన్యం హెచ్చరికలతో వేలాది మంది తమ వాహనాల్లో సురక్షిత ప్రాంతాలకు బారులు తీరారు. లెబనాన్ మరో గాజాలా మారుతోందని ఐక్యరాజ్య సమితి చీఫ్ ఆంటోనియో గుటెరస్ ఆందోళన వ్యక్తం చేశారు. కాల్పుల విరమణపై ఇరు పక్షాలకూ ఆసక్తి లేదనే విషయం స్పష్టమవుతోందన్నారు. న్యూయార్క్లో ఐరాస సాధారణ సభ ప్రారంభానికి ముందు గుటెరస్ ఈ వ్యాఖ్యలు చేశారు.




## ఢిల్లీ సీఎంగా బాధ్యతలు చేపట్టిన ఆతిశీ

ఢిల్లీ: కొత్త ముఖ్యమంత్రిగా ఆతిశీ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్పై తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. ఆయన కోసం పక్కన కుర్చీని ఖాళీగా ఉంచి, తాను వేరే సీట్లో కూర్చొని బాధ్యతలు చేపట్టారు. దీనికి సంబంధించిన దృశ్యాలను ఆప్ ఎక్స్(ట్విటర్) ఖాతాలో షేర్ చేసింది. అనంతరంఆమె మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా నాకు భరతుడికి ఎదురైన పరిస్థితే ఉంది.

రాముడు వనవాసానికి వెళ్లినప్పుడు.. భరతుడు పాలించాల్సి వచ్చింది. సింహాసనంపై రాముడి పాదుకలు ఉంచి రాజ్యాన్ని ఏలాడు. ఈ కుర్చీ అరవింద్ కేజ్రీవాల్ది. నాలుగు నెలల తర్వాత జరిగే ఎన్నికల్లో ఢిల్లీలో మళ్లీ ఆయన అధికారాన్ని చేపడతారని విశ్వసిస్తున్నాను. తిరిగి వచ్చేవరకు ఈ కుర్చీ ఇక్కడే ఉంటుంది"అని ఆతిశీ అన్నారు. ఆమెతో పాటు తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ముకేశ్, గోపాల్రాయ్, ఇమ్రాన్ హుస్సేన్, కైలాశ్ గహ్లోత్, సౌరభ్ భరద్వాజ్ కేబినెట్ మంత్రులు ప్రమాణం చేశారు.

# పేదల కడుపు నింపాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి రాష్ట్రంలో ఎవరు ఆకలితో అలమటించకుండా పేదల కడుపు నింపాలనదే ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం రాయచోటిలోని ఆర్టీసీ బస్టాండ్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన అన్నా క్యాంటీన్ ను రాష్ట్ర రవాణా, యువజన క్రీడశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదవారి ఆకలి తీర్చడానికి సీఎం చంద్రబాబునాయుడు ఎన్నికలలో ఇచ్చిన మాట ప్రకారం తిరిగి అన్నా క్యాంటీన్లు ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో అన్న క్యాంటీన్లకు ఎంతో ప్రాముఖ్యత ఉండేదని అలాంటి అన్న క్యాంటీన్లను గత ప్రభుత్వం తీసేసిందన్నారు. తిరిగి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అన్న క్యాంటీన్ ప్రారంభించి పేదలు, కూలీల కడుపు నింపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి విడతలో 100 క్యాంటీన్లను ప్రారంభించడం జరిగిందని రెండో విడతలో రాష్ట్రవ్యాప్తంగా 75 అన్న క్యాంటీన్లను ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ క్యాంటీన్లలో రూ.5కే ఉదయం ఇడ్లీ, పూరి, ఉప్మా, పొంగల్, చట్నీ, సాంబార్, లంచ్- డిన్నర్‌లో అన్నం, కూర, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి ఇస్తారన్నారు. దినసరి కూలీలు, పరిశ్రమలలో పనిచేసే వారికి అనుగుణంగా రూ.5 లకే రుచికరమైన భోజనం పెట్టడం ప్రతి ఒక్కరు గర్వించదగ్గ విషయమహాన్నారు. ప్రతి క్యాంటీన్ వద్ద పూటకి 400 మందికి, రోజుకి 1200 మందికి టిఫిన్, మధ్యాహ్నం మరియు రాత్రి పూట భోజనం ఉంటుందన్నారు. ఇకనుంచి రాష్ట్రంలో ఎక్కడ కూడా ఆకలి కేకలు ఉండవన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, మున్సిపల్ కమిషనర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ప్రారంభం



- చదువు, క్రీడల్లో ఆకాశమే హద్దుగా విద్యార్థులు రాణించాలి
- మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- అంతర్జాతీయస్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తాం
- ప్రతిభ గలిగిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధం
- క్రీడల్లో మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం
- పతి ఒక్కరూ బాల్యం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచన
- నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మారుమూల ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని క్రీడాకారులనుద్దేశించి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం ఉదయం నిడదవోలులో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్లో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుతూనే క్రీడల్లో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు 1954లో ప్రారంభించిన క్రీడాకారుల సెలక్షన్స్ కార్యక్రమం నేటికీ కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, ఆకాశమే హద్దుగా క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. దేశస్థాయిలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే శక్తిసామర్థ్యాలు ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాయని, ప్రతిభకు మరింత పదునుపెట్టాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన క్రీడాకారుల సమాచారాన్ని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీడీల ద్వారా తెలిపితే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రధానంగా పాల్గొనడం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఉపకరిస్తుందని విద్యార్థులకు సూచించారు. నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురునాథ్, విద్యా కమిటీ ఛైర్మన్ సూరభ్, మండల పీడీలు, ఉపాధ్యాయులు, పట్టణ జనసేన అధ్యక్షులు రంగా రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ కి మంత్రి కందుల దుర్గేష్ శుభాకాంక్షలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి నాలుగు దశాబ్దాలకు పైగా సినీ ప్రస్థానంలో తనదైన నటనతో, డ్యాన్సులతో యువతను ఉర్రూతలూగించి కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకోవడంతో పాటు గిన్నిస్ వరల్డ్ బుక్ రికార్డ్స్ సాధించిన సినీనటుడు, మెగాస్టార్ చిరంజీవికి ఎక్స్ వేదికగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు. మోస్ట్ ప్రొలిఫిక్ ఫిల్మ్ స్టార్ ఇన్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీ పేరిట రికార్డు రావడంపై ఆనందం వ్యక్తం చేసిన మంత్రి దుర్గేష్ అభినందనలు తెలిపారు. మోస్ట్ ప్రొలిఫిక్ డాన్సర్ గా పద్మవిభూషణ్ చిరంజీవికి గిన్నిస్ బుక్ రికార్డ్స్ ప్రదానం చేయడంపై ప్రశంసల జల్లు కురిపించారు. 537 పాటలు, 24 వేల డ్యాన్స్ మూమెంట్లకు గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ రావడం, నటుడిగా, కళాకారుడిగా తెలుగు సినిమా రంగానికి చేసిన సేవలను మంత్రి కందుల దుర్గేష్ కొనియాడారు.

# తిరుమలలో మహాశాంతి హోమం పూర్తి

- శ్రీవారి లడ్డూ ప్రసాదంపై టీటీడీ కీలక ప్రకటన
- ఇక ప్రసాదంపై భక్తులకు అనుమానాలొద్దు

తిరుమల : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం దేశవ్యాప్తంగా పెద్ద దుమారం రేపింది. ఈ క్రమంలో టీటీడీ తిరుమల శ్రీవారి ఆలయంలో మహాశాంతి హోమం నిర్వహించింది. సోమవారం ఉదయం చేపట్టిన మహాశాంతి యాగం పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా హోమం ముగిసింది. ఇవాళ(సోమవారం) రోహిణి నక్షత్రం శ్రీవారికి ముహూర్త బలం కావడంతో.. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు మహా శాంతి హోమం నిర్వహించినట్లు పండితులు తెలిపారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని యాగశాలలో ఆగమ పండితులు, అర్చకులు మహాశాంతి యాగం, వాస్తు హోమం నిర్వహించారు. తిరుమల శ్రీవారి ఆలయంలో జరిగిన దోషాలకు ప్రాయశ్చిత్తంగా శాంతి హోమం నిర్వహించామని తెలిపారు ఈవో శ్యామలరావు, ఆలయ ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు. శ్రీవారి ఆలయంలోని అన్ని విభాగాల్లో సంప్రోక్షణ జరిగిందని.. స్వామివారికి మహా నైవేద్యం పూర్తి చేశామన్నారు. తిరుమలలోని ప్రసాదాల తయారీ కేంద్రాల్లో సంప్రోక్షణ చేశామని.. దోషం కలిగిందన్న భావన లేకుండా ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. శాంతి హోమం తర్వాత పూర్ణాహుతి కార్యక్రమంతో అన్ని దోషాలు తొలగుతాయని.. ఇక తిరుమల శ్రీవారి భక్తులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇటీవల జరిగిన దోషాలు తొలగిపోవాలని శాంతి హోమం నిర్వహించామని తెలిపారు ప్రధానార్చకులు, ఈవో. తిరుమల ఆలయంలో.. ఆగస్టు నెలలో నిర్వహించిన పవిత్రోత్సవాలకు ముందే నెయ్యి మార్చేశామని.. లడ్డూ ప్రసాదం విషయంలో ఇకపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. ఈ దోషం పవిత్రోత్సవాల ముందు జరిగిందని.. అప్పుడే పవిత్రోత్సవాలతోనే పోయిందని వ్యాఖ్యానించారు. ఆ తర్వాత మార్చిన నెయ్యితోనే ప్రసాదాలు తయార చేశారని.. తెలిసీ తెలియక జరిగిన దోషాలు శాంతి హోమం, సంప్రోక్షణతో పోతాయని తెలిపారు ప్రధానార్చకులు వేణుగోపాల దీక్షితులు. ప్రతిరోజూ శ్రీవారికి నిర్వహించే ఆర్జిత సేవలకు ఆటంకం కలగకుండా ఒక్క రోజు మాత్రమే యాగం నిర్వహించేలా ఆగమ పండితులు నిర్ణయం తీసుకున్నారు. మొత్తం మీద టీటీడీ మహాశాంతి హోమం నిర్వహించి.. సంప్రోక్షణ పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి అనుమానాలు అవసరం లేదని తెలిపింది.



# కొలికపూడి పాదయాత్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి మహా ప్రసాదం లడ్డూ అంశంలో జరిగిన అపచారానికి ప్రాయశ్చిత్తంగా తిరువూరు శాసనసభ్యుడు కొలికపూడి శ్రీనివాస్ పాదయాత్ర చేసేందుకు నిశ్చయించారు. ఐదేళ్లపాటు జరిగిన అపచారానికి క్షమించు ప్రభు అంటూ వెళ్లేందుకు ఆయన నిర్ణయించుకున్నారు. కలియుగంలో జరిగిన అత్యంత అపవిత్ర సంఘటనగా ప్రస్తావిస్తున్న ఆయన తన పాదయాత్ర ద్వారా క్షమించమని ఏడుకొండలస్వామిని వేడుకోనున్నారు. ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా అనే నామస్మరణతో ఆద్యంతం పాదయాత్ర కొనసాగనంది. అక్టోబర్ 2 వ తేదీ ఉదయం 9 గంటలకు తిరువూరు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి గుడి నుండి ఈ పాదయాత్ర తిరుమలకు ప్రారంభం కానుంది. జరిగిన అపచారాన్ని క్షమించమంటూ, నియోజకవర్గ రాష్ట్ర ప్రజల క్షేమాన్ని కాంక్షిస్తూ ఆయన ఈ పాదయాత్రను ప్రారంభించనున్నారు.

# వేగంగా నటి కాదంబరీ జత్వానీ వేధింపుల కేసు

- డెహ్రాడూన్‌లో మొదటి ముద్దాయి విద్యాసాదర్ అరెస్టు
- విజయవాడకు తరలింపు
- అక్టోబరు 4 వరకూ రిమాండ్ విధింపు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి నటి కాదంబరీ జత్వానీ వేధింపుల కేసు వేగం పుంజుకుంది. ఆ కేసులోని ప్రధాన ముద్దాయి వైసీపీ నాయకుడు, పారిశ్రామికవేత్త విద్యాసాగర్‌ను పోలీసులు వెదికి పట్టుకుని మరీ విజయవాడ తీసుకువచ్చారు. కేసులో మొదటి ముద్దాయిగా పేరు నమోదుకాగానే విద్యాసాగర్ రాష్ట్రం నుంచి పరారీ అయ్యారు. అతన్ని అదుపులోకి తీసుకుంటే కేసు పూర్వపరాలు వెలుగురావనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రత్యేక టీమ్ ను ఏర్పాటు చేసింది. ఈ టీమ్ లోని సభ్యులు దేశంలోని వివిధ ప్రాంతాల్లో అతని కోసం గాలించారు. ఎట్టకేలకు విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో ఆదివారం అరెస్టు చేసి, ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకొచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి మెడికల్ టెస్టులు చేయించారు. అనంతరం సోమవారం తెల్లవారుజామున న్యాయమూర్తి ముందు హాజరుపర్చగా.. అక్టోబరు 4వ తేదీ వరకు రిమాండ్ విధించారు. దీంతో విద్యాసాగర్‌ను విజయవాడ సబ్ జైలుకు పోలీసులు తరలించారు. నటి కాదంబరీ ఫిర్యాదు మేరకు ఏపీ పోలీసులు కేసు నమోదు చేయటంతో.. విద్యాసాగర్ తప్పించుకు తిరుగుతున్నారు. అజ్ఞాతంలోకి వెళ్లిన అతడిని పట్టుకోవడానికి పోలీసులు రెండు ప్రత్యేక బృందాలను నియమించారు. కాగా, విద్యాసాగర్ మాత్రం కొన్నిరోజులు ముంబయిలో, మరికొన్ని రోజులు ఢిల్లీలో తలదాచుకున్నారు. ఈ విషయాన్ని పసిగట్టిన పోలీసులు శుక్రవారం ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్‌లో అదుపులోకి తీసుకున్నారు. అక్కడి మూడో అదనపు చీఫ్ జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపర్చి ట్రాన్సిట్ వారెంట్‌పై విజయవాడకు తీసుకువచ్చారు. ప్రభుత్వాస్పత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం తెల్లవారు జామున జడ్జి ఎదుట ప్రవేశపెట్టారు.

**మరి డొంక కదిలేనా..** నటి కాదంబరీ అక్రమ నిర్బంధం కేసులో ప్రధాన నిందితుడు దొరకటంతో.. సస్పెన్షన్ వేటు పడిన పోలీసు అధికారులపై కేసు నమోదు చేస్తారా? అనే అంశం ఉత్కంఠత రేపుతోంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారుల ప్రమేయం ఎంతవరకు ఉందో పూర్తి స్థాయి ఆధారాలు సేకరిస్తున్నారు. నేరతీవ్రత ఆధారంగా వారిపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నారు. తనపై తప్పుడు కేసు నమోదుచేసి మానసికంగా వేధించారని కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీ, పలువురు పోలీసు అధికారులపై జెత్వానీ ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. దీనిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఈ నెల 13న కేసు నమోదు చేశారు. ఇందులో కుక్కల విద్యాసాగర్‌ను ప్రధాన నిందితుడిగా పేర్కొన్నారు.

**మీడియాలో రాకుండా హైకోర్టుకు..** విజయవాడ పోలీసు అధికారులకు కాదంబరి ఫిర్యాదు ఇచ్చినప్పటి నుంచి విద్యాసాగర్ పరారీలో ఉన్నారు. తాను నమోదు చేయించిన కేసుకు సంబంధించిన వివరాలు మీడియాలో ప్రసారం కాకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. కాగా, కాదంబరి వ్యవహారం వెలుగులోకి వచ్చాక ఉన్నతాధికారులు విచారణాధికారిని నియమించారు. ఎన్టీఆర్ పోలీసు కమిషనరేట్‌లోని ఏసీపీ స్రవంతిరాయ్‌కు బాధ్యతలు అప్పగించారు. ఆమె కాదంబరితో పాటు తండ్రి నరేంద్రకుమార్ జత్వానీ, తల్లి ఆశా జత్వానీ నుంచి వాంగ్మూలం తీసుకున్నారు. 100 పేజీలతో విచారణ నివేదికను రూపొందించి ప్రభుత్వానికి పంపారు. కాదంబరి మొత్తం నాలుగుసార్లు పోలీసులకు ఫిర్యాదులు చేశారు. మూడుసార్లు పోలీసు కమిషనర్‌కు, నాలుగోసారి ఇబ్రహీంపట్నం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా, విశాల్‌గున్నీని ప్రభుత్వం సస్పెండ్ చేసింది.

**మిగిలిన నిందితులెవరో?** నటి కాదంబరీ జత్వానీ కేసులో దర్యాప్తులో వెలుగుచూసిన ఆధారాలు, వ్యక్తుల ప్రమేయాన్ని బట్టి నిందితులుగా చేరుస్తామని విజయవాడ నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్‌బాబు అన్నారు. ఇంటరాగేషన్‌లో వచ్చిన వివరాలను పరిగణలోకి తీసుకుని నిందితులుగా ఎవరిని చేర్చాలో నిర్ణయిస్తామని చెప్పారు. నిందితుల విషయమై రెండు, మూడు రోజుల్లో స్పష్టత వస్తుందన్నారు. తమ పరిధిలో ఉన్నంత వరకు రక్షణ కల్పిస్తామని, ఆమెకు ఉన్న ముప్పు ఆధారంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కాగా, ఈ కేసులో అసలు నిందితులు బయటకు వస్తారా.. వారిపై చర్యలుంటాయా అని ఏపీ ప్రజల్లో ఎన్నో సందేహాలు, ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

## పవన్ ప్రాయశ్చిత్త దీక్షకు

# నాదెండ్ల సంఘీభావం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్ర ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ చేసిన నెయ్యి వినియోగం భక్త జనకోటి మనోభావాలను దెబ్బ తీసింది. గత ప్రభుత్వ హయాంలో ఏర్పాటైన పాలక మండలి వ్యవహార శైలి, లడ్డూ కల్తీ ద్వారా చేసిన అపచారానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రాయశ్చిత్త దీక్షకు శ్రీకారం చుట్టారు. శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల మరియు వినియోగదారుల వ్యవహారాల శాఖామాత్యులు శ్రీ నాదెండ్ల మనోహర్ మహా యాగం నిర్వహిస్తున్నారు. తెనాలిలోని వైకుంఠపురం దేవాలయంలో సోమవారం ఉదయం 11 గం. నుంచి మహా యాగం చేశారు. ఈ కార్యకమంలో పాల్గొని ధార్మిక విధులు నిర్వర్తించారు. శ్రీ నాదెండ్ల మనోహర్ గారు మాట్లాడుతూ "తిరుమల ప్రసాదాన్ని భక్తులు పరమ పవిత్రంగా భావిస్తారు. లడ్డూ తయారీలో కల్తీని కలలో కూడా ఊహించలేము. ఈ ఘటనపై ప్రతి ఒక్కరిలో వేదన ఉంది. గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావం తెలియచేయడం అందరి బాధ్యత. దైవానికి ఎవరి వల్ల అపచారం జరిగినా... అపచారం చేసినవారికి ఆ పశ్చాత్తాప భావన లేకపోయినా లోక క్షేమం కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేయాలని శ్రీ పవన్ కళ్యాణ్ గారు సంకల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా జనసేన ఎమ్మెల్యేలు, నాయకులు, శ్రేణులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, హోమాలు, ధార్మిక కార్యక్రమాలు చేస్తున్నాయి" అన్నారు.

# నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ప్రారంభం

- చదువు, క్రీడల్లో ఆకాశమే హద్దుగా విద్యార్థులు రాణించాలి
- మట్టిలో మాణిక్యాలను వెలికితీస్తాం
- అంతర్జాతీయస్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తాం
- ప్రతిభ గలిగిన క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధం
- క్రీడల్లో మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం
- ప్రతి ఒక్కరూ బాల్యం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచన
- నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మారుమూల ప్రాంతాల్లోని మట్టిలో మాణిక్యాలను వెలికితీసి, అంతర్జాతీయ స్థాయిలో రాణించేలా ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందిస్తామని క్రీడాకారులనుద్దేశించి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. సోమవారం ఉదయం నిడదవోలులో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్లో ఆంధ్రప్రదేశ్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిడదవోలు నియోజకవర్గం స్థాయి అండర్-14,17 బాల బాలికల క్రీడా సెలక్షన్స్ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. క్రీడాకారులతో కలిసి కాసేపు ఆటల్లో పాల్గొన్నారు. అనంతరం కార్యక్రమ నిర్వాహకులు మంత్రి కందుల దుర్గేష్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుతూనే క్రీడల్లో శిక్షణ పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు. క్రీడాకారుల్లో ప్రతిభను వెలికితీసేందుకు 1954లో ప్రారంభించిన క్రీడాకారుల సెలక్షన్స్ కార్యక్రమం నేటికీ కొనసాగుతుందని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. తద్వారా మారుమూల గ్రామస్థాయి నుండి అంతర్జాతీయ స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ ఆత్మస్థైర్యాన్ని పెంపొందించుకోవాలని, ఆకాశమే హద్దుగా క్రీడల్లో ప్రతిభ కనబర్చాలని సూచించారు. దేశస్థాయిలోనే కాదు అంతర్జాతీయ స్థాయిలో ఎదిగే శక్తిసామర్థ్యాలు ప్రతి ఒక్కరిలోనూ ఉన్నాయని, ప్రతిభకు మరింత పదునుపెట్టాలని మంత్రి దిశానిర్దేశం చేశారు. నిడదవోలు నియోజకవర్గంలో ప్రతిభ కలిగిన క్రీడాకారుల సమాచారాన్ని సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పీడీల ద్వారా తెలిపితే రాష్ట్ర ప్రభుత్వం తరపున సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ప్రధానంగా పాల్గొనడం ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ చిన్నతనం నుండే క్రీడాస్ఫూర్తి పెంపొందించుకోవాలని సూచించారు. తద్వారా భవిష్యత్తులో ఏ రంగంలోనైనా ఉన్నత స్థాయిలో ఉండేందుకు ఉపకరిస్తుందని విద్యార్థులకు సూచించారు. నెలరోజుల్లో నిడదవోలులో మినీ స్టేడియం ఏర్పాటు చేయబోతున్నామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు గురునాథ్, విద్యా కమిటీ ఛైర్మన్ సూరభ్, మండల పీడీలు, ఉపాధ్యాయులు, పట్టణ జనసేన అధ్యక్షులు రంగా రమేష్, బీజేపీ మండల అధ్యక్షులు, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్యవంతమైన సమాజం


# కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ప్రతి చిన్నారికీ, ప్రతి మహిళకీ పోషకాహారం అందించి తీరుతాం
- రక్త హీనత సమస్యను అధిగమించడం ధ్యేయంగా అడుగులు వేస్తున్నాం
- మచిలీపట్నంలో పోషకాహార మాసిత్సవాల్లో పాల్గొన్న మంత్రి కొల్లు రవీంద్ర




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి మహిళలు, చిన్నారులను వేధిస్తున్న రక్తహీనత సమస్యను పారదోలడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహిస్తోందని రాష్ట్ర గనులు భూగర్భ వనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. సరదానగర్ లో నిర్వహించిన పౌష్టికాహార మాసోత్సవాల్లో పాల్గొన్నారు. చిన్నారులకు అన్నప్రాసన చేసి పోషకాహారాన్ని అందించారు. పలువురు గర్భిణులు, బాలింతలకు పోషకాహారం అందించి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రక్తహీనత అనే సమస్యతో ఏ ఒక్కరూ బాధపడకుండా చూడడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అందుకే ప్రతి ఒక్కరికీ పోషకాహారాన్ని అందిస్తున్నాం అన్నారు. ఆరోగ్యవంతమైన సమాజం మా లక్ష్యం. అక్కడక్కడా నమోదవుతున్న రక్తహీనత సమస్యలను పరిష్కరించి ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందిస్తామని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు.

# జలపాతంలో గల్లంతైన ఇరువురు మెడికోలే



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి జలపాతంలో దిగి సరదాగా ఈత కొడుతున్న విద్యార్థులు కళ్లముందే కొట్టుకుపోయారు.. ఉన్నట్టుండి నీటి ప్రవాహం పెరగడంతో గల్లంతయ్యారు. తోటి విద్యార్థులు అతికష్టమ్మీద ఇద్దరిని కాపాడి ఆసుపత్రికి తరలించారు. ఆదివారం రాజమండ్రిలోని పర్యాటక ప్రదేశం మారేడుమిల్లిలో ముగ్గురు వైద్యవిద్యార్థులు గల్లంతయ్యారు. అందులో ఇద్దరు విద్యార్థినుల మృతదేహాలను అధికారులు సోమవారం ఉదయం నీటి లోంచి బయటకు తీశారు.. గల్లంతైన మరో విద్యార్థి కోసం ఎన్డీఆర్ఎఫ్ బృందాలు గాలిస్తున్నాయి. విద్యార్థులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు ఆశ్రమ వైద్య కళాశాలకు చెందిన 14 మంది విద్యార్థులు ఆదివారం మారేడుమిల్లికి విహారయాత్రకు వచ్చారు. అందరూ ఎంబీబీఎస్ రెండో సంవత్సరం చదువుతున్నారు. ఇందులో పదిమంది అమ్మాయిలు కాగా నలుగురు అబ్బాయిలు ఉన్నారు. మారేడుమిల్లిలోని జలతరంగిణి జలపాతంలో విద్యార్థులు సరదాగా ఈత కొట్టారు. ఈ క్రమంలోనే భారీ వర్షం కురవడంతో జలపాతంలో నీటి ప్రవాహం పెరిగింది. దీంతో నీళ్లలో ఉన్న సీహెచ్ హరదీప్, కే సౌమ్య, బీ అమృత, హరిణిప్రియ, గాయత్రి పుష్ప ప్రవాహంలో కొట్టుకుపోయారు. ఇది గమనించి మరికొందరు విద్యార్థులు నీళ్లలోకి దిగి హరిణిప్రియ, గాయత్రిపుష్పలను అతికష్టమ్మీద ఒడ్డుకు చేర్చారు. వారిని హుటాహుటిన రంపచోడవరం ఆసుపత్రికి తరలించారు. మిగతా ముగ్గురు విద్యార్థులు కొట్టుకుపోయిన విషయాన్ని అధికారులకు తెలియజేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. ఎన్డీఆర్ఎఫ్ బృందాలు కూడా రంగంలోకి దిగి విద్యార్థుల కోసం గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలోనే సోమవారం ఉదయం పార్వతీపురం జిల్లా బొబ్బిలికి చెందిన సౌమ్య, బాపట్లకు చెందిన అమృత మృతదేహాలను గుర్తించినట్లు అధికారులు తెలిపారు. ప్రకాశం జిల్లా మార్కాపురానికి చెందిన మరో యువకుడు హరదీప్ ఆచూకీ ఇంకా దొరకలేదని వివరించారు. కాగా, హరిణిప్రియ పరిస్థితి సీరియస్ గా ఉండడంతో రంపచోడవరం ఆసుపత్రి నుంచి మెరుగైన చికిత్స కోసం రాజమహేంద్రవరం ఆసుపత్రికి తరలించినట్లు అధికారులు తెలిపారు.

# సింహాచలం ప్రసాదానికి విశాఖ డెయిరీ నెయ్యి



విశాఖ: సింహాచలం సింహాద్రి అప్పన్న ఆలయంలో లడ్డూల తయారీ, దీపారాధనతో సహా ఇతర అవసరాలకు తాత్కాలికంగా విశాఖ డెయిరీ నెయ్యి కొనుగోలు చేయాలని దేవాదాయ అధికారులు నిర్ణయించారు. దేవస్థానం స్టోర్‌లో ఈ నెల 21న తనిఖీ నిర్వహించిన ఫుడ్ సేఫ్టీ అధికారులు నెయ్యిని సీజ్ చేశారు. ప్రస్తుతం రోజుకు 25 వేల నుంచి 30 వేల లడ్డూలు విక్రయిస్తున్నారు. సోమవారం వంద డబ్బాల విశాఖ డెయిరీ నెయ్యి (1,500 కేజీలు) దేవస్థానానికి రానుంది.



# సింహళ దేశంలో నవశకం

## అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేతకు పట్టం
## ఉద్దండులను మట్టికరిపించిన అనుర కుమార
## అవినీతి, ఆర్థిక సంక్షోభం నుంచి దేశాన్ని గట్టెక్కించడమే లక్ష్యం


**శ్రీలంకలో నవశకం మొదలయ్యింది. ఆ దేశ ప్రజలు అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేతకు పట్టంకట్టారు. 2022లో శ్రీలంక ఆర్థికంగా కుప్పకూలిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో వామపక్ష నేత అనుర కుమార దిసనాయకే (56) విజయం సాధించారు. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘే, ప్రతిపక్ష నేత సజిత్ ప్రేమదాసను దిసనాయకే మట్టికరిపించారు. ఆదివారంనాటి ఓట్ల లెక్కింపులో దిసనాయకే అత్యధిక మెజార్టీతో అధ్యక్ష పీఠాన్ని సొంతం చేసుకున్నారు. ప్రస్తుతం దేశాన్ని పట్టి పీడిస్తున్న అవినీతి, ఆర్థిక సంక్షోభం నుంచి గట్టెక్కించేందుకు తనకు 10వ అధ్యక్షుడిగా అవకాశం కల్పించాలన్న దిసనాయకే వినతిని శ్రీలంక ఓటర్లు మన్నించారు. 2022లో తీవ్ర ఆర్థిక సంక్షోభం శ్రీలంకను కుదిపేసిన తర్వాత నిర్వహించిన తొలి అధ్యక్ష ఎన్నిక ఇదే కావడం విశేషం. మరిన్ని వివరాలోకి వెళితే....**

ఈ ఎన్నికల్లో మొత్తం 38 మంది అభ్యర్థులు పోటీ చేశారు. అయితే ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘే, జనతా విముక్తి పెరమున(జేవీపీ)కి చెందిన అనూర కుమార దిసనాయకే, సమగి జన బలవేగయ(ఎస్జేబీ) నాయకుడు సజిత్ ప్రేమదాస మధ్య త్రిముఖ పోరు నెలకొంది. ఒపీనియన్ పోల్స్ ప్రకారం జేవీసీ నాయకుడు అనూర కుమారకే అధికార పీఠం దక్కే అవకాశం ఉంది. 13వేలకు పైగా పోలింగ్ కేంద్రాలలో మొత్తం 2.2 కోట్లకుపైగా ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ 75 శాతంగా నమోదైంది. అధ్యక్ష ఎన్నికల్లో మొత్తం పోలైన ఓట్లలో 42.31 శాతం ఓట్లు అనుర కుమార సాధించినట్లు శ్రీలంక ఎన్నికల కమిషన్ ప్రకటించింది. విపక్ష నేత సాజిత్ ప్రేమదాస 32.76 శాతం ఓట్లతో రెండో స్థానంలో నిలిచారు. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమసింఘేకు కేవలం 17 శాతం ఓట్లు మాత్రమే దక్కాయి. 2022లో ఆర్థిక సంక్షోభం తర్వాత అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో దేశ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన రణిల్.. ఆ దేశ ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టేందుకు ప్రయత్నించారు. అయితే అధ్యక్ష ఎన్నికల్లో ఆయన్ను శ్రీలంక ప్రజలు పూర్తిగా నిరాకరించారు.

### ఎవరీ దిసానాయకే..

దిసానాయకే ముదియన్సెలాగే అనుర కుమార దిసానాయకే 24 నవంబర్ 1968న శ్రీలంకలోని ఉత్తర మధ్య ప్రావిన్స్‌ని అనురాధపుర జిల్లాలోని తంబుతేగామా గ్రామంలో జన్మించారు . తండ్రి కూలీ. తల్లి గృహిణి, దిసానాయకేకి ఒక సోదరి కూడా ఉంది. ఆయన స్థానిక పాఠశాల విద్యను పూర్తి చేశారు. అయితే అనుర కుమార దిసనాయకే తన ఊరి నుంచి యూనివర్సిటీలో ప్రవేశం పొందిన తొలి వ్యక్తిగా నిలిచారు. మొదట్లో పెరడేనియా విశ్వవిద్యాలయంలో చదువుకున్నారు.. అయితే బెదిరింపుల కారణంగా అక్కడి నుంచి మారాల్సి వచ్చింది. తరువాత ఆయన కెలనియా విశ్వవిద్యాలయం నుంచి 1995లో భౌతిక శాస్త్రంలో పట్టభద్రుడయ్యారు. . 1987లో జెవిపి లో చేరాడు.

జనతా విముక్తి పెరమున అధికారాన్ని చేజిక్కించుకోవడానికి 1971, 1988-89లో రెండు సాయుధ తిరుగుబాట్లకు నాయకత్వం వహించింది. అయితే రెండు సందర్భాల్లోనూ విఫలమైంది. తిరుగుబాటలో ఇరువర్గాల వారు చనిపోయారు. 1990లో పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని స్వీకరించినప్పటి నుంచి జనతా విముక్తి పెరమున తుపాకీ రాజకీయాలకు దూరంగా ఉంది. కానీ రెండేళ్ల క్రితం వరకు జాతీయ రాజకీయాల అంచున ఉన్న పార్టీగా మిగిలిపోయింది . విక్రమసింఘే విధానాలు ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చాయి. అయితే ఐఎంఎఫ్ -ప్రేరిత పన్ను సంస్కరణలు పేదలకు భారంగా మారాయి. శ్రీలంకలో ఆర్థిక అసమానతలు, అవినీతిని అంతానికి వ్యతిరేకంగా డిస్సానాయకే, ఆయన పార్టీ చాలా మాసాల పాటు ప్రచారం చేసింది. ఇదే సమయంలో 1995లో సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ ఆర్గనైజర్ అయ్యారు. 1987-1989 జేవీపీ తిరుగుబాటు సమయంలో పూర్తిగా రాజకీయాలలో పాల్గొన్నారు. ఆయన జేవీపీలో వేగంగా ఎదిగారు. పార్టీ నాయకత్వంలో ప్రముఖ వ్యక్తిగా మారారు. 1995లో ఆయన సోషలిస్ట్ స్టూడెంట్స్ అసోసియేషన్ జాతీయ ఆర్గనైజర్గా నియమితుడయ్యారు. జేవీపీ సెంట్రల్ వర్కింగ్ కమిటీలో చేరారు. ఇలా 1998 నాటికి ఆయన జేవీపీ పొలిట్బ్యూరోలో స్థానం దక్కించుకున్నారు. ఈ సమయంలో జేవీపీ సోమవంశ అమరసింహ ఆధ్వర్యంలో ప్రధాన స్రవంతి రాజకీయాల్లోకి తిరిగి ప్రవేశించింది. మొదట్లో చంద్రికా కుమారతుంగ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చింది. 2000లో తొలిసారిగా శ్రీలంక పార్లమెంట్లోకి దిసానాయకే అడుగుపెట్టారు. 2004లోజెవిపి 39 పార్లమెంట్ స్థానాలను గెలుచుకుంది.



ఈ క్రమంలోనే చంద్రికా కుమారతుంగ ప్రభుత్వంలో అనుర కుమార దిసనాయకే.. వ్యవసాయం, పశుసంపద, భూములు, నీటిపారుదల శాఖల బాధ్యతలను నిర్వహించారు. 2005లో సునామీ సహాయాన్ని సమన్వయం చేసేందుకు ప్రభుత్వం, ఎల్టీటీఈ మధ్య ఉమ్మడి ఒప్పందానికి వ్యతిరేకంగా.. ప్రభుత్వం నుంచి అనుర కుమార దిసనాయకే, జేవీపీ నేతలు మంత్రులుగా వైదొలిగారు. ఫిబ్రవరి 2014లో సోమవంశ అమరసింగ్ తర్వాత జెవిపి కొత్త నాయకుడిగా దిసానాయకే ఎంపికయ్యారు. 2019లో జేవీపీ నుంచి అధ్యక్ష అభ్యర్థిగా పోటీ చేసి 3 శాతం ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. 2022లో శ్రీలంక ఆర్థిక సంక్షోభం తీవ్రరూపం దాల్చగా.. ప్రజల్లో ఉన్న అసంతృప్తిని అనుర కుమార దిసనాయకే ఆయుధంగా మార్చుకునేందుకు ప్రయత్నించారు. 2024 అధ్యక్ష ఎన్నికల్లో బరిలో నిలిచిన ఆయన.. శ్రీలంక ఆర్థిక వ్యవస్థను పునరుజ్జీవింపజేసేందుకు, తయారీ, వ్యవసాయం, ఐటీ రంగాలను అభివృద్ధి చేస్తానని దిసానాయక్ హామీ ఇచ్చారు

### ఆర్థిక మందగమనం సవాల్

శ్రీలంక కొత్త అధ్యక్షుడిగా మార్క్సిస్ట్ నేత అనుర కుమార దిసనాయకే 5.6 మిలియన్ల (42.3 శాతం ఓట్లు) సాధించారు. అయితే గతంలో 2019 అధ్యక్ష ఎన్నికలలో ఆయన అందుకున్న 3 శాతం మాత్రమే.. అయితే శ్రీలంకలో ఆర్థిక సంక్షోభం, అవినీతిని ఎదుర్కొనేందుకు ఆ దేశ ప్రజలు మార్క్సిస్ట్ విధానాల వైపు మొగ్గ చూపినట్టుగా తెలుస్తోంది. అనుర కుమార దిసనాయకే కూడా ఎన్నికల ప్రచారంలో అవినీతిపై పోరాడతానని స్పష్టం చేశారు. అయితే శ్రీలంక నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్న అనుర కుమార దిసనాయకే ముందు.. దేశ ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించే అతి పెద్ద సవాలు ఉంది.

### అనుర కుమార ట్వీట్..

శ్రీలంకలోని భారత హై కమిషనర్ సంతోష్ ఝా.. శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో ఘన విజయం సాధించిన అనుర కుమార దిసనాయకేను కలిసి అభినందనలు తెలిపారు. ఇరు దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి అనుర కుమార నాయకత్వంతో కలిసి పనిచేసేందుకు భారత్ సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

### అభినందనల వెల్లువ..

విజయానికి చేరువలో ఉన్న దిసానాయక్కు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. పదవీవిరమణ చేసిన విదేశాంగ మంత్రి అలీ సబ్రీ దిసానాయక్కు అభినందించిన వారిలో మొదటివారు. విక్రమసింఘే కోసం అలీ భారీగా ప్రచారం చేసిన అలీ శ్రీలంక ప్రజలు తీసుకున్న నిర్ణయాన్ని పూర్తిగా గౌరవిస్తాను అని అన్నారు. “ఒక దేశాన్ని నడిపించడం అంత తేలికైన పని కాదు. దిసానాయక్ నాయకత్వం శ్రీలంక అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఆశిస్తున్నాను.” అని ఎస్జెబి ఎంపీ, ప్రేమదాస మద్దతుదారు హర్ష డి సిల్వా పేర్కొన్నారు. ప్రేమదాసకు ఓటు వేయమని తమిళులను కోరిన తమిళ ఎంపీ ఎంఏ సుమంధిరన్ కూడా దిసానాయకే శుభాకాంక్షలు తెలిపారు.

2022లో శ్రీలంక ఆర్థిక వ్యవస్థ బాగా దెబ్బతింది. ఇది అప్పటి అధ్యక్షుడు గోటబయ రాజపక్సను నాటకీయంగా తొలగించి శ్రీలంక నుండి పారిపోవడానికి దారితీసింది. దీంతో అధికార పక్ష సభ్యులు మిగిలిన పదవీకాలంలో విక్రమసింఘేను కొనసాగించాలని కోరారు.

**- సత్యగోపాల్, హైదరాబాద్**



### మార్పు కోసం ఓటు

అధ్యక్షుడిగా ఎన్నికైన అనుర కుమార దిసనాయకే.. ప్రజలు మార్పు కోసం ఓటు వేశారని అన్నారు. ఈ విజయం అందరికీ చెందుతుందని చెప్పారు. “శతాబ్దాలుగా మనం పెంచుకున్న కల ఎట్టకేలకు సాకారం కాబోతోంది. ఈ ఘనత ఏ ఒక్క వ్యక్తి కృషి వల్ల సాధ్యం కాలేదు.. మీ వందల వేల మంది సమిష్టి కృషి వల్ల వచ్చింది. మీ నిబద్ధత మమ్మల్ని ఇంత దూరం తీసుకొచ్చింది.. అందుకు ఈ విజయం మనందరికీ చెందుతుంది” అనుర కుమార దిసనాయకే ఎక్స్లో పేర్కొన్నారు. ఆశ, నిరీక్షణతో వేచిఉన్న మిలియన్ల కొద్ది కళ్లు తమను ముందుకు నడిపిస్తాయని.. అంతా కలిసి శ్రీలంక చరిత్రను తిరిగి రాయడానికి సిద్దంగా ఉన్నామని చెప్పారు.

ఇవిఅయితే శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో మొదటి రౌండ్లో ఏ అభ్యర్థి కూడా విజేతగా ప్రకటించడానికి అవసరమైన 50 శాతం ఓట్లను అందుకోనందున రెండో రౌండ్ కౌంటింగ్ చేపట్టారు. ఇలా రెండో రౌండ్ కౌంటింగ్కు వెళ్లడం శ్రీలంక చరిత్రలో ఇదే తొలిసారి. ఈ ఎన్నికల్లో ప్రతిపక్ష నాయకుడు సజిత్ ప్రేమదాస రెండవ స్థానంలో, ప్రస్తుత అధ్యక్షుడు విక్రమసింఘే మూడవ స్థానంలో నిలిచారు.



సూర్య
విజయవాడ
మంగళవారం
24 సెప్టెంబర్ 2024





# ఇది సరికొత్త అధ్యాయం : ప్రధాని మోదీ

చెస్ ఒలింపియాడ్‌లో పసిడి సాధించిన భారత పురుషుల, మహిళల జట్లను ప్రధాని నరేంద్ర మోదీ అభినందించారు. ఈ విజయం భారత క్రీడారంగంలో సరికొత్త అధ్యాయమని కితాబిచ్చారు. అంతేగాక ఈ గెలుపు తరతరాలకు చెస్ ప్లేయర్లకు స్ఫూర్తిగా నిలుస్తుందని మోదీ పేర్కొన్నారు. బుడాపెస్ట్ వేదికగా జరిగిన చెస్ ఒలింపియాడ్‌లో భారత్ రెండు స్వర్ణాలతో అదరగొట్టిన విషయం తెలిసిందే. ప్రతిష్ఠాత్మక చెస్ ఒలింపియాడ్‌లో భారత్ స్వర్ణాలు గెలవడం ఇదే తొలిసారి. అంతకుముందు 2014, 2022లో పురుషుల జట్లు, 2022లో మహిళల జట్టు కాంస్యాలు గెలవడమే అత్యుత్తమ ప్రదర్శన. కాగా, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ కూడా భారత చెస్ ప్లేయర్లను అభినందించారు. రెండు స్వర్ణాలు సాధించిన చాంపియన్లను చూసి గర్విస్తున్నామని అన్నారు. అద్భుత తెలివి తేటలు, కఠోర శ్రమ, అంకితభావంతోనే ఈ విజయం సాధ్యమైందని అన్నారు. భారత మహిళల జట్టును రాహుల్ గాంధీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ దేశ కుమార్తెలు ఏమి సాధించగలరో మీరు నిరూపించారని పేర్కొన్నారు. ఆదివారం జరిగిన చివరి రౌండ్ భారత పురుషుల జట్టు స్లోవేనియాను 3.5–0.5తో ఓడించి బంగారు పతకాన్ని అందుకుంది. అయితే శనివారం పదో రౌండ్ ముగిసేసరికే పురుషుల జట్టుకు పసిడి ఖాయమైంది. స్లొవేనియాతో చివరి రౌండ్‌ను డ్రా చేసినా బంగారు పతకం వచ్చేది. కానీ భారత్ విజయఢంకా మోగించింది. అమెరికా రజతం, ఉజ్బెకిస్థాన్ కాంస్య పతకం కైవసం చేసుకున్నాయి.

# బంగ్లాతో భారత్ రెండో టెస్టుకు రెడీ




స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో భారత్ ఘనంగా బోణీ కొట్టింది. చెపాక్ వేదికగా జరిగిన తొలి టెస్టులో బంగ్లాదేశ్‌ను 280 పరుగుల భారీ తేడాతో చిత్తుగా ఓడించింది. అదే జోరులో రెండో టెస్టులోనూ ఘనంగా నెగ్గి సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయాలని టీమిండియా భావిస్తోంది. అయితే శుక్రవారం నుంచి ప్రారంభంకానున్న ఆఖరి టెస్టులో భారత తుదిజట్టు కూర్పుపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. స్పిన్‌కు స్వర్గధామంగా ఉండే చెపాక్ పిచ్‌పై భారత్ ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగింది. ఆస్ట్రేలియా పర్యటనకు సన్నద్ధం కావాలనే ఉద్దేశంతో జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్‌తో పాటు ఆకాశ్ దీప్‌ను తుది జట్టులోకి తీసుకున్నారని క్రికెట్ విశ్లేషకులు అభిప్రాయపడ్డారు. అయితే ఆకాశ్ దీప్ రెండు ఇన్నింగ్స్‌ల్లో కలిపి వేసిన ఓవర్లు 11 మాత్రమే. తొలి ఇన్నింగ్స్‌లో అయిదు ఓవర్లు బౌలింగ్ చేశాడు.వరుస బంతుల్లో రెండు వికెట్లు పడగొట్టాడు.

మరోవైపు బుమ్రా 21 ఓవర్లు, సిరాజ్ 20 ఓవర్లు బౌలింగ్ చేశారు. తొలి టెస్టులో క్రమంగా పిచ్ స్పిన్నర్లకు అనుకూలిస్తుండటంతో రోహిత్ రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజాకే ఎక్కువగా బంతిని అందించాడు. ఈ స్పిన్ జోడీ 56 ఓవర్లు బౌలింగ్ చేశారు. అశ్విన్ ఒక్కడే సెకండ్ ఇన్నింగ్స్‌లో 21 ఓవర్లు బౌలింగ్ చేయడం గమనార్హం. కాగా, రెండో టెస్టు వేదిక అయిన కాన్పూర్ కూడా స్పిన్‌కు గొప్పగానే అనుకూలిస్తుంది. దీంతో ఆఖరి టెస్టులో బౌలింగ్ దళంలో మార్పులు చేయాలని టీమిండియా మేనేజ్మెంట్ భావిస్తోంది. ఆకాశ్ దీప్ స్థానంలో అక్షర్ పటేల్‌ను తుది జట్టులోకి తీసుకురావాలని చూస్తోంది. ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ జట్టుకు మరింత విలువ జోడించగలడు. కాన్పూర్ వేదికగా భారత్ ఆడిన చివరి టెస్టులో అక్షర్ న్యూజిలాండ్‌పై ఆరు వికెట్లు (5/62, 1/23) సాధించాడు.

**బంగ్లాదేశ్ భారత్ ఆడే తుది జట్టు (అంచనా)...**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, రిషభ్ పంత్, అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, జస్‌ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్

**బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు ఎంపికైన టీమిండియా:**

రోహిత్ శర్మ (కెప్టెన్), యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్, విరాట్ కోహ్లి, కేఎల్ రాహుల్, సర్ఫరాజ్ ఖాన్, రిషభ్ పంత్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్ (వికెట్‌కీపర్), రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్, జస్‌ప్రీత్ బుమ్రా, యశ్ దయాల్.

# పంత్‌ను ధోనీతో పోల్చడం సరికాదు



బంగ్లాదేశ్‌తో తొలి టెస్ట్‌లో శతకం సాధించిన టీమిండియా స్టార్ వికెట్ కీపర్ రిషభ్ పంత్‌పై సర్వత్రా ప్రశంసల జల్లు కురుస్తోంది. దాదాపు 20 నెలల సుదీర్ఘ విరామం తర్వాత పంత్.. ఈ మ్యాచ్‌తోనే రెడ్ బాల్ క్రికెట్‌లోకి పునరాగమనం చేశాడు. రీఎంట్రీలో ఆడిన తొలి టెస్ట్‌లోనే శతకం సాధించి తన ఆటను ఘనంగా మొదలుపెట్టాడు. బంగ్లాదేశ్‌తో రెండో ఇన్నింగ్స్‌లో శతకం సాధించిన రిషభ్ పంత్.. ధోనీ టెస్ట్ శతకాల రికార్డ్‌ను సమం చేశాడు. భారత్ తరపున టెస్ట్‌ల్లో అత్యధిక శతకాలు నమోదు చేసిన వికెట్ కీపర్లుగా ఈ ఇద్దరూ సమంగా నిలిచారు. ఈ రికార్డ్‌కు ధోనీ ఎక్కువ ఇన్నింగ్స్‌లు తీసుకోగా.. పంత్ మాత్రం అత్యంత వేగంగా ఈ ఫీట్ సాధించాడు. ఈ క్రమంలోనే అభిమానులు టెస్ట్‌ల్లో ధోనీ కంటే రిషభ్ పంత్ అత్యుత్తమ వికెట్ కీపర్ అంటూ కొనియాడుతున్నారు. ఈ వాదనపై టీమిండియా మాజీ వికెట్ కీపర్ దినేశ్ కార్తీక్ స్పందించాడు. అప్పుడే ధోనీతో పంత్‌ను పోల్చడం సరికాదన్నాడు. ధోనీ కెరీర్ ముందు రిషభ్ పంత్ చాలా చిన్నోడని అభిప్రాయపడ్డాడు. 'ధోనీతో రిషభ్ పంత్‌ను పోల్చడం సరికాదు. రిషభ్ పంత్ కేవలం 34 టెస్ట్‌లు మాత్రమే ఆడాడు. ధోనీ ఇప్పటికే అత్యుత్తమ వికెట్ కీపర్‌గా గుర్తింపు పొంది ఆటకు వీడ్కోలు పలికాడు. కాబట్టి అతని స్థాయికి చేరుకునేందుకు రిషభ్ పంత్‌కు ఇంకాస్త సమయం ఇవ్వాలి. ఇప్పుడే ఓ నిర్ణయానికి రావడం సరికాదు. పంత్ ఇలానే ఆడితే మాత్రం భవిష్యత్తులో అత్యుత్తమ వికెట్ కీపర్‌గా మారతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. ధోనీ కేవలం కీపింగ్‌లోనే కాకుండా.. బ్యాటర్‌గా విలువైన పరుగులు చేశాడు. సారథిగా జట్టును అద్భుతంగా నడిపించాడు. టెస్ట్‌ల్లో భారత్‌ను అత్యుత్తమ స్థానానికి తీసుకెళ్లాడు.'అని దినేశ్ కార్తీక్ చెప్పుకొచ్చాడు. ఈ పోలికపై పంత్ స్పందిస్తూ.. బయటి వ్యక్తుల మాటలను తాను పట్టించుకోనని స్పష్టం చేశాడు. ఆటను ఆస్వాదిస్తూ తనదైన శైలిలో ఆడే ప్రయత్నం చేస్తానని చెప్పాడు. 'చెన్నై సూపర్ కింగ్స్‌కు చెపాక్ మైదానం హోమ్ గ్రౌండ్. ఇక్కడ మహీ భాయ్ చాలా క్రికెట్ ఆడాడు. నేను ఇప్పటికే ఇలాంటి పోలికలపై స్పందించాను. బయట వ్యక్తులు ఏం మాట్లాడుకుంటున్నారనేది నేను పట్టించుకోను. నా అత్యుత్తమ ఆటతీరును ఇచ్చేందుకు ప్రయత్నిస్తా. చెపాక్‌లో నా ఆటను ఆస్వాదించా'అని రిషభ్ పంత్ చెప్పుకొచ్చాడు.



# శ్రీలంక ఘన విజయం

గాలె వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన తొలి టెస్టులో శ్రీలంక ఘన విజయం సాధించింది. 63 పరుగుల తేడాతో నెగ్గి రెండు టెస్టుల సిరీస్‌ను ఘనంగా బోణీ కొట్టింది. ఆఖరి రోజు ఆట ఆరంభమైన 3.4 ఓవర్లకే లంక విజయ ఢంకా మోగించింది. 275 పరుగుల లక్ష్యంతో ఛేదన దిగిన న్యూజిలాండ్ 211 పరుగులకు కుప్పకూలింది. ఓవర్‌నైట్ స్కోరు 207/8తో ఇవాళ ఆటను ప్రారంభించిన న్యూజిలాండ్ నాలుగు పరుగులే చేసి చివరి రెండు వికెట్లు కోల్పోయింది. అయితే ఇవాళ ఆటపై క్రికెట్ ప్రపంచమంతా ఎంతో ఆసక్తిచూపించింది. విజయ సమీకరణం లంకు రెండు వికెట్లు, కివీస్‌కు 68 పరుగులుగా ఉండటంతో చివరి రోజు హోరాహోరీగా సాగుతుందని భావించారంతా. కానీ న్యూజిలాండ్ రైజింగ్ స్టార్ రచిన్ రవీంద్ర (92బీ 168 బంతుల్లో, 9 ఫోర్లు, 1 సిక్సర్) ఆదిలోనే ఔటవ్వడంతో శ్రీలంక విజయం లాంఛనమైంది. రచిన్ రవీంద్రను ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అయిన ప్రభత్ జయసూర్య వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. తర్వాతి ఓవర్‌లోనే విలియన్ రోర్కేను కూడా డకౌట్ చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. కాగా, ఇటీవల శ్రీలంక క్రికెట్ జట్టు సంచలన విజయాలు నమోదు చేస్తోంది. భారత్‌పై వన్డే సిరీస్ గెలిచింది. ఇంగ్లండ్ గడ్డపై టెస్టు మ్యాచ్ నెగ్గింది. తాజాగా సొంతగడ్డపై న్యూజిలాండ్‌ను చిత్తు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో శ్రీలంక 305 పరుగులు చేసింది. కామిందు మెండిస్ (114) శతకం సాధించాడు. కుశాల్ మెండిస్ (50) హాఫ్ సెంచరీ నమోదుచేశాడు. విలియమ్ రోర్కే (5/55) అయిదు వికెట్లు పడగొట్టాడు. న్యూజిలాండ్ మొదటి ఇన్నింగ్స్‌లో 340 పరుగులు చేసింది. లాథమ్ (70), డారిల్ మిచెల్ (57), గ్లెన్ ఫిలిప్స్ (49) రాణించారు. ప్రభత్ జయసూర్య (4/136) నాలుగు వికెట్లు తీశాడు. అనంతరం రెండో ఇన్నింగ్స్‌లో శ్రీలంక 309 పరుగులకు ఆలౌటైంది. కరుణరత్నె (83) టాప్ స్కోరర్. చండిమల్ (61), మాథ్యూస్ (50) అర్ధశతకాలు సాధించారు. అజాజ్ పటేల్ (6/90) వికెట్లతో విజృంభించాడు. ఇక ఛేదనలో కివీస్ 211 పరుగులకు ఆలౌటైంది. ప్రభత్ జయసూర్య (5/68) అయిదు, రమేశ్ మెండిస్ (3/83) మూడు వికెట్లు తీశారు.

## ఆరో స్థానంలో బంగ్లాదేశ్

వరల్ట్ టెస్టు ఛాంపియన్‌షిప్ (డబ్ల్యూటీసీ) ఫైనల్ బెర్తు రేసు రసవత్తరంగా సాగుతోంది. ఓ జట్టు విజయం ఇతర జట్లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. భారత్ వర్సెస్ బంగ్లాదేశ్, శ్రీలంక వర్సెస్ న్యూజిలాండ్ టెస్టు సిరీస్‌లు కొనసాగుతున్న నేపథ్యంలో డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో జట్ల స్థానాలు మారిపోయాయి. అగ్రస్థానంలో ఉన్న భారత్ తమ స్థానాన్ని మరింత పదిలం చేసుకుంది. కానీ మిగిలిన జట్లలో హైటెన్షన్ మొదలైంది. ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, ఇంగ్లండ్ వంటి స్ట్రాంగ్ టీమ్స్ ఫైనల్ బెర్తు అవకాశాల సమీకరణాలు మారుతున్నాయి. మొత్తంగా గత రెండు డబ్ల్యూటీసీలకు భిన్నంగా ఈసారి ఫైనల్ బెర్తు రేసు హోరాహోరీగా సాగుతోంది. తాజాగా బంగ్లాదేశ్‌పై భారత్ 280 పరుగులు, న్యూజిలాండ్‌పై శ్రీలంక 63 పరుగుల తేడాతో ఘన విజయం సాధించడంతో...పాయింట్ల పట్టికలో టీమ్స్ ఆర్డర్ మారిపోయాయి. నాలుగో స్థానంలో ఉన్న బంగ్లాదేశ్ ఆరో స్థానానికి పడిపోయింది. న్యూజిలాండ్ మూడు నుంచి జారి నాలుగో స్థానంలోకి వెళ్లింది. శ్రీలంక మూడో స్థానానికి దూసుకొచ్చింది. డబ్ల్యూటీసీ పాయింట్ల పట్టికలో ప్రస్తుతం భారత్ (71.67), ఆస్ట్రేలియా (62.50), శ్రీలంక (50), న్యూజిలాండ్ (42.85), ఇంగ్లండ్ (42.19), బంగ్లాదేశ్ (39.29), దక్షిణాఫ్రికా (38.89), పాకిస్థాన్ (19.05), వెస్టిండీస్ (18.52) వరుసగా ఉన్నాయి.

# చరిత్ర సృష్టించిన జస్‌ప్రీత్ బుమ్రా



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఈ ఏడాది మూడు ఫార్మాట్లలో అత్యధిక వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా నిలిచాడు. బంగ్లాదేశ్‌తో చెన్నై వేదికగా ఆదివారం ముగిసిన టెస్ట్‌లో 5 వికెట్లు తీయడం ద్వారా ఈ ఫీట్ సాధించాడు. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో నాలుగు వికెట్లు తీసిన బుమ్రా.. రెండో ఇన్నింగ్స్‌లో ఓ కీలక వికెట్ పడగొట్టాడు. దాంతో ఈ మ్యాచ్‌లో భారత్ 280 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. రెండో ఇన్నింగ్స్‌లో జాకీర్ హసన్‌ను ఔట్ చేయడం ద్వారా బుమ్రా అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. ఈ ఏడాది మూడు ఫార్మాట్లలో కలిపి బుమ్రా 47 వికెట్లు తీసాడు. మొత్తం 14 మ్యాచ్‌లు 20 ఇన్నింగ్స్‌లోనే ఈ ఫీట్ సాధించాడు. ఈ జాబితాలో బుమ్రా తర్వాత హాంగ్ కాంగ్ బౌలర్ ఎహ్‌సన్ ఖాన్ ఉన్నాడు. 26 ఇన్నింగ్స్‌ల్లో 46 వికెట్లు తీసాడు. వానిందు హసరంగా 20 ఇన్నింగ్స్‌ల్లో 43 వికెట్లు తీయగా.. జోష్ హజెల్ వుడ్ కూడా 23 ఇన్నింగ్స్‌ల్లో 43 వికెట్లు పడగొట్టాడు. వచ్చే నాలుగు నెలల్లో టీమిండియా మరో 9 టెస్ట్ మ్యాచ్‌లు ఆడనుంది. బంగ్లాదేశ్‌తో కాన్పూర్ వేదికగా సెప్టెంబర్ 27 నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్ నుంచి బుమ్రాకు విశ్రాంతి కల్పిస్తారని ప్రచారం జరిగినా.. బీసీసీఐ అతన్ని రెండో టెస్ట్‌కు ఎంపిక చేసింది. కాన్పూర్ పిచ్ స్పిన్‌కు అనుకూలంగా ఉంటుంది. ఎక్స్‌ట్రా స్పిన్నర్‌ను తీసుకుంటే.. బుమ్రాను తుది జట్టు నుంచి తప్పించవచ్చు. బుమ్రాను ఆడించాలనుకుంటే మాత్రం మరో పేసర్ బెంచ్‌కు పరిమితమవుతాడు.

# ఆస్ట్రేలియాను చిత్తు చేసిన భారత్

## సిరీస్ కైవసం




ఆస్ట్రేలియా అండర్–19తో జరుగుతున్న యూత్ వన్డే సిరీస్‌లో భారత్ కుర్రాళ్లు దుమ్మురేపారు. భారత్ వేదికగానే జరుగుతున్న ఈ మూడు వన్డేల సిరీస్‌ను 2–0తో మరో మ్యాచ్ మిగిలి ఉండగానే కైవసం చేసుకున్నారు. పుదేచ్చరీ వేదికగా సోమవారం జరిగిన రెండో వన్డేలో సమష్టిగా రాణించిన భారత అండర్ 19 టీమ్ 9 వికెట్ల తేడాతో విజయం సాధించింది. పుదేచ్చరీ వేదికగానే జరిగిన తొలి వన్డేలోనూ 7 వికెట్లతో గెలుపొందింది. రెండో వన్డేలో ముందుగా బ్యాటింగ్ చేసిన ఆస్ట్రేలియా 49.3 ఓవర్లలో 176 పరుగులకు కుప్పకూలింది. అడిసన్ షెరిఫ్(61 బంతుల్లో 2 ఫోర్లతో 39) టాప్ స్కోరర్‌గా నిలవగా మిగతా బ్యాటర్లు దారుణంగా విఫలమయ్యారు. భారత కుర్రాళ్లలో సమర్థ్ నాగ్‌రాజ్, మహమ్మద్ ఇనాన్, కిరణ్ కోర్మలే రెండేసి వికెట్లు తీయగా.. యుధజిత్ గుహ, హార్దిక్ రాజ్ తలో వికెట్ తీసారు. అనంతరం భారత అండర్ 19 జట్టు 22 ఓవర్లలో వికెట్ నష్టానికి 177 పరుగులు చేసి సునాయస విజయాన్నందుకుంది. సాహిల్ పరాఖ్(75 బంతుల్లో 14 ఫోర్లు, 5 సిక్స్‌లతో 109 నాటౌట్) అజేయ శతకంతో భారత విజయంలో కీలక పాత్ర పోషించగా.. అభిజ్ఞాన్ కుండూ(53 నాటౌట్) హాఫ్ సెంచరీతో రాణించాడు. ఆసీస్ బౌలర్లలో హ్యారీ హెూక్సెత్రా ఏకైక వికెట్ సాధించాడు. ఈ సిరీస్‌లో భారత కుర్రాళ్ల ముందు ఆసీస్ యంగ్ ప్లేయర్లు తేలిపోయారు. అప్‌కమింగ్ అండర్ 19 ప్రపంచకప్‌తో పాటు భవిష్యత్తు స్టార్లను వెలికి తీసేందుకు ఐసీసీ యూత్ వన్డే సిరీస్‌లను నిర్వహిస్తూ ఉంటుంది. భారత్ గడ్డపై మూడు వన్డేల సిరీస్‌తో పాటు రెండు అనధికారిక టెస్ట్‌లు ఆడేందుకు యంగ్ ఆస్ట్రేలియా ఇక్కడికి వచ్చింది. ఇప్పటికే వన్డే సిరీస్‌ను కైవసం చేసుకున్న భారత కుర్రాళ్లు.. క్లీన్ స్వీప్‌పై గురిపెట్టారు. ఇరు జట్ల మధ్య మూడో వన్డే సెప్టెంబర్ 26న జరగనుంది.



# పూరన్ విధ్వంసం

● సిక్సర్ల వర్షంతో రికార్డు ఛేజింగ్

వెస్టిండీస్ విధ్వంసకర ప్లేయర్ నికోలస్ పూరన్ పొట్టి ఫార్మాట్‌లో సూపర్ ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ట్రింబాగో నైట్ రైడర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న పూరన్.. ట్రిండాడ్ వేదికగా సెయింట కిట్స్ అండ్ నేవిస్ పేట్రియట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో విధ్వంసం సృష్టించాడు. ఆరు ఫోర్లు, ఏడు సిక్సర్లుతో విరుచుకుపడ్డాడు. 43 బంతుల్లో అజేయంగా 93 పరుగులు చేశాడు. పూరన్ ధాటికి మరో తొమ్మిది బంతులు మిగిలుండగానే ట్రింబాగో నైట్ రైడర్స్ ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ట్రిండాడ్‌లో వేదికలో పరుగుల పరంగా ఇదే అత్యంత విజయవంతమైన ఛేదన. మొదట బ్యాటింగ్ చేసిన పేట్రియట్స్ నిర్ణీత 20 ఓవర్లలో నాలుగు వికెట్లు కోల్పోయి 193 పరుగులు చేసింది. కెప్టెన్ ఆండ్రీ ఫ్లెచర్ (93బీ 61 బంతుల్లో, 4 ఫోర్లు, 6 సిక్సర్లు), మేయర్స్ (60బీ 30 బంతుల్లో, 8 ఫోర్లు, 3 సిక్సర్లు) మెరుపు ఇన్నింగ్స్ ఆడారు. అనంతరం ఛేదనకు దిగిన నైట్ రైడర్స్ 18.3 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని సాధించింది. వన్‌డౌన్‌లో వచ్చిన పూరన్ ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఎడాపెడా బౌండరీలో స్కోరుబోర్డు పరుగులు పెట్టించాడు. పూరన్‌తో పాటు ఓపెనర్ జేసన్ రాయ్ (64బీ 34 బంతుల్లో, 6 ఫోర్లు, 4 సిక్సర్లు) కూడా సత్తాచాటాడు. ట్రింబాగో నైట్ రైడర్స్‌కు పొలార్డ్ సారథి బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. కాగా, టీ20ల్లో సూపర్ ఫామ్‌లో ఉన్న పూరన్ ఇటీవల ఆల్‌టైమ్ రికార్డు నెలకొల్పిన విషయం తెలిసిందే. ఓ క్యాలెండర్ ఇయర్‌లో టీ20ల్లో అత్యధిక సిక్సర్లు సాధించిన ఆటగాడిగా రికార్డు సాధించాడు. తొమ్మిదేళ్లుగా కొనసాగుతున్న క్రిస్ గేల్ రికార్డును బద్దలుకొట్టాడు. గేల్ పేరిట ఉన్న 2015లో 135 సిక్సర్ల రికార్డును బ్రేక్ చేశాడు. అయితే ఈ జాబితాలో తర్వాతి మూడు స్థానాల్లోనూ గేల్‌యే ఉన్నాడు. 2012లో గేల్ 121 సిక్సర్లు, 2011లో 116 సిక్సర్లు, 2016లో 112 సిక్సర్లు సాధించాడు.

జస్‌ప్రీత్ బుమ్రాపై ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్

# స్టీవ్ స్మిత్ ప్రశంసల జల్లు



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై ఆస్ట్రేలియా స్టార్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ ప్రశంసల జల్లు కురిపించాడు. బుమ్రా అత్యుత్తమ ఆల్ ఫార్మాట్ బౌలర్ అని, ఎలాంటి కండిషన్స్‌లోనైనా బ్యాటర్లను ఇబ్బంది పెట్టగలని చెప్పాడు. అప్‌కమింగ్ బోర్డర్ గవాస్కర్ 2024 సిరీస్‌లో బుమ్రాను ఎదుర్కోవడం తమకు అదిపెద్ద సవాల్ అని అభిప్రాయపడ్డాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో టీమిండియా ఐదు టెస్ట్‌ల సిరీస్ ఆడనుంది. నవంబర్ 22 నుంచి ఆసీస్ గడ్డపై ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఆసీస్ గడ్డపై జరిగిన గత రెండు బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలను భారత్ గెలుచుకున్న విషయం తెలిసిందే. ఈ సారి కూడా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలనుకుంటుంది. పెర్త్ వేదికగా నవంబర్ 22న ప్రారంభమయ్యే తొలి టెస్ట్‌తో ఈ సిరీస్ ప్రారంభం కానుంది.

ఈ సిరీస్‌లో భారత్ విజయం సాధించాలంటే జస్‌ప్రీత్ బుమ్రా రాణించడం చాలా కీలకం. ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ ఇయాన్ చాపెల్ సైతం ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేశాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ గురించి అధికారిక బ్రాడ్‌కాస్టర్ స్టార్ స్పోర్ట్స్ ఛానెల్‌లో మాట్లాడిన స్మిత్.. బుమ్రా గురించి ప్రత్యేకంగా మాట్లాడాడు. 'జస్‌ప్రీత్ బుమ్రా అసాధారణమైన బౌలర్. కొత్త, పాత బంతి అనే తేడా లేకుండా బుమ్రా చెలరేగుతాడు. ఆ నైపుణ్యం అతనికి ఉంది. మూడు ఫార్మాట్లలో అతనే అత్యుత్తమ బౌలర్. బుమ్రాను ఎదుర్కోవడం ఎప్పటికీ అతిపెద్ద సవాలే.'అని స్మిత్ చెప్పుకొచ్చాడు. మిడిలార్డర్‌లో ఆడే స్మిత్.. గత రెండు సిరీస్‌ల్లో ఓపెనర్‌గా బరిలోకి దిగాడు. భారత్‌తో సిరీస్‌లో కూడా అతను ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. అయితే ఓపెనర్‌గా అతనికి మెరుగైన రికార్డులు లేవు. నాలుగు మ్యాచ్‌ల్లో ఓపెనింగ్ చేసిన స్మిత్ ఓ హాఫ్ సెంచరీతో 171 పరుగులు మాత్రమే చేశాడు. ఇప్పటి వరకు 109 టెస్ట్‌లు ఆడిన స్మిత్ 10 వేల పరుగుల మైలురాయికి చేరువలో ఉన్నాడు. ప్రస్తుతం అతను 56.97 సగటుతో 9685 పరుగులు చేశాడు. 2018లో టెస్ట్ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసిన బుమ్రా.. 37 మ్యాచ్‌ల్లో 20.51 సగటుతో 164 వికెట్లు తీసాడు. బుమ్రా బౌలింగ్‌లో ఇప్పటి వరకు 114 బంతులు ఎదుర్కొన్న స్మిత్ 52 పరుగులు చేసి ఒకసారి ఔటయ్యాడు. గతంలో బుమ్రా బౌలింగ్‌ను స్మిత్ సమర్థవంతంగా ఆడాడు.

## భారత్ పేస్ విభాగం చాలా బలంగా ఉందని




టీమిండియా పేస్ విభాగంపై పాకిస్థాన్ మాజీ క్రికెటర్ బసిత్ అలీ ప్రశంసల జల్లు కురిపించాడు. భారత పేస్ విభాగం చాలా బలంగా ఉందని కొనియాడాడు. ఒకప్పుడు తమ జట్టులో స్టార్ పేసర్లు ఉండేవారని, ఇప్పుడు టీమిండియాలోకి ఆ స్థాయి బౌలర్లు వచ్చారని తెలిపాడు. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ 2024 కోసం ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న భారత జట్టుకు బసిత్ అలీ ఓ కీలక సూచన చేశాడు. యువ పేసర్ మయాంక్ యాదవ్‌ను ఈ సిరీస్‌కు సిద్ధం చేయాలని భారత సెలెక్టర్లకు సూచించాడు. తన పేస్‌తో మయాంక్ యాదవ్ ఆసీస్ ఆటగాళ్లను ఇబ్బంది పెడుతాడని పేర్కొన్నాడు. 'బంగ్లాదేశ్‌తో భారత పేసర్లు ఆడిన తీరును చూస్తుంటే రెండు కళ్లు చాలడం లేదు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చారు. మరొక సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ లేకుండానే టీమిండియా బరిలోకి దిగింది. భారత పేసర్లను చూస్తుంటే ఒకప్పుడు మా జట్టులోని షోయబ్ అక్తర్, వకార్ యూనిస్, వసీమ్ అక్రమ్ గుర్తుకొస్తున్నారు. ప్రస్తుత భారత పేసర్లకు తోడుగా యువ బౌలర్ మయాంక్ యాదవ్ కూడా చేరితే తిరుగుండదు. అతని పేస్‌కు బౌన్స్ తోడైతే ప్రత్యర్థి బ్యాటర్లకు చుక్కలే. ఆసీస్ గడ్డపై బౌన్స్ పక్కాగా ఉంటుంది.

# పుష్ప-2 కౌంట్‌డౌన్ స్టార్ట్



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అందరి దృష్టి పుష్ప-2 దిరూల్ మీదే. ఈ సినిమాకున్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ముఖ్యంగా భారతీయ సినీ పరిశ్రమ యావత్ ఎదురుచూస్తున్న సినిమా ఇది. అది మన తెలుగు సినిమా కావడం గర్వకారణం. ఇక 'పుష్ప-2' ది రూల్.. డిసెంబరు 6న ప్రారంభం కానున్న పుష్పరాజ్ రూల్‌కు కౌంట్‌స్టార్ అయ్యింది. మరో 75 రోజుల్లో అంటే డిసెంబరు 6న పుష్ప-2 రూల్ బాక్సాఫీస్‌పై ప్రారంభం కానుంది. ప్రతి సీన్‌కు గూజ్‌బంప్స్‌తో పాటు పుష్ప ది రూల్‌కు అందరూ ఫిదా అయిపోవాల్సిందే అంటున్నారు చిత్ర మేకర్స్. పుష్ప దిరైజ్‌తో బార్డర్‌లు దాటిన ఇమేజ్‌తో.. అద్వితీయమైన నటనతో.. ఎవరూ ఎక్స్‌పెక్ట్ చేయని క్రేజ్‌తో దూసుకపోతున్న ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప-2'లో మైస్మరైజింగ్ నటన కోసం, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్ టేకింగ్..మేకింగ్.. కోసం అందరూ ఎంతగానో ఎదురుచూస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ సంస్థల పతాకంపై ప్రముఖ నిర్మాతలు, నవీన్ ఏర్నేని, వై రవిశంకర్‌లు ఈ చిత్రాన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ చిత్రం నుంచి వచ్చిన రెండు సాంగ్స్, టీజర్‌కు ఎంతటి అనూహ్యమైన స్పందన వచ్చిందో తెలిసిందే. దేవి శ్రీప్రసాద్ అందించిన అందించిన ట్రెండీ పాటలకు అద్వితీయమైన స్పందన వచ్చింది. ఇక పుష్ప-2 ది రూల్ నుండి రానున్న ప్రతి ప్రమోషనల్ కంటెంట్ కూడా అంతే క్రేజీతో రాబోతుంది. ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో వున్న ఈ చిత్రం, మరోవైపు నిర్మాణానంతర పనులను కూడా శరవేగంగా జరుపుకుంటోంది. కంటెంట్ పరంగానే కాకుండా టెక్నికల్‌గా కూడా పుష్ప-2 అత్యున్నత స్థాయిలో వుండబోతుంది. మీరు ఎంత ఎక్స్‌పెక్ట్ చేసిన అంతకు మించి తగ్గేదేలేలా పుష్ప-2 వుండబోతుందని హింట్ ఇస్తున్నారు మేకర్స్... ఇక డిసెంబరు 6న అందరూ పుష్ప ది రూల్ దే అని ఎదురుచూస్తున్నారు.



# 2025, మార్చి 28న 'హరి హర వీర మల్లు'

సినీ రంగంలో తిరుగులేని కథానాయకుడిగా పేరు సంపాదించుకున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, రాజకీయ రంగంలోనూ అదే స్థాయిలో రాణిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్, ప్రజాసేవలో పూర్తిగా నిమగ్నమై ఉన్నారు. దీంతో సినిమాలకు ఆయన సమయం కేటాయించలేకపోతున్నారు. పవన్ కళ్యాణ్‌ను మళ్ళీ వెండితెరపై చూసుకొని, థియేటర్లలో అసలుసిసలైన పండగ వాతావరణాన్ని తీసుకురావాలని.. అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు అభిమానుల ఎదురుచూపులు ఫలించబోతు న్నాయి. వారి సుదీర్ఘ నిరీక్షణకు ముగింపు పలుకుతూ, ప్రతిష్టాత్మక చిత్రం 'హరి హర వీర మల్లు పార్ట్-1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' 2025, మార్చి 28వ తేదీన భారీస్థాయిలో విడుదలకు సిద్ధమవుతోంది. 'హరి హర వీర మల్లు' చిత్రం లో పవన్ కళ్యాణ్ మొదటిసారి చారిత్రాత్మక యోధుడి పాత్రలో కనిపిం నున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత, ఈ సినిమా యొక్క మిగిలిన చిత్రీకరణను పూర్తి చేయడానికి పవన్ కళ్యాణ్ రంగంలోకి దిగారు. చిత్ర బృందంలోని ప్రతి ఒక్కరూ ఆయన విలువైన సమయాన్ని వృథా చేయకుండా పక్కా ప్రణాళికతో చిత్రీకరణకు ఏర్పాట్లు చేశారు. విరామం తరువాత కూడా యోధుడి పాత్రకు తగ్గట్టుగా పవన్ కళ్యాణ్ తన రూపాన్ని మలచుకొని అందరినీ ఆశ్చర్యపరుస్తున్నారు. ఆయన రూపం, ఆహార్యం చూసేందుకు రెండు కళ్ళు సరిపోవు. పవన్ కళ్యాణ్ రాకతో చిత్ర బృందం రెట్టింపు ఉత్సాహంతో భారీ యుద్ధ సన్నివేశ చిత్రీకరణను ప్రారంభించింది. 'హరి హర వీర మల్లు' సినిమా కొత్త షెడ్యూల్ సెప్టెంబర్ 23న విజయవాడలో ప్రారంభమైంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీ యుద్ధ సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. దిగ్గజ కళా దర్శకుడు తోట తరణి ఆధ్వర్యంలో చిత్ర బృందం భారీ సెట్‌ను నిర్మించింది. ఈ భారీ యుద్ధ సన్నివేశాలను.. 400 మంది ఫైటర్లతో పాటు, భారీ సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులతో చిత్రీకరిస్తున్నారు.

# 'మిస్టర్ సెలెబ్రిటీ' నుంచి సాంగ్ రిలీజ్



ప్రస్తుతం కొత్త తరం తీస్తున్న, నటిస్తున్న చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సక్సెస్ అవుతున్నాయి. కొత్త కాన్సెప్ట్, కథలకే ఆడియెన్స్ మొగ్గు చూపుతున్నారు. ఈ క్రమంలో సుదర్శన్ పరుచూరి హీరోగా మిస్టర్ సెలెబ్రిటీ అనే సినిమా రాబోతోన్న సంగతి తెలిసిందే. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్. పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవికిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మీ శరత్ కుమార్, శ్రీ దీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఇది వరకు మిస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. తాజాగా మిస్టర్ సెలెబ్రిటీ నుంచి ఓ మెలోడీ పాటను మాచో స్టార్ గోపీచంద్ రిలీజ్ చేశారు. నీ జతగా అంటూ సాగే ఈ మెలోడీ పాటను గణేశా రచించగా.. జావెద్ అలీ ఆలపించారు. వినోద్ యాజమాన్య చక్కటి సోల్ ఫుల్ బాణీని అందించారు. ఇక ఈ పాటను రిలిజ్ చేసిన అనంతరం గోపీచంద్ మాట్లాడుతూ.. 'పరుచూరి వెంకటేశ్వరరావు గారి మనవడు హీరోగా చేస్తున్నాడు. ఈ మూవీ టీజర్‌ను చూశాను. చాలా బాగుంది. ఇప్పుడు పాటను రిలీజ్ చేశాను. అది కూడా చాలా బాగుంది. చిత్రయూనిట్‌కు ఆల్ ది బెస్ట్. చిత్రం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.

# 'జాక్- కొంచెం క్రాక్' శరవేగంగా జరుగుతోన్న షూటింగ్



సిద్ధు జొన్నలగడ్డ.. రీసెంట్‌గా డీజే టిల్లు చిత్రానికి సీక్వెల్ టిల్లు స్క్వేర్తో బ్లాక్ బస్టర్ అందుకున్న సంగతి తెలిసిందే. ఈయన కథాయకుడిగా బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో రూపొందుతోన్న తాజా చిత్రం 'జాక్'. 'కొంచెం క్రాక్' ట్యాగ్ లైన్. విలక్షణమైన సినిమాలు చేయటానికి ఇష్టపడే సిద్ధు జొన్నలగడ్డ, బొమ్మరిల్లు భాస్కర్ కాంబోలో మరో కొత్త జోనర్ మూవీగా జాక్ తెరకెక్కుతోంది. ఆడియెన్స్‌కు ఓ సరికొత్త ఎక్స్‌పీరియెన్స్‌ను అందించే చిత్రంగా ఇది రూపొందుతోంది. శ్రీవెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్‌పై సీనియర్ ప్రొడ్యూసర్ బివిఎస్ఎన్.ప్రసాద్ ఈ మూవీని నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ నేపాల్‌లో శరవేగంగా జరుగుతోంది. ప్రకాష్ రాజ్, వైష్ణవి చైతన్య తదితరులపై కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు. సోమవారం చిత్ర దర్శకుడు బొమ్మరిల్లు భాస్కర్ పుట్టిన రోజు. ఈ సందర్భంగా సెట్స్‌లో ఆయన బర్త్‌డే సెలబ్రేషన్స్‌జరిగాయి. హీరో సిద్ధు జొన్నలగడ్డ, హీరోయిన్ వైష్ణవి చైతన్య, నిర్మాత బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్, ప్రకాష్ రాజ్ సహా చిత్ర యూనిట్ పాల్గొనగా బొమ్మరిల్లు భాస్కర్ కేట్ కట్ చేశారు. 'జాక్- కొంచెం క్రాక్' సినిమా 80 శాతం పైగానే చిత్రీకరణ పూర్తయ్యింది. అచ్చు రాజమణి ఈ సినిమాకు సంగీతాన్ని అందిస్తున్నారు.

# 'శారీ' చిత్రం నుండి "ఐ వాంట్ లవ్" లిరికల్ వీడియో



విలక్షణ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ డెన్ నుండి 'శారీ' అనే చిత్రం రాబోతోంది. పాన్ ఇండియా మూవీగా తెలుగు, హిందీ, తమిళ, మరియు మళయాళ భాషల్లో ఈ చిత్రాన్ని నవంబర్ లో విడుదల చేయనున్నారు. గిరి కృష్ణకమల్ దర్శకత్వంలో 'శారీ'ని ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త రవివర్మ ఈ చిత్రాన్ని నిర్మించారు. సత్య యాదు, ఆరాధ్య దేవి హీరో హీరోయిన్లుగా పలు నిజజీవిత సంఘటనల ఆధారా లతో సైకలాజికల్ థ్రిల్లర్‌గా 'శారీ' మూవీ రూపొందుతోంది.


రామ్‌గోపాల్‌వర్మ ఎప్పటికప్పుడు సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ జనాన్ని రంజింప చేస్తూ ఉంటారు. తన మొదటి చిత్రం 'శివ'లో కొన్ని సన్నివేశాలను ప్రప్రధమంగా స్టడీ క్యామ్‌తో చిత్రీకరించి సినిమా పరిశ్రమకు సరికొత్త సాధనాన్ని పరిచయం చేసారు. అలాగే రక్త చరిత్ర చిత్రంతో డిజిటల్ కెమెరాలను పరిచయం చేసి రీల్స్ లేకుండా ఫిలిం లాబ్స్‌ని మూయించారు. ఇప్పుడేమో మ్యూజిక్ రంగంలో మ్యూజిక్ డైరెక్టర్స్, గీత రచయితలకు, సింగర్స్‌కు పనిలేకుండా చేసేలా వున్నారు. ఇక విషయానికొద్దాం.... ఆర్జీవీ డెన్ నుండి ఆర్జీవీ ఆర్వీ ప్రొడక్షన్ బ్యానర్ లో రాబోతున్న 'శారీ' సినిమాతో రామ్ గోపాల్ వర్మ ఈ సారి ఎఐ లేటెస్ట్ టెక్నాలజీని మ్యూజిక్ డిపార్ట్మెంట్ లో ప్రయోగించారు.

# 'మజాకా', ఫస్ట్ లుక్ లాంచ్



శ్రీపుల్స్ స్టార్ సందీప్ కిషన్ ల్యాండ్‌మార్క్ 30వ సినిమాకి ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన దర్శకత్వం వహిస్తున్నారు. మాస్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్, హాస్య మూవీస్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తాసహ నిర్మాత. ఈ హెల్తీ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్, రిలీజ్ టైం రివిల్ చేయడం ద్వారా మేకర్స్ ప్రమోషన్‌లను ప్రారంభించారు. సందీప్‌కిషన్30కి 'మజాకా' అనే టైటిల్ పెట్టారు, టైటిల్ ఎంటర్టైన్మెంట్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుంది. ఫస్ట్ లుక్ పోస్టర్ లో సందీప్ కిషన్ పర్ఫెక్ట్ సంక్రాంతి బుల్లోడుగా కనిపించారు. సంప్రదాయ పట్టు పంచె, చొక్కా ధరించి, తన భుజంపై పెద్ద టేప్ రికార్డర్‌తో కుర్చీపై కూర్చుని కనిపించారు. సంక్రాంతి పండగని తలపించిన ఈ ఫస్ట్ లుక్ అదిరిపోయింది. కలర్‌ఫుల్‌గా వున్న ఫస్ట్ లుక్ ప్లజెంట్ ఎక్స్ పీరియన్స్‌ని అందిస్తుంది.


# 'మారెమ్మ' లుక్



విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి అప్డేట్లు వస్తూనే ఉన్నాయి. విష్ణు చెప్పినట్టుగా ప్రతీ సోమవారం కన్నప్ప నుంచి అప్‌డేట్లు వస్తూనే ఉన్నాయి. కన్నప్ప మూవీ నుంచి రివీల్ చేస్తున్న కారెక్టర్లు, వారి ఫస్ట్‌లుక్ పోస్టర్లకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటి వరకు శరత్ కుమార్, మధుబాల, దేవరాజ్, ముఖేష్ రిషి, మంచు అవ్రామ్, అర్పిత్ రంకా, అక్షయ్ కుమార్ పాత్రలకు సంబంధించి లుక్‌ను విడుదల చేశారు. గతవారం కన్నప్ప నుంచి విధేయుడు, స్నేహితుడు అంటూ తిన్నడు ఉపయోగించే గుర్రం టిక్కి లుక్‌ను రిలీజ్ చేశారు. ఇక ఈ సోమవారం కన్నప్ప నుంచి మారెమ్మ పాత్రకు సంబంధించిన లుక్‌ను రిలీజ్ చేశారు. నటి ఐశ్వర్య ఈ మారెమ్మ లుక్‌లో అందరినీ భయపెట్టేలా ఉన్నారు. అడివిని పీడించే అరాచకం మారెమ్మ.. కుతంత్రమే ఆమె మంత్రం అంటూ రిలీజ్ చేసిన పోస్టర్ అందరినీ ఆకట్టుకునేలా ఉంది.ఇప్పటికే కన్నప్ప టీజర్‌తో సినిమా మీద మంచి హైప్ ఏర్పడింది. విష్ణు మంచు టైటిల్ రోల్‌లో కనిపించనున్న కన్నప్ప అత్యంత ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌గా రాబోతోంది.

# మా అన్నయ్య సూర్య 'సత్యం సుందరం' చూసి చాలా ప్రౌడ్‌గా హగ్ చేసుకున్నారు... కార్తి

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్ లో రాబోతున్న హెూల్సమ్ ఎంటర్‌టైనర్ 'సత్యం సుందరం'. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబర్ 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో హీరో కార్తి విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలని పంచుకున్నారు.



**సత్యం సుందరం ప్రాజెక్ట్ ఎలా స్టార్ట్ అయ్యింది ? కథ ఎలా వుండబోతోంది?**

96 సినిమా తర్వాత డైరెక్టర్ ప్రేమ్ కుమార్ చేస్తున్న సినిమా ఇది. 96కి చాలా ఫాలోయింగ్ వవుంది. దాదాపు ఆరేళ్ళ తర్వాత ఆయన నుంచి వస్తున్న సినిమా. రెండేళ్ళ క్రితం నా కోసం ప్రేమ్ దగ్గర ఓ కథ వుందని నా ఫ్రెండ్ చెప్పాడు. కానీ ఆయన నాకు చెప్పడానికి భయపడుతున్నారు. నేనే మెసేజ్ చేశాను. అప్పుడాయన ఈ స్క్రిప్ట్ ని చదవమని ఇచ్చారు. స్క్రిప్ట్‌ని ఒక అద్భుతమైన నవల రాశారు. మొత్తం చదివాను. చాలా చోట్ల ఆనందంలో కన్నీళ్ళు వచ్చాయి. ఇలాంటి కథ ఎలా రాస్తారని అనిపించింది. నాకు కే విశ్వనాథ్ గారి సినిమాలు ఇష్టం. కానీ ఇప్పుడు అలాంటి కథలు రావడం లేదు. ఈ కథ చదివినప్పుడు అలాంటి ఒక మంచి సినిమా అవుతుందనిపించింది. చాలా రేర్ స్క్రిప్ట్. డిఫినెట్ గా చేయాలనిపించింది. మనలోని చాలా ప్రశ్నలు సమాధానం ఇచ్చే కథ ఇది. అన్నయ్యకి కథ చదవమని చెప్పాను. అన్నయ్యకి చాలా నచ్చింది. నీకు మాత్రమే ఇలాంటి కథలు ఎలా వస్తున్నాయి అన్నారు. ఖచ్చితంగా చేద్దామని చెప్పారు. బ్రదర్స్ లాంటి రెండు క్యారెక్టర్స్ మధ్యనడిచే కథ ఇది. ప్రతి ఒక్కరూ చూడాలనుకునే సినిమా. అరవింద్ స్వామి గారు ఇందులో క్యారెక్ట కి ర్ పర్ఫెక్ట్. ఆయన చదివి చాలా ఎమోషనల్ అయ్యారు. ఈ కథని చదివినవారంతా ప్రాజెక్ట్ లో పార్ట్ అవ్వాలని ఆసక్తి చూపారు. 96లానే ఇది ఒక్క నైట్ లో జరిగే కథ. ఫ్యామిలీ ఆడియన్స్ కి కొత్త ఎక్స్ పీరియన్స్ ఇస్తుంది. సాగర సంగమం సినిమా చూసినప్పుడు ఎలాంటి ఒక అద్భుతమైన అనుభూతి కలుగుతుందో సత్యం సుందరంలో కూడా లాంటి ఓ మంచి అనుభూతిని ప్రేక్షకులు ఆస్వాదిస్తారు. విశ్వనాథ్ గారి సినిమాలు కమర్షియల్ బ్లాక్ బస్టర్సే. ఇది కూడా అలాంటి సినిమానే.

**తెలుగులో కంటే తమిళ్ ఒక రోజు ముందు రావడానికి కారణం ?**

తెలుగు దేవర వుంది. అది చాలా పెద్ద సినిమా. మా సినిమా రోజు తర్వాత రావడం బెటర్. రెండు చాలా డిఫరెంట్ ఫిలిమ్స్. అది ఒక వార్ లా వుంటుంది. మాది సీతమ్మ వాకిట్లో లాంటి సినిమా (నవ్వుతూ).

**మీ క్యారెక్టర్ ఎలా వుంటుంది?**

ఒక చిన్నపల్లెటూరిలో శారీ షాప్ నడిపే ఇన్నోసెంట్ లాంటి క్యారెక్టర్. తనకి లైఫ్ మీద ఎలాంటి అంచనాలు వుండవు. చాలా చలాకీగా మాట్లాడే క్యారెక్టర్. చాలా సింపుల్ అండ్ బ్యూటీఫుల్ క్యారెక్టర్.

**సూర్య గారు ఈ ప్రాజెక్ట్ లో ఇన్వాల్ అయ్యారు ?**

-సినిమా ప్రొడ్యూస్ చేయడం వరకే కానీ అన్నయ్య ఇన్వాల్ అవ్వరు. ఒక రోజు మాత్రం రాత్రి షూటింగ్‌కి రోలెక్స్ వచ్చారు(నవ్వుతూ). అందరికీ తెలిసిపోయి జనం వచ్చేశారు. కాసేపు షూటింగ్ కి బ్రేక్ ఇచ్చి మళ్ళీ చేశాం.(నవ్వుతూ)

# 'ప్రణయ గోదావరి' నుంచి పాట



సినిమాలు బాగుంటే.. అది చిన్న సినిమా.. పెద్ద సినిమా అనే తేడా లేకుండా వాటిని ఆదరిస్తున్నారు తెలుగు ప్రేక్షకులు. అందుకే కంటెంట్ ఈజ్ కింగ్ అంటూ చిన్న సినిమాలు వినూత్న కాన్సెప్ట్‌తో, ఆకట్టుకునే కథలతో ప్రేక్షకుల ముందుకొస్తున్నాయి. ఇప్పుడు ఆ కోవలోనే న్యూ కంటెంట్‌తో రిఫ్రెషింగ్ ఫీల్‌తో రూపొందుతున్న చిత్రం 'ప్రణయగోదారి'. పి.ఎల్.విఘ్నేష్ దర్శకత్వంలో ఈ చిత్రాన్ని పారమళ్ళ లింగయ్య నిర్మిస్తున్నారు. డిఫెరెంట్ కంటెంట్‌తో ఫీల్ గుడ్ ఎంటర్ టైనర్‌గా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు మేకర్స్. ఈ చిత్రంలో సదన్ హీరోగా, ప్రియాంక ప్రసాద్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ అందరినీ ఆకట్టుకుంది. ఇటీవల గణేష్ మాస్టర్ చేతుల మీదుగా విడుదల చేసిన గు...గుగ్గు అనే పాటకు కూడా మంచి స్పందన వస్తోంది. తాజాగా ఈ చిత్రం నుంచి మరో బ్యూటీఫుల్ మెలోడి సాంగ్ చూడకయ్యో.. నెమలికళ్ళ అనే పాటను ఆస్కార్ అవార్డ్ విన్నర్ ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'ఇప్పుడే పాట విన్నాను.. చూడకయ్యో.. నెమలికళ్ళ తూగుతున్న తూనీగల్లా అనే పల్లవితో కొనసాగే ఈ పాటలో మంచి సాహిత్యం, సంగీతం వుంది. మార్కండేయ ఈ పాటకు చక్కని సాహిత్యంతో పాటు ఆకట్టుకునే స్వరకల్పన చేశాడు. చక్కటి జానపద సాహిత్యం ఇది. అందరికి చేరువయ్యే తేలికైన మాటలతో.. వినగానే రసానుభూతి కలిగించేలా మంచి సాహిత్యం అందించారు.

# మార్కో స్టన్నింగ్ లుక్

'జనతా గ్యారేజ్', 'భాగమతి', 'ఖిలాడీ' 'యశోద', జమాలికా పురం వంటి చిత్రాలతో తెలుగు ఇండస్ట్రీలో మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు మలయాళీ నటుడు ఉన్ని ముకుందన్ ఇప్పుడు ఉన్ని ముకుందన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం మార్కో . మైఖేల్, ది గ్రేట్ ఫాదర్ సినిమాల ఫేమ్ హనీఫ్ అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అదేని ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. యాక్షన్ జానర్‌లో రానున్న ఈ మూవీ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే మూవీ నుంచి వచ్చిన మోషన్ పోస్టర్‌కు మంచి స్పందన లభించింది. ఇటీవల ఈ చిత్ర ఫస్ట్ లుక్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది, తాజాగా ఉన్ని ముకుందన్ పుట్టినరోజు సందర్భంగా ఈ మూవీ నుండి సరి కొత్త లుక్ సోషల్ మీడియాలో విడుదల అయ్యింది. ఈ లుక్ చాలా డిఫరెంట్‌గా స్టన్నింగ్‌గా ఉందని కామెంట్స్ వస్తున్నాయి.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044